
https://prajapratibha.com
RNI : APTEL 2013/54721

# ప్రజా ప్రతిభ

ప్రతి అక్షరం ప్రజా పక్షం
తెలుగు దినపత్రిక



**తదుపరి ఆర్మీచీఫ్‌గా జనరల్ ధీరజ్ సేథ్**
కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ
02 లో.

సంపుటి: 13 | సంచిక: 276 | prajapratibha.2013@gmail.com | ఎడిటర్ : దానూరి శ్రీనివాస్ | 9441500341 | వెల: రూ.5.00 | పేజీలు: 16

తెలంగాణ | Published from Andhra pradesh & Telangana | ఆదివారం, జూన్ 14, 2026



## ఫ్రాన్స్‌లో జి-7 దేశాల సదస్సు

- విదేశీ పర్యటనకు బయల్దేరిన ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ,జూన్13 (ప్రజా ప్రతిభ):** భారత ప్రధాని నరేంద్ర మోదీ విదేశీ పర్యటనకు బయల్దేరారు. ఫ్రాన్స్, స్లోవేకియాలలో మోదీ పర్యటిస్తారు. ఈ సందర్భంగా ఆయా దేశాలతో ద్వైపాక్షిక, వాణిజ్య, వ్యాపార సంబంధాలపై చర్చలు జరపడంతోపాటు ఫ్రాన్స్‌లో జరిగే జీ7 దేశాల సదస్సులో కడా పాల్గొంటారు. ఈ సదస్సులో వివిధ దేశాధినేతలతో సమావేశమవుతారు. ఇందుకోసం న్యూఢిల్లీ ఎయిర్‌పోర్ట్ నుంచి శనివారం ప్రధాని ప్రత్యేక మిగతా 2లో..



## గడువుకు ముందే పంజాబ్‌లో ఎన్నికలు

- పార్టీ కార్యాకర్తలు ప్రచారంలోకి దిగండి
- నవంబర్‌లోనే ఎన్నికలు జరిగే ఛాన్స్
- ఆప్ జాతీయ కన్వీనర్ కేజ్రీవాల్ సంకేతాలు

**చండీగఢ్,జూన్13(ప్రజా ప్రతిభ):** పంజాబ్ అసెంబ్లీ ఎన్నికలు గడువు కంటే ముందుగానే జరిగే అవకాశం ఉందని ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్, ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ సంకేతాలిచ్చారు. 2027 ఫిబ్రవరిలో ఎన్నికలు జరగాల్సి ఉండగా, 2026 నవంబర్‌లోనే ఎన్నికలు జరగవచ్చని అన్నారు. 'ఆప్' ముఖ్యమంత్రి అభ్యర్థిగా మిగతా 2లో..

## సింగరేణిలో రూ.1,600 కోట్ల
# బొగ్గు మాయం?

- బొగ్గు అవకతవకల ఆరోపణలు.. నిజమెంత?
- దీనిపై సమగ్ర విచారణ జరపాలి
- కార్మికుల భవిష్యత్‌పై పెరుగుతున్న ఆందోళన
- సింగరేణికి పటిష్ట పర్యవేక్షణ అవసరం
- కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి

**హైదరాబాద్, జూన్ 13 (ప్రజా ప్రతిభ):**
సింగరేణిలో రూ.1,600 కోట్ల విలువైన 40 లక్షల టన్నుల బొగ్గు అదృశ్యమైందన్న వార్తలపై సమగ్ర విచారణ జరపాలని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి డిమాండ్ చేశారు.



సంస్థ ఆర్థిక స్థిరత్వం, పారదర్శక నిర్వహణ కోసం పటిష్ట పర్యవేక్షణ వ్యవస్థలు అవసరమని సూచించారు. ఈ మేరకు ఆయన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లేఖ రాశారు. ఆ లేఖ పూర్తి పాఠం..

తెలంగాణ ప్రభుత్వం, భారత ప్రభుత్వం సంయుక్త భాగస్వామ్యంతో నడుస్తున్న సింగరేణి సంస్థకు సంబంధించిన ఒక ముఖ్యమైన అంశాన్ని మీ దృష్టికి తీసుకువస్తున్నాను. తెలంగాణ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలో సింగరేణి పాత్ర అత్యంత కీలకమైనది. ఈ సంస్థ ద్వారా 40 వేల మంది ఉద్యోగులు, వారి కుటుంబాలు జీవనోపాధి పొందుతున్నారు. అంతేకాకుండా, దేశ బొగ్గు ఉత్పత్తిలో సింగరేణి గణనీయమైన పాత్ర పోషిస్తూ, దేశ ఇంధన భద్రతకు కూడా విశేషంగా దోహదపడుతోంది. ఇలాంటి సింగరేణి సంస్థ నిరంతర అభివృద్ధి, ఆర్థిక స్థిరత్వం సాధించడం అత్యంత ప్రాధాన్యమైన అంశాలు.

ఈ నేపథ్యంలో ఇటీవల కొన్ని మీడియా కథనాల్లో సింగరేణిలో అవకతవకలు, అనైతిక కార్యకలాపాలు జరుగుతున్నాయంటూ వార్తలు ప్రచురితమయ్యాయి. ఇలాంటి వార్తల్లోని నిజానిజాలను పరిశీలించి, తగిన చర్యలు తీసుకోకపోతే సింగరేణి ప్రయోజనాలకు విఘాతం కలిగే అవకాశం ఉంది. దాదాపు రూ.1,600 కోట్ల విలువైన 40 లక్షల టన్నుల బొగ్గు అదృశ్యమైందని పలు వార్తా కథనాలు వెల్లడించాయి. దీనివల్ల సంస్థకు గణనీయమైన ఆర్థిక నష్టం సంభవించినట్లు ఆ కథనాలు పేర్కొన్నాయి. మిగతా 2లో..



# హైదరాబాద్ హై అలర్ట్

- హైదరాబాద్‌లో భారీ వర్షం
- పలు ప్రాంతాల్లో రహదారులు జలమయం
- అధికారులను అప్రమత్తం చేసిన సీఎం రేవంత్
- అన్ని శాఖల అధికారులు సమన్వయంతో వెళ్లాలని ఆదేశం

**హైదరాబాద్, జూన్13(ప్రజా ప్రతిభ):**
హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, అమీర్‌పేట, యూసుఫ్‌గూడ, సనత్ నగర్, ఫిలింనగర్, పంజాగుట్ట, ఎర్రగడ్డ, బోరబండ, మహేశ్వరం, తుక్కుగూడ, పహాడీషరీఫ్, కూకట్‌పల్లి, కేపీహెచ్‌బీ, బాచుపల్లి, హైదర్ నగర్, ప్రగతినగర్, మూసాపేట్ ప్రాంతాల్లో వర్షం పడుతోంది. శంషాబాద్‌లో కురిసిన భారీ వర్షానికి ప్రధాన రహదారి జలమయమై చెరువును తలపిస్తోంది. రోడ్డంతా నీటితో నిండిపోవడంతో రాకపోకలకు వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. రాష్ట్రంలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నతాధికారులను అప్రమత్తం చేశారు. ముఖ్యంగా హైదరాబాద్ కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీ పరిధిలో 'హై అలర్ట్' ప్రకటించాలని, ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షించాలని ఆదేశించారు. వర్షాల వల్ల నగరవాసులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా యుద్ధ ప్రాతిపదికన సత్వర చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. వాతావరణ శాఖ అందించే వర్ష సూచన వివరాల ఆధారంగా అధికారులు ముందస్తు ప్రణాళికలతో సిద్ధం కావాలని సీఎం సూచించారు. నగరంలో సాధారణంగా రోడ్లపై నీరు నిలిచే ప్రాంతాలు, లోతట్టు, సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి, అక్కడ ముందస్తుగానే అత్యవసర మిగతా 2లో..

## కోవర్ట్‌ల సంగతి తేలుస్తాం..

- రంగంలోకి సీఎం రేవంత్ రెడ్డి: టీపీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్
- మీనాక్షి నటరాజన్ నామినేషన్ తిరస్కరణపై కాంగ్రెస్ సీరియస్
- సమాచారం లీక్ చేసిన సొంత పార్టీ నేతపై అంతర్గత విచారణ షురూ
- లీక్ వీరులు ఎవరో.. గ్రీక్ వీరులు ఎవరో త్వరలోనే తేలిపోతుంది: మహేశ్ కుమార్ గౌడ్ హెచ్చరిక




**హైదరాబాద్, జూన్ 13 (ప్రజా ప్రతిభ):**
మధ్యప్రదేశ్ రాజ్యసభ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి మీనాక్షి నటరాజన్ నామినేషన్ తిరస్కరణ వ్యవహారం తెలంగాణ కాంగ్రెస్‌లో తీవ్ర కలకలం రేపుతోంది. మీనాక్షి నటరాజన్‌పై ఉన్న ఒక పాత కేసు వివరాలను తెలంగాణకు చెందిన ఒక కాంగ్రెస్ నేతే ప్రత్యర్థి పార్టీకి లీక్ మిగతా 2లో..

## పాస్‌పోర్ట్ వెరిఫికేషన్‌లో తెలంగాణ పోలీసులకు జాతీయ పురస్కారం

- 'వెరిఫాస్ట్' యాప్ ద్వారా వేగవంతమైన సేవలకు గుర్తింపు
- కేంద్ర విదేశాంగ శాఖ నుంచి ప్రతిష్ఠాత్మక అవార్డు
- ఈ నెల 19న ఢిల్లీలో అందుకోనున్న డీజీపీ సీవీ ఆనంద్

**హైదరాబాద్, జూన్ 13 (ప్రజా ప్రతినిధి):**
తెలంగాణ పోలీసు శాఖ ఖాతాలో మరో ప్రతిష్ఠాత్మక జాతీయ పురస్కారం చేరింది. పాస్‌పోర్ట్ దరఖాస్తుల వెరిఫికేషన్ ప్రక్రియలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచినందుకు గాను కేంద్ర విదేశాంగ వ్యవహారాల మంత్రిత్వ శాఖ తెలంగాణ పోలీసులను 'ఇన్‌స్టిట్యూషనల్ పెర్ఫార్మెన్స్ అవార్డ్ ఫర్ స్టేట్ పోలీస్ (2025-26)'కు మిగతా 2లో..







## కాంగ్రెస్ ప్రభుత్వంపై
# కేటీఆర్ ఫైర్

**నాపై కోపంతో సిరిసిల్లను వేధించొద్దు**

- 900 రోజులైంది.. హామీలు ఏమాయ్యాయి?: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రశ్న
- బతుకమ్మ చీరల ఆర్డర్లు రద్దు చేసి చేనేతలను దెబ్బతీశారు
- ధాన్యం కొనుగోళ్లలో గన్నీ బ్యాగుల కొరతపై తీవ్ర విమర్శలు
- రాబోయే ఎన్నికల్లో 119 స్థానాల్లో కేసీఆరే మన ముఖచిత్రం: కేటీఆర్

**సిరిసిల్ల, జూన్ 13 (ప్రజా ప్రతిభ):** రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు (కేటీఆర్) తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. శనివారం రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో నిర్వహించిన పార్టీ నాయకులు, కార్యకర్తల మిగతా 2లో..



## ఫోన్ ట్యాపింగ్ కేసులో
# కీలక పరిణామం

- మంత్రి తుమ్మల వాంగ్మూలం నమోదు
- మంత్రి నివాసానికి వెళ్లి వివరాలు సేకరించిన సిట్
- ఎన్నికల సమయంలో తుమ్మల ఫోన్ ట్యాప్ అయినట్టు గుర్తింపు
- కాల్స్, లొకేషన్ డేటా ఆధారంగా దర్యాప్తు వేగవంతం

**హైదరాబాద్, జూన్ 13 (ప్రజా ప్రతినిధి):**
తెలంగాణలో తీవ్ర సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసు దర్యాప్తులో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసును విచారిస్తున్న ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) శనివారం రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నివాసానికి వెళ్లి ఆయన వాంగ్మూలాన్ని అధికారికంగా నమోదు చేసింది.

2023 అసెంబ్లీ ఎన్నికల సమయంలో అక్రమంగా ఫోన్ ట్యాపింగ్ జరిగినట్లు వచ్చిన ఆరోపణలపై సిట్ అధికారులు విస్తృత స్థాయిలో దర్యాప్తు జరుపుతున్నారు. ప్రాథమిక విచారణలో భాగంగా, అప్పట్లో ఖమ్మం రాజకీయాల్లో అత్యంత కీలక పాత్ర పోషించిన తుమ్మల నాగేశ్వరరావు ఫోన్ కూడా ట్యాపింగ్‌కు గురైనట్లు అధికారులు గుర్తించారు. గత ప్రభుత్వ కాలంలో కొందరు ఇంటెలిజెన్స్ అధికారులు మిగతా 2లో..

## తృణమూల్ పార్టీలో కొనసాగుతున్న సంక్షోభం

- సీనియర్ ఎంపీ సుదీప్ బందోపాధ్యాయ్ షాక్
- టీఎంసీ తిరుగుబాటు ఎంపీల గ్రూపులో చేరిక
- యూటర్న్ తీసుకున్న మరో ఎంపి కళ్యాణ్ బెనర్జీ
- అభిషేక్ బెనర్జీ తన కొడుకు లాంటి వాడంటూ కితాబు

తృణమూల్ కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీలో తలెత్తిన సంక్షోభం కొనసాగుతోంది. మరోవైపు అంతర్గత వ్యవహారాలు క్షణక్షణానికి మారుతూ ఉత్కంఠ రేపుతున్నాయి. పార్టీ అధ్యక్షురాలు మమతా బెనర్జీకి తాజాగా ఆ పార్టీ సీనియర్ ఎంపీ సుదీప్ బందోపాధ్యాయ్ షాక్ ఇచ్చారు. టీఎంసీ తిరుగుబాటు ఎంపీల గ్రూపులో శనివారంనాడు చేరారు. 2 లో..





## ఆలయాల అభివృద్ధికి పెద్దపీట

- గూడెం సత్యనారాయణ స్వామి ఆలయ పునర్నిర్మాణం
- మంత్రులతో కలసి శంకుస్థాపన చేసిన భట్టి

**మంచిర్యాల,జూన్13(ప్రజా ప్రతిభ):**
కేవలం దైవభక్తి కోసమే కాకుండా, సమాజంలో మార్పు కోసం విద్యకు , రైతు సంక్షేమానికి తమ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. మంచిర్యాల జిల్లాలోని ప్రసిద్ధ గూడెం సత్యనారాయణ స్వామి ఆలయ పునర్నిర్మాణ పనులకు మిగతా 2లో..



## 15న తెరుచుకోనున్న
# పాఠశాలలు

- స్కూలు బస్సుల ఫిట్‌నెస్‌లపై సర్వత్రా ఆందోళన
- వాహనాల ఫిట్‌నెస్‌పై రవాణాశాఖ మార్గదర్శకాలు జారీ

**హైదరాబాద్,జూన్13(ప్రజా ప్రతిభ):** ఈ నెల 15 నుంచి స్కూళ్లు తెరుచుకోనున్నాయి. కొత్త విద్యాసంవత్సరం మరికొద్ది రోజుల్లో ప్రారంభం కాబోతోంది. మిగతా 2లో..

మిగతా 2లో..

ప్రజా ప్రతిభ
https://prajapratibha.com
రాష్ట్రీయం । జాతీయం
ఆదివారం, జూన్ 14, 2026
www.prajapratibha.in Prajapratibha.2013@gmail.com


# సింగరేణి సంస్థ తెలంగాణ ఆర్థిక వ్యవస్థకు గుండెకాయ

**335 మంది డిపెండెంట్ కార్మికులకు నియామక పత్రాలు**

**కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది**

**డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెల్లడి**





మంచిర్యాల,జూన్13(ప్రజా ప్రతిభ): మంచిర్యాల జిల్లా కేంద్రంలో సింగరేణి డిపెండెంట్ కార్మికుల నియామక పత్రాల పంపిణీ కార్యక్రమం కోలాహలంగా జరిగింది. సింగరేణి సంస్థలో కారుణ్య నియామకాల కింద ఎంపికైన 335 మంది డిపెండెంట్ కార్మికులకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ముఖ్య అతిథులుగా హాజరై నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. సింగరేణి సంస్థ తెలంగాణ ఆర్థిక వ్యవస్థకు గుండెకాయ లాంటిదని, కార్మికుల సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. కారుణ్య నియామకాల ప్రక్రియను వేగవంతం చేసి, బాధిత కుటుంబాల్లో వెలుగులు నింపడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని చెప్పారు. ఉద్యోగాలు సాధించిన యువత క్రమశిక్షణతో పనిచేసి సింగరేణి పురోభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు. మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. సింగరేణిని మరింత లాభాల బాటలో నడిపించేందుకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వాడుకుంటామని, స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెంచుతామని హామీ ఇచ్చారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ కార్మిక కుటుంబాల హక్కులను కాపాడటంలో ప్రభుత్వం ఎల్లప్పుడూ ముందుంటుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్, పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న (చింతపండు నవీన్), స్థానిక ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, ఎమ్మెల్యేలు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్, గడ్డం వినోద్, గండ్ర సత్యనారాయణతో పాటు సింగరేణి ఉన్నతాధికారులు, కార్మిక సంఘాల నాయకులు, కార్మిక కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# సింగరేణిలో రూ.1,600 కోట్ల బొగ్గు మాయం?

మొదటిపేజీ తరువాయి..

ఇప్పటికే తెలంగాణ ప్రభుత్వం చెల్లించాల్సిన రూ.51,500 కోట్లకు పైగా బకాయిల కారణంగా సింగరేణి ఆర్థికంగా తీవ్రమైన ఒత్తిడిని ఎదుర్కొంటున్న తరుణంలో, ఇటువంటి వార్తలు సంస్థ ఆర్థిక స్థిరత్వాన్ని మరింత దెబ్బతీసే ప్రమాదం ఉంది. వీటిని తక్షణమే పరిశీలించి, అవసరమైన చర్యలు చేపట్టకపోతే సింగరేణి ఆర్థిక పరిస్థితిపై ప్రతికూల ప్రభావం పడటమే కాకుండా, సంస్థ భవిష్యత్ అభివృద్ధి, స్థిరత్వానికి ఆటంకం కలగవచ్చు.

అందువల్ల, ఈ అంశానికి సంబంధించిన వాస్తవాలను పరిశీలించి, ఆరోపణల్లోని నిజానిజాలపై సమగ్ర విచారణ జరపాలని కోరుతున్నాను. అలాగే సింగరేణి సమర్థవంతమైన నిర్వహణ కోసం తగిన భద్రతా చర్యలు (సేఫ్‌గార్డ్స్), పర్యవేక్షణ వ్యవస్థలు (మెకానిజంలు), అంతర్గత నియంత్రణ వ్యవస్థలు (ఇంటర్నల్ కంట్రోల్ సిస్టమ్స్) సక్రమంగా అమలవుతున్నాయా అనే అంశాన్ని సమీక్షించాల్సిన అవసరం ఉంది.

ఈ సమీక్షలో సాంకేతిక ఆధారిత పర్యవేక్షణ సాధనాలు (టెక్నాలజీ-బేస్డ్ మానిటరింగ్ టూల్స్) వినియోగించడం అవసరమని భావిస్తున్నాను. అలాగే సమయానుగుణంగా సమీక్షలు నిర్వహించడం ద్వారా లోపాలను ప్రారంభ దశలోనే గుర్తించి, వెంటనే పరిష్కరించే అవకాశం ఉంటుంది. ఇటువంటి చర్యల ద్వారా వ్యవస్థలోని లోటుపాట్లను తొలగించడమే కాకుండా, భవిష్యత్తులో ఇలాంటి సమస్యలు పునరావృతం కాకుండా నిరోధించవచ్చు. తద్వారా సంస్థ సామర్థ్యం, పారదర్శకత, విశ్వసనీయత మరింత బలోపేతం అవుతాయి.

అదేవిధంగా, సంస్థ సజావుగా పనిచేయడంలో కీలక పాత్ర పోషిస్తున్న ప్రత్యక్ష, పరోక్ష కార్మికుల సంక్షేమంపై కూడా మీరు ప్రత్యేక చొరవ తీసుకోవాలని కోరుతున్నాను. వారి భద్రత, సంక్షేమం, ఉద్యోగ భరోసా, జీవన ప్రమాణాల మెరుగుదల కోసం అవసరమైన చర్యలు చేపట్టాలని వినమ్రంగా విజ్ఞప్తి చేస్తున్నాను.

# ఫ్రాన్స్‌లో జి-7 దేశాల సదస్సు

మొదటిపేజీ తరువాయి..

విమానంలో బయల్దేరి వెళ్లారు. 1993 తర్వాత భారత ప్రధాని స్లోవేకియాలో పర్యటించనుండటం ఇదే మొదటిసారి. 14, 15 తేదీల్లో మోదీ స్లోవేకియాలో పర్యటిస్తారు. అక్కడి అధ్యక్షుడు పీటర్ పల్లెగ్రినితోపాటు ప్రధాని రాబర్ట్ ఫికోతో సమావేశమవుతారు. ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలపై చర్చించి, పలు ఒప్పందాలు కుదుర్చుకుంటారు. అనంతరం ఫ్రాన్స్ చేరుకుంటారు. 16, 17 తేదీల్లో ఫ్రాన్స్‌లోని ఈవియన్‌లో ఉంటారు. అక్కడ జరిగే జీ7 దేశాల సదస్సుకు హాజరవుతారు. ఈ సదస్సుకు విదేశీ నేతలు, ప్రతినిధులు హాజరవుతారు. వారితో దక్షిణాది ప్రపంచం గురించి చర్చిస్తామని మోదీ తెలిపారు. అనంతరం 18వ తేదీన ఫ్రాన్స్‌లోని ప్యారిస్‌లో జరిగే వివాటెక్ 2026 సదస్సులో పాల్గొంటారు.

# గడువుకు ముందే పంజాబ్‌లో ఎన్నికలు

మొదటిపేజీ తరువాయి..

భగవంత్ మాన్ కొనసాగుతారని ప్రకటించారు. బటిండాలో శనివారంనాడు జరిగిన రోడ్‌షోలో కేజీవ్రాల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పార్టీ కార్యకర్తలు తక్షణం ఎన్నికల ప్రచారానికి సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. ముందస్తు ఎన్నికలకు కారణాలను మాత్రం ఆయన వెల్లడించలేదు. ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో పార్టీకి మద్దతుగా నిలిచిన ఓటర్లకు కేజీవ్రాల్ కృతజ్ఞతలు తెలిపారు. బర్నాలా, మోగా, బటాలా, బటిండా మున్సిపల్ కార్పొరేషన్లకు మేయర్లుగా ఆప్ కౌన్సిలర్లు ఎన్నికయ్యారని, పార్టీ పాలనపై ప్రజలకున్న నమ్మకాన్ని ఇది ప్రతిబింబిస్తోందని అన్నారు. ఆమ్ ఆద్మీ పార్టీ తరపున ముఖ్యమంత్రి అభ్యర్థిగా భగవంత్ మాన్ కొనసాగుతారని, మరోసారి మాన్ సీఎం అయ్యేందుకు పార్టీ కార్యకర్తలందరూ కృషి చేయాలని కేజీవ్రాల్ కోరారు. గత నాలుగేళ్లుగా పంజాబ్ ప్రభుత్వం ప్రజల నమ్మకాన్ని, మద్దతును సాధించిందని అన్నారు. పార్టీల పేరు చెప్పకుండా విపక్షాలపై కేజీవ్రాల్ విమర్శలు గుప్పించారు. ఒకటి 'చిట్టా పార్టీ', మరొకటి 'ఫైటింగ్ పార్టీ', మూడో పార్టీ 'ఈడీ పార్టీ' అని అభివర్ణించారు. డ్రగ్స్ సమస్యలు, అంతర్గత పోరాటాలు, సెంట్రల్ ఏజెన్సీలతో ప్రత్యర్థులను భయపెట్టే పార్టీలుగా వారిని పోల్చారు. ప్రజాసంక్షేమ, అభివృద్ధి కోసం పని చేసే పార్టీ ఆప్ మాత్రమేనని, పంజాబ్ నేతల్లో అత్యంత నిజాయితీ కలిగిన ముఖ్యమంత్రుల్లో భగవంత్ మాన్ ఒకరని ప్రశంసించారు. గత ప్రభుత్వాలు అవినీతి, కుంభకోణాల ఆరోపణలు ఎదుర్కొన్నాయని, మాన్ హయాంలో అలాంటి ఆరోపణలు ఒక్కటి కూడా లేవని అన్నారు. ఏవైనా తప్పులు చేసి ఉంటే ఈడీ, సీబీఐ చర్య తీసుకుని ఉండేవని అన్నారు. పంజాబ్‌లో పలు సంక్షేమ పథకాలను ఆప్ అమలు చేస్తోందని, ఉచిత విద్యుత్, రూ.10 లక్షల వరకూ ఆరోగ్య బీమా ప్రజలకు అందిస్తోందని కేజీవ్రాల్ గుర్తుచేశారు. జూలై నుంచి అర్హత కలిగిన మహిళలకు ప్రతినెలా రూ.1,000 ఆర్థిక సాయం అందిస్తామని ప్రకటించారు. షెడ్యూల్డ్ కులాల మహిళలకు రూ.1,500 చొప్పున ఇస్తామని తెలిపారు. కేజీవ్రాల్ రోడ్‌షోలో పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మాన్, ఆప్ సీనియర్ నేత మనీష్ సిసోడియా, పంజాబ్ ఆప్ అధ్యక్షుడు అమన్ అరోరా పాల్గొన్నారు.

# తదుపరి ఆర్మీచీఫ్‌గా జనరల్ ధీరజ్ సేథ్

**కేంద్రప్రభుత్వం ఉత్తర్వులు జారీ**



న్యూఢిల్లీ,జూన్13(ప్రజా ప్రతిభ): ప్రస్తుతం వైస్ చీఫ్ ఆఫ్ ఆర్మీ స్టాఫ్‌గాబాధ్యతలు నిర్వహిస్తున్న లెఫ్టినెంట్ జనరల్ ధీరజ్ సేథ్ ను తదుపరి చీఫ్ ఆఫ్ ఆర్మీ స్టాఫ్‌గా నియమిస్తూ భారత ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ప్రస్తుత ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది ఈ ఏడాది జూన్ 30న పదవీ విరమణ చేయబోతున్నారు. ధీరజ్ సేథ్ జూన్ 30 మధ్యాహ్నం నుంచి ఆర్మీ చీఫ్‌గా బాధ్యతలు స్వీకరిస్తారు. ఆయన పదవీకాలం 2028 ఆగస్టు 31 వరకు కొనసాగనుంది. నేషనల్ డిఫెన్స్ అకాడమీ, ఖడక్వాస్లా పూర్వ విద్యార్థి అయిన ధీరజ్ సేథ్ 1986లో భారత సైన్యంలో చేరారు. దాదాపు నాలుగు దశాబ్దాల పాటు సైన్యంలో వివిధ హోదాల్లో పని చేశారు. ధీరజ్ సేథ్ దక్షిణ కమాండ్, దక్షిణ పశ్చిమ కమాండ్‌లకు సారథ్యం వహించడంతో పాటు, ఆర్మీ ప్రధాన కార్యాలయం లోనూ కీలక పదవులు చేపట్టారు. సైన్యంలో విశిష్ట సేవలకు గుర్తింపుగా ఆయనకు పరమ్ విశిష్ట సేవా మెడల్ , ఉత్తమ్ యుద్ధ సేవా మెడల్, అతి విశిష్ట సేవా మెడల్ వంటి ప్రతిష్ఠాత్మక పురస్కారాలు లభించాయి.

# 15న తెరుచుకోనున్న పాఠశాలలు

మొదటిపేజీ తరువాయి..

జూన్ 12 నుంచే ప్రారంభం కావాల్సిన స్కూళ్లు ఎండల కారణంతో 15 నుంచి తెరచుకోనున్నాయి. ప్రైవేట్ స్కూళ్ల బస్సుల భద్రతపై తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. ఫిట్‌నెస్ లేకుండా బస్సులు తిప్పితే ప్రమాదాలు చోటు చేసుకునే అవకాశాలున్నాయని వాపోతున్నారు. దీంతో విద్యాసంస్థల వాహనాలకు ఫిట్‌నెస్ తప్పనిసరి అని రవాణా శాఖ జాయింట్ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ చంద్రశేఖర్ గౌడ్ పేరొన్నారు. ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేశారు.

ఫిట్‌నెస్ లేని, విద్యార్థులను లెక్కకుమించి ఎక్కించుకుని నడుపుతున్న వాహనాలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వెహికల్స్‌కు పర్మిట్, ఇన్సూరెన్స్, కాలుష్య నియంత్రణ సర్టిఫికెట్ తప్పనిసరి అని తెలిపారు. డ్రైవర్లు లైసెన్స్ లేకుండా, ఓవర్ లోడ్‌తో వాహనాలు నడిపితే వెంటనే సీజ్ చేస్తామని హెచ్చరించారు. రాష్ట్రవ్యాప్తంగా 25,987 విద్యాసంస్థల బస్సులు ఉండగా 22,158 బస్సులు ఫిట్ నెస్ సర్టిఫికెట్ పొందాయని, మిగిలిన 3,829 బస్సులు వెంటనే ఫిట్‌నెస్ సర్టిఫికెట్ పొందాలని చంద్రశేఖర్ గౌడ్ సూచించారు. ప్రైవేట్ స్కూళ్లు, కళాశాల యాజమాన్యాలు ఫీజులపై ఉన్న శ్రద్ధ, బస్సుల ఫిట్‌నెస్‌పై కూడా ఉండాలని పేర్కొంటున్నారు. ఏ చిన్న పొరపాటు జరిగినా ప్రమాదానికి దారి తీసే అవకాశముందని వాపోతున్నారు.

స్కూల్ బస్సుకు పాఠశాల పేరు, ఫోన్ నెంబర్, చిరునామా, బస్సు ఎడమ వైపు పూర్తిగా కనిపించేలా ఉండాలి. వాహనాలు తప్పనిసరిగా పూర్తి కండీషన్‌లో ఉండాలని అధికారులు పేర్కొన్నారు. బస్సు, వ్యాన్‌కు రెండు వైపులా మిర్రర్స్ ఉండాలని, డ్రైవర్ వయస్సు 60ఏళ్లకు మించరాదని పేర్కొంటున్నారు. తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ ఉండాలని, డ్రైవర్లు మూడు నెలలకోసారి షుగర్, బీపీ,

గుండె పరీక్షలు చేయించుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. అలాగే, ప్రతీ బస్సుకు ఒక అటెండర్ ఉండాలని, బస్సులో అగ్నిప్రమాద నివారణ పరికరాలు అందుబాటులో ఉండాలని పేర్కొన్నారు. ఎమర్జెన్సీ ఫస్ట్ ఎయిడ్ కిట్, అగ్నిమాపక యంత్రం తప్పనిసరిగా వెల్లడిస్తున్నారు. విద్యార్థులను తీసుకొచ్చే వాహనాలు నిలిపేందుకు పార్కింగ్ సదుపాయం ఏర్పాటు చేయాలి.

పాఠశాల ఉన్న ప్రాంతంలో రహదారిపై స్కూల్ జోన్ సైన్ బోర్డులు, రహదారి పై ప్రత్యేక రంగులు వేయించాలి. విద్యార్థులున్నారనే సంకేతాన్ని వాహనాల డ్రైవర్లు దూరం నుంచే గుర్తించేలా పిల్లల ఛాయాచిత్రాలతో బోర్డులు ఏర్పాటు చేయాలి. తరగతుల ప్రారంభం, ముగింపు సమయాల్లో రహదారిపై గేటు వద్ద రద్దీ సమస్య లేకుండా చూడాలి. పిల్లలు, వారి తల్లిదండ్రులు రోడ్డు దాటేలా జీబ్రా క్రాసింగ్‌లు ఏర్పాటు చేయాలన్నారు. స్కూల్ బస్సులపై స్పెషల్ డ్రైవ్ నిర్వ హిస్తాం అని తెలిపారు. ఫిట్‌నెస్ లేకుండా తిరిగే స్కూల్ బస్సుల యాజమా న్యాలపై కఠినచర్యలు తీసుకుంటాం.

ప్రైవేటు పాఠశాలల బస్సులు తప్పనిసరిగా నిబంధనలు పాటించాలి. భద్రతా ప్రమాణాలు పాటి స్తూ పాఠశాలల బస్సులు నడపాలి.

అనుభవం ఉన్న డ్రైవర్లను విధుల్లోకి తీసుకోవాలి. తల్లిదండ్రులు కూడా బస్సుల స్థితిపై ఫీడ్‌బ్యాక్ తీసుకొని పాఠశాలల యాజమాన్యాలకు రీమార్కులు తెలియజేయాలి. ప్రమాదాలు జరుగకుండా పాఠశాల యాజ మాన్యాలు, డ్రైవర్లు, తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంపై కేటీఆర్ ఫైర్

మొదటిపేజీ తరువాయి..

విస్తృత స్థాయి సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేస్తూ.. కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలపై ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు.

**నాపై కక్షతో స్థానిక నేతలను ఇబ్బంది పెట్టకండి!**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తనతో ఉన్న వ్యక్తిగత, రాజకీయ విభేదాల కారణంగా సిరిసిల్ల నియోజకవర్గంలోని బీఆర్ఎస్ నాయకులను, ప్రజలను లక్ష్యంగా చేసుకోవద్దని కేటీఆర్ విజ్ఞప్తి చేశారు.

"నాపై కోపం ఉంటే నాతో తేల్చుకోండి.. అంతేగానీ ఇక్కడి నేతలను వేధించొద్దు" అని హెచ్చరించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేనేతలకు ఉపాధి కల్పించేందుకు తెచ్చిన 'బతుకమ్మ చీరల' ఆర్డర్లను కాంగ్రెస్ సర్కార్ రద్దు చేసిందని, దీనివల్ల సిరిసిల్లలోని చిన్న తరహా పరిశ్రమలు, నేతన్నలు రోడ్డున పడ్డారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

రాష్ట్రంలో రైతాంగం పరిస్థితి దయనీయంగా మారిందని కేటీఆర్ విమర్శించారు. రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు ఈ ప్రభుత్వానికి కనీసం గన్నీ బ్యాగులు సమకూర్చే మొహం కూడా లేదని మండిపడ్డారు. ఉన్న గన్నీ బ్యాగులను కూడా ఇతర అవసరాలకు మళ్లించి, కొనుగోలు కేంద్రాల్లో రైతులను ఇక్కట్లకు గురిచేస్తున్నారని ఆరోపించారు.

"కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 900 రోజులవుతున్నా ఇచ్చిన హామీలను నెరవేర్చలేదు. ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులు బనాయిస్తూ గొంతు నొక్కే ప్రయత్నం చేస్తున్నారు."

**మళ్లీ కేసీఆరే సీఎం కావాలి**

రాబోయే ఎన్నికల్లో రాష్ట్రంలోని 119 నియోజకవర్గాల్లోనూ బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను పార్టీ ముఖచిత్రంగా ప్రొజెక్ట్ చేస్తూ ముందుకు సాగాలని కార్యకర్తలకు కేటీఆర్ పిలుపునిచ్చారు. తెలంగాణ ప్రగతి పథంలో సాగాలంటే కేసీఆర్‌ను మళ్లీ ముఖ్యమంత్రిని చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని, ఇందుకోసం ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని స్పష్టం చేశారు.

# కోవర్టుల సంగతి తేలుస్తాం..

మొదటిపేజీ తరువాయి..

చేశాడంటూ వస్తున్న ఆరోపణలపై టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్టీలో ఉంటూ ద్రోహానికి ఒడిగట్టిన కోవర్టుల వ్యవహారాన్ని కాంగ్రెస్ అధిష్ఠానంతో పాటు రాష్ట్ర నాయకత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకుందని ఆయన స్పష్టం చేశారు.

**సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా పర్యవేక్షణ**

ఈ మొత్తం వ్యవహారంపై పార్టీ అంతర్గత విచారణకు ఆదేశించిందని టీపీసీసీ చీఫ్ వెల్లడించారు. ఎక్కడ పొరపాటు జరిగింది? నామినేషన్ తిరస్కరణకు దారితీసిన పరిస్థితులు ఏమిటి? దీని వెనుక ఉన్న లీక్ వీరులు ఎవరు? అనే అంశాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా నిఘా పెట్టారని, వ్యవహారాన్నంతా ఆయనే పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. ఎవరి పాత్ర ఎంతవరకు ఉందనే దానిపై సమగ్ర సమీక్ష జరుగుతోందని మహేశ్ గౌడ్ పేర్కొన్నారు. "పార్టీలో ఉంటూ ప్రత్యర్థి పార్టీలకు లాభం చేకూర్చే కోవర్టులను త్వరలోనే గుర్తిస్తాం. లీక్ వీరులు ఎవరో, గ్రీక్ వీరులు ఎవరో త్వరలోనే అందరికీ తేలిపోతుంది."

**బీజేపీ నేత వ్యాఖ్యలతో కదిలిన కాంగ్రెస్ వ్యూహం**

మీనాక్షి నటరాజన్ కేసు వివరాలను తెలంగాణ కాంగ్రెస్ నేత ఒకరే తమకు చేరవేశారని ఇటీవల ఓ బీజేపీ నేత బహిరంగంగా వెల్లడించడంతో ఈ వివాదం ముదిరింది. సొంత పార్టీ అభ్యర్థిని దెబ్బతీసేందుకు రాష్ట్ర నేతలే చేతులు కలపడంపై అధిష్ఠానం తీవ్ర అసంతృప్తితో ఉన్నట్లు తెలుస్తోంది. ఈ నామినేషన్ డ్రామా వెనుక ఉన్న అసలు సూత్రధారులపై కఠిన చర్యలు తీసుకుంటామని పార్టీ అధినాయకత్వం ఇప్పటికే గట్టి సంకేతాలు ఇచ్చింది. అంతర్గత విచారణ తుది దశకు చేరుకోవడంతో, లీకుల వెనుక ఉన్న ఆ 'కోవర్ట్' కాంగ్రెస్ నేత ఎవరనేది త్వరలోనే అధికారికంగా బయటపడే అవకాశాలు కనిపిస్తున్నాయి.

# పాస్‌పోర్ట్ వెరిఫికేషన్‌లో తెలంగాణ పోలీసులకు జాతీయ పురస్కారం

మొదటిపేజీ తరువాయి..

ఎంపిక చేసింది. పాస్‌పోర్ట్ వెరిఫికేషన్ ప్రక్రియను అత్యంత సమర్థవంతంగా, పారదర్శకంగా, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో వేగంగా పూర్తి చేస్తున్నందుకు తెలంగాణ పోలీసులకు ఈ అరుదైన గుర్తింపు లభించింది. ఈ నెల 19న ఢిల్లీలో నిర్వహించనున్న 'పాస్‌పోర్ట్ సేవా దివస్' వేడుకల్లో కేంద్ర విదేశాంగ శాఖ మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్ చేతుల మీదుగా రాష్ట్ర డీజీపీ సీవీ ఆనంద్ ఈ పురస్కారాన్ని అందుకోనున్నారు.

**'వెరిఫాస్ట్' యాప్‌తో విప్లవాత్మక మార్పులు**

పాస్‌పోర్ట్ వెరిఫికేషన్ ప్రక్రియను వేగవంతం చేసేందుకు తెలంగాణ పోలీసులు ప్రత్యేకంగా రూపొందించిన 'వెరిఫాస్ట్' మొబైల్ యాప్ ఈ అవార్డు సాధించడంలో కీలక పాత్ర పోషించింది. ఈ యాప్ ద్వారా దరఖాస్తుల పరిశీలనలో గతంలో జరిగే జాప్యాన్ని గణనీయంగా తగ్గించడంతో పాటు, ప్రక్రియ అంతటా పారదర్శకతను పెంచారు. జాతీయ స్థాయిలో ప్రశంసలు అందుకున్న ఈ వినూత్న విధానం, పౌర సేవలను ప్రజలకు మరింత సులభంగా, వేగంగా చేరువ చేయడంలో తెలంగాణ పోలీసుల అంకితభావానికి నిదర్శనంగా నిలుస్తోంది. రాష్ట్ర పోలీసుల ఈ ఘనతపై పలువురు ఉన్నతాధికారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# ఆలయాల అభివృద్ధికి పెద్దపీట

మొదటిపేజీ తరువాయి..

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో పాటు మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కలిసి ఘనంగా భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వారంతా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. విద్య ద్వారా మాత్రమే సమాజంలో ఉన్నతమైన మార్పులు తీసుకురావచ్చని తాము గట్టిగా నమ్ముతున్నట్లు చెప్పారు. గతంలో రేవంత్ రెడ్డి చేపట్టిన 'పీపుల్స్ మార్చ్' పాదయాత్ర మూడేళ్లు పూర్తయిన సందర్భంగా జరిగిన పిప్పిరి బహిరంగ సభలో సీఎం రేవంత్ రెడ్డి గూడెం ఆలయ అభివృద్ధికి నిధులు ఇస్తామని హామీ ఇచ్చారని గుర్తుచేశారు. ఆ మాట ఇచ్చిన కేవలం 37 రోజుల్లోనే నిధులు మంజూరు చేసి, ఈ రోజు భూమి పూజ చేసుకోవడం తమ ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. గూడెం సత్యనారాయణ స్వామి ఆలయాన్ని రూ. 70 కోట్లతో అద్భుతంగా అభివృద్ధి చేయబోతున్నట్లు ఆయన ప్రకటించారు. రాష్ట్రవ్యాప్తంగా ఆధ్యాత్మికతను పెంపొందించేందుకు తమ ప్రభుత్వం ఇప్పటివరకు రూ. 2,216 కోట్లతో వివిధ దేవాలయాలను అభివృద్ధి చేసిందని భట్టి విక్రమార్క వెల్లడించారు. ఇందులో భాగంగానే ఇటీవల సరస్వతీ పుష్కరాలను అత్యంత వైభవంగా నిర్వహించామని, అలాగే రాబోయే గోదావరి పుష్కరాల కోసం కూడా రూ. 802 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. ఒకవైపు దైవభక్తి కోసం నిధులు ఇస్తూనే, మరోవైపు అన్నదాతలను ఆదుకునేందుకు రూ. 74 కోట్ల వ్యయంతో 'గూడెం లిఫ్ట్ ఇరిగేషన్' పనులను కూడా చేపడు తున్నామని, దీనివల్ల స్థానిక రైతులకు సాగునీటి కష్టాలు శాశ్వతంగా తీరుతాయని డిప్యూటీ సీఎం ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం

మొదటిపేజీ తరువాయి..

ఆయన ఫోన్‌ను అక్రమంగా ట్యాప్ చేయడంతో పాటు, ఆయన కదలికలను నిరంతరం ట్రాక్ చేస్తూ వ్యక్తిగత సంభాషణలను పర్యవేక్షించినట్లు దర్యాప్తులో వెలుగులోకి వచ్చింది.

**కీలక ఆధారాలు సేకరించిన సిట్**

మంత్రి నివాసంలో జరిగిన ఈ విచారణ సందర్భంగా.. ఆయన ఫోన్ కాల్స్, లొకేషన్ డేటా, వ్యక్తిగత కమ్యూనికేషన్లపై జరిగిన నిఘాకు సంబంధించిన పలు కీలక వివరాలను సిట్ అధికారులు సేకరించారు. బాధితుడిగా మంత్రి తుమ్మల ఇచ్చిన వాంగ్మూలం ఈ కేసు దర్యాప్తులో అత్యంత కీలక ఆధారంగా మారే అవకాశముందని అధికారులు భావిస్తున్నారు. ఈ కేసులో ఇప్పటికే గత ప్రభుత్వానికి చెందిన పలువురు సీనియర్ పోలీస్ అధికారులు అరెస్ట్ అయి, న్యాయపరమైన కస్టడీలో ఉన్న సంగతి తెలిసిందే. తాజాగా మంత్రి తుమ్మల వాంగ్మూలం నమోదు కావడంతో ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం రాష్ట్ర రాజకీయ వర్గాల్లో మరోసారి తీవ్ర చర్చనీయాంశమైంది. సిట్ దర్యాప్తు వేగవంతం చేసిన నేపథ్యంలో.. రానున్న రోజుల్లో మరికొంతమంది ప్రముఖ రాజకీయ నాయకులు, ఉన్నతాధికారులకు నోటీసులు జారీ అయ్యే అవకాశం ఉందని ప్రచారం జరుగుతోంది.

# హైదరాబాద్ హై అలర్ట్

మొదటిపేజీ తరువాయి..

బృందాలను మోహరించాలని ఆదేశించారు. ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో ప్రజలకు ఇబ్బంది కలగకుండా ఉండాలంటే వివిధ ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయం అత్యంత కీలకమని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. పోలీస్, ట్రాఫిక్ పోలీస్, మున్సిపల్, హైడ్రా, విద్యుత్ శాఖ, వాటర్ బోర్డ్ సహా ఇతర అన్ని సంబంధిత శాఖల అధికారులు క్షేత్ర స్థాయిలో ఒకరితో ఒకరు సమన్వయం చేసుకుంటూ పనిచేయాలన్నారు. ఈ క్రమంలోనే చీఫ్ సెక్రటరీ, డీజీపీ, స్పెషల్ సీఎస్‌లతో పాటు నగరానికి చెందిన సీనియర్ అధికారులందరితో యుద్ధ ప్రాతిపదికన సమీక్షలు నిర్వహించి, తక్షణ రక్షణ చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. ముఖ్యంగా ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చూడటం, విద్యుత్ సరఫరాలో అంతరాయాలు, ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడంపై ప్రత్యేక దృష్టి సారించాలని స్పష్టం చేశారు.


# తృణమూల్ పార్టీలో కొనసాగుతున్న సంక్షోభం

**సీనియర్ ఎంపీ సుదీప్ బందోపాధ్యాయ్ షాక్**

**టీఎంసీ తిరుగుబాటు ఎంపీల గ్రూపులో చేరిక**

**యూటర్న్ తీసుకున్న మరో ఎంపి కళ్యాణ్ బెనర్జీ**

**అభిషేక్ బెనర్జీ తన కొడుకు లాంటి వాడంటూ కితాబు**



న్యూఢిల్లీ,జూన్13(ప్రజా ప్రతిభ): తృణమూల్ కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీలో తలెత్తిన సంక్షోభం కొనసాగుతోంది. మరోవైపు అంతర్గత వ్యవహారాలు క్షణక్షణానికి మారుతూ ఉత్కంఠ రేపుతున్నాయి. పార్టీ అధ్యక్షురాలు మమతా బెనర్జీకి తాజాగా ఆ పార్టీ సీనియర్ ఎంపీ సుదీప్ బందోపాధ్యాయ్ షాక్ ఇచ్చారు. టీఎంసీ తిరుగుబాటు ఎంపీల గ్రూపులో శనివారంనాడు చేరారు. అనంతరం మరో అసమ్మతి ఎంపీ శతాబ్ది రాయ్‌తో కలిసి కేంద్ర మంత్రి భూపేంద్ర యాదవ్‌ను ఆయన నివాసంలో కలిశారు. 19 మంది ఎంపీలతో కలిసి తమను ప్రత్యేక గ్రూపుగా గుర్తించాలని కోరేందుకు లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాను సోమవారంనాడు కలుసుకోనున్నట్టు రెబల్స్ గ్రూప్ ప్రకటించిన నేపథ్యంలో సుదీప్ బందోపాధ్యాయ్ ఆ గ్రూపులో కలవడం ప్రాధాన్యం సంతరించుకుంది. జూన్ 8 నుంచి టీఎంసీ అసమ్మతి ఎంపీల సంతకాల సేకరణ చేపట్టామని, 19 ఎంపీలు సంతకాలు చేశారని రెబల్ ఎంపీ చంద్ర బర్మ బసునియా వెల్లడించారు. ఇప్పటికే ఒకసారి స్పీకర్‌ను కలిసిన తాము ఈనెల 15న మరోసారి కలిసి తమ గ్రూపునే నిజమైన టీఎంసీగా గుర్తించాలని కోరనున్నట్టు చెప్పారు. ఓంబిర్లాను కలవడానికి ముందు టీఎంసీ రెబల్స్ న్యూఢిల్లీలో సమావేశం అవుతారని, అందులో పాల్గొనేందుకు 20 మంది ఎంపీలు న్యూఢిల్లీ చేరుకుంటారని అసమ్మతి వర్గ నేత ఒకరు చెప్పారు. కాగా, తిరుగుబాటు వర్గం వాదనను టీఎంసీ తోసిపుచ్చింది. వారి వాదనకు ఎలాంటి చట్టబద్ధత లేదని పార్టీ ఎంపీ మహువా మొయిత్ర తెలిపారు. పార్టీలో చీలిక ప్రొవిజన్‌ను రాజ్యాంగంలోని 91వ సవరణ తొలగించినట్టు చెప్పారు. 19 మంది 'ద్రోహులు' పార్టీకి రాజీనామా చేసి, బీజేపీ టిక్కెట్‌పై పోటీ చేయాలని సామాజిక మాధ్యమం'ఎక్స్'లో మహువా మొయిత్ర పేర్కొన్నారు. 'ఆపరేషన్ లోటస్' పేరుతో ఫిరాయింపులకు బీజేపీ వ్యూహరచన చేసిందని, పార్టీని చీల్చాలనే ప్రయత్నం ఏమాత్రం సఫలం కాదని టీఎంసీ మరో ఎంపీ కీర్తి ఆజాద్ అన్నారు. ఇదిలావుంటే టీఎంసీ ప్రధాన కార్యదర్శి అభిషేక్ బెనర్జీ ఎవరికీ గౌరవం ఇవ్వడం లేదని, ఆయన కావాలో, తాను కావాలో తేల్చుకోండంటూ పార్టీ అధినేత్రి మమతా బెనర్జీకి అల్టిమేటం ఇచ్చిన ఆ పార్టీ ఎంపీ కళ్యాణ్ బెనర్జీ శనివారంనాడు యూటర్న్ తీసుకున్నారు. 'అభిషేక్ నా కొడుకుతో సమానం. పిల్లలు ఏదైనా తప్పు చేస్తే క్షమించే గుణం తండ్రికి ఉంటుంది' అని అన్నారు. సంతకాల ఫోర్జరీ కోసులో అభిషేక్ తరఫున కళ్యాణ్ బెనర్జీ వాదిస్తున్నారు. ఈ కేసులో అరెస్టు నుంచి అభిషేక్ బెనర్జీకి హైకోర్టు తాత్కాలిక రక్షణ ఇచ్చింది. అయితే ఈ కేసులో కళ్యాణ్ బెనర్జీ స్థానంలో మరొక లాయర్ వచ్చి చేరడం ఆయన ఆగ్రహానికి కారణమైంది. అభిషేక్ అహంకారిగా మారిపోయాడని, ఎవరినీ గౌరవించడం లేదని, అభిషేక్ లేకుండా పార్టీ నడవదని మమతా బెనర్జీ భావిస్తే తాను పార్టీ నుంచి తప్పుకుంటానని ఆయన హెచ్చరించారు. దీనిపై అభిషేక్ ఆచితూచి స్పందించారు. కళ్యాణ్ బెనర్జీ తనకంటే పెద్దవారని, ఆయన తన అభిప్రాయాలను చెప్పడంలో తప్పులేదని, చిన్నప్పటి నుంచి తనను ఆయన చూశారని, ఆయన గురించి తాను ఏమీ మాట్లాడలేనని అన్నారు. ఈ క్రమంలో అభిషేక్ తన కుమారుడి లాంటివాడని కళ్యాణ్ బెనర్జీ ప్రకటించడంతో టీఎంసీ అధినాయకత్వం ఊపిరి పీల్చుకుంది. కాగా, కాంగ్రెస్‌లో టీఎంసీ విలీనం కానుందంటూ కొందరు చేస్తున్న ఊహాగానాలను కళ్యాణ్ బెనర్జీ శనివారం నాడు తోసిపుచ్చారు. కాంగ్రెస్‌లో టీఎంసీ కలవబోవడం లేదని చెప్పారు. రెబల్ ఎంపీలు లోక్‌సభ స్పీకర్‌ను కలుస్తారంటూ వస్తున్న వార్తలపై సూచిగా స్పందించారు. 'వాళ్లు ఏమి చేయాలనుకుంటే అది చేయవచ్చు. బీజేపీ గొడుకు కింద పనిచేయాలనుకుంటున్నారు. ఇదంతా ఓ కుట్ర. నియోజకవర్గాల అభివృద్ధి కోసమే బీజేపీతో పనిచేయాలనుకుంటున్నట్టు చెబుతున్నారు. తమ నియోజకవర్గాలకు ఒక్కసారి కూడా వెళ్లని వాళ్లు ప్రజలకు చేసేదేముంటుంది? బెంగాల్‌లో ప్రజాస్వామ్యం పీకనొక్కేసారు. గత నెలరోజుల్లో ఎలాంటి అభివృద్ధి చేశారు? మమ్మల్ని బీజేపీ వేధిస్తోంది, పోలీసులు వేధిస్తున్నారు. ఇలాంటి పరిస్థితి గతంలో ఏ విపక్షానికి రాలేదు. 19 మంది ఎంపీలు వెళ్లిపోవాలనుకున్నా వాళ్లను బీజేపీ చేర్చుకోదని కళ్యాణ్ బెనర్జీ అన్నారు.

# ఆకలికి బ్రేక్.. బరువుకు చెక్

- 'కార్బ్స్' పూర్తిగా మానేస్తున్నారా..?
అయితే ఈ నిజం తెలుసుకోండి
- ఓట్స్, చిలగడదుంపలు: వెయిట్ లాస్‌కు ఉపయోగకరమైన కార్బ్స్
- క్వినోవా: పూర్తి ప్రొటీన్‌తో కూడిన అద్భుతమైన ఆహారం
- బీన్స్, పప్పుధాన్యాలు: ఆకలిని నియంత్రించే సహజ వనరులు
- హోల్ వీట్ బ్రెడ్, పండ్లు: పోషకాలతో పాటు ఫైబర్ నిధులు
- సరైన పరిమాణంలో తీసుకుంటే బరువు తగ్గడంలో ఇవే బెస్ట్

(ప్రజా ప్రతిభ । ఆరోగ్య విభాగం):

బరువు తగ్గాలని అనుకోగానే చాలామంది చేసే మొదటి పని, భోజనంలో కార్బోహైడ్రేట్లను (పిండి పదార్థాలను) పూర్తిగా పక్కన పెట్టేయడం. అయితే, అన్ని కార్బ్స్ శరీరానికి కీడు చేయవు కార్బోహైడ్రేట్లలో మేలు చేసే 'ఆరోగ్యకరమైన కార్బ్స్' కూడా ఉన్నాయి. ఇవి శరీరానికి అవసరమైన శక్తిని అందించడమే కాకుండా, ఎక్కువసేపు కడుపు నిండిన భావనను కలిగించి బరువు తగ్గడంలో అద్భుతంగా తోడ్పడతాయి. ఫైబర్, ప్రొటీన్, విటమిన్లు పుష్కలంగా ఉండే ఈ సూపర్‌ఫుడ్స్ మీ వెయిట్ లాస్ ప్రయాణాన్ని మరింత సులభతరం చేస్తాయి. ఆ హెల్తీ కార్బ్స్ ఏంటో ఇప్పుడు చూద్దాం...




### - 1. ఓట్స్

ఉదయం అల్పాహారంగా ఓట్స్ తీసుకోవడం బెస్ట్ ఛాయిస్. ఇందులో ఫైబర్ అధికంగా ఉండటం వల్ల ఆకలి త్వరగా వేయదు. దీంతో మధ్యమధ్యలో జంక్ ఫుడ్ లేదా స్నాక్స్ తినాలనే కోరిక దానంతట అదే తగ్గుతుంది.

### 2. చిలగడదుంపలు

చిలగడదుంపలు శరీరంలో నెమ్మదిగా జీర్ణమవుతాయి. ఇవి రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రిస్తూ, శరీరానికి స్థిరమైన శక్తిని అందిస్తాయి. వీటిలో విటమిన్ ఏ, ఫైబర్ సమృద్ధిగా ఉంటాయి.

### 3. బ్రౌన్ రైస్

తెల్ల బియ్యంతో పోలిస్తే బ్రౌన్ రైస్‌లో ఫైబర్ శాతం చాలా ఎక్కువ. ఇది తక్కువ పరిమాణంలో తిన్నా కడుపు నిండిన అనుభూతిని ఇస్తుంది. దీనివల్ల అదనపు క్యాలరీలు శరీరంలో చేరకుండా చూసుకోవచ్చు.

### 4. క్వినోవా

పూర్తి ప్రొటీన్ కలిగిన అరుదైన ధాన్యాల్లో క్వినోవా ఒకటి. ఇందులో ఫైబర్‌తో పాటు ప్రొటీన్ కూడా అత్యధికంగా ఉండటం వల్ల బరువు తగ్గాలనుకునే వారికి ఇది ఒక పర్ఫెక్ట్ డైట్.

### 5. బీన్స్, పప్పుధాన్యాలు

మన ఇంట్లో దొరికే రాజ్మా, శనగలు, మినుములు, కందిపప్పు వంటి పప్పుధాన్యాలలో ప్రొటీన్, ఫైబర్ పుష్కలంగా ఉంటాయి. ఇవి ఆకలి హార్మోన్లను నియంత్రించి, బరువును అదుపులో ఉంచుతాయి.

### 6. హోల్ వీట్ బ్రెడ్

మైదాతో తయారయ్యే సాధారణ వైట్ బ్రెడ్ కంటే హోల్ వీట్ బ్రెడ్ ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. ఇందులో ఫైబర్ ఎక్కువగా ఉండటం వల్ల రక్తంలో చక్కెర స్థాయులు ఒక్కసారిగా పెరగకుండా సాయపడుతుంది.

### 7. పండ్లు

యాపిల్, జామ, కమలాలు, బెర్రీల వంటి పండ్లలో సహజమైన చక్కెరలు ఉంటాయి. వీటితో పాటు లభించే ఫైబర్, యాంటీఆక్సిడెంట్లు తక్కువ కేలరీలతోనే శరీరానికి ఎక్కువ పోషకాలను అందిస్తాయి.

### ఇవి బరువు తగ్గడంలో ఎందుకు సాయపడతాయి..?

ఈ ఆరోగ్యకరమైన ఆహారాల్లో లభించే ఫైబర్, ప్రొటీన్ కాంబినేషన్ జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. కడుపు నిండిన భావన ఎక్కువసేపు ఉండేలా చేస్తుంది. దీనివల్ల 'అనవసరంగా తినే అలవాటు' తగ్గి, రోజువారీ క్యాలరీల వినియోగం నియంత్రణలోకి వస్తుంది. కాబట్టి, కార్బ్స్ ని పూర్తిగా దూరం పెట్టకుండా, ఇలాంటి మంచి కార్బ్స్ ని సరైన పరిమాణంలో తీసుకుంటూ ఆరోగ్యంగా బరువు తగ్గండి

# వంటల్లో నూనె ఎంపికలో పొరపాటు చేస్తే ఆరోగ్యానికి ముప్పే!

- ఏ నూనె వాడాలి..? ఎంత వాడాలి..? ఈ విషయాలు తప్పక తెలుసుకోండి
- వంటల శైలికి సరిపోయే నూనెనే బెస్ట్
- తక్కువగా పీల్చుకునే నూనెలతో ఆరోగ్యానికి డబుల్ లాభం
- మళ్లీ వాడినా నాణ్యత కోల్పోని నూనెలకే ప్రాధాన్యం
- మసాలాల అసలైన రుచిని కాపాడే నూనెలను ఎంచుకోండి




(ప్రజా ప్రతిభ । ఆరోగ్య విభాగం):

రోజువారీ వంటల్లో నూనె వినియోగం తప్పనిసరి. అయితే ఏ నూనె వాడుతున్నామనే విషయంపై చాలా మంది పెద్దగా దృష్టి పెట్టరు. కానీ మన ఆరోగ్యం, వంటకాల రుచి, శరీరానికి అందే పోషకాలు అన్నీ కూడా మనం ఎంచుకునే నూనెపైనే ఆధారపడి ఉంటాయి. అందుకే వంట నూనె ఎంపికలో కొన్ని ముఖ్యమైన అంశాలను తప్పనిసరిగా పరిగణనలోకి తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు.

### వంట పద్ధతికి తగ్గ నూనె అవసరం

ప్రతి ఇంట్లో వంటల శైలి భిన్నంగా ఉంటుంది. కొందరు డీప్ ఫ్రై వంటకాలు ఎక్కువగా చేస్తే, మరికొందరు తక్కువ నూనెతో వండిన ఆహారాన్నే ఇష్టపడతారు. కాబట్టి వంట చేసే విధానానికి అనుగుణంగా నూనెను ఎంచుకోవడం ఎంతో ముఖ్యం.
అధిక ఉష్ణోగ్రతలను తట్టుకునే నూనెలు వంట నాణ్యతను కాపాడటంతో పాటు ఆహార రుచిని కూడా మెరుగుపరుస్తాయి.

### తక్కువగా పీల్చుకునే నూనెలతో లాభాలు

కొన్ని నూనెలు ఆహార పదార్థాల్లో ఎక్కువగా ఇంకిపోతాయి. ఫలితంగా వంటకాల్లో కొవ్వు శాతం పెరిగి ఆరోగ్య సమస్యలకు దారి తీసే అవకాశం ఉంటుంది.
తక్కువగా పీల్చుకునే నూనెలను ఉపయోగిస్తే:
- ఆహారం తేలికగా ఉంటుంది
- నూనె వినియోగం తగ్గుతుంది
- అదనపు కేలరీలు శరీరంలో చేరవు

అన్ని వంటలకూ ఒకటే నూనె ఉంటే సౌలభ్యం
ఉదయం టిఫిన్ నుంచి రాత్రి భోజనం వరకు ప్రతి వంటకు వేర్వేరు నూనెలు మార్చడం సాధ్యం కాదు. అందుకే అన్ని రకాల వంటలకు అనువుగా ఉండే నూనెను ఎంచుకోవడం మంచిది.
ఇలా చేయడం వల్ల వంట ప్రక్రియ సులభతరం కావడంతో పాటు ఖర్చు కూడా తగ్గుతుంది.
మళ్లీ వాడే నూనె విషయంలో జాగ్రత్త
మన దేశంలో ఒకసారి ఉపయోగించిన నూనెను మళ్లీ వాడటం సాధారణంగా కనిపిస్తుంది. అయితే ప్రతి నూనె తిరిగి వేడి చేసినప్పుడు ఒకే విధంగా ఉండదు.
అందుకే:
- ఎక్కువ వేడిని తట్టుకునే నూనెలను ఎంచుకోవాలి
- వాసన, రుచి త్వరగా మారని నూనెలకు ప్రాధాన్యం ఇవ్వాలి
- పదేపదే వేడి చేసిన నూనెను అధికంగా ఉపయోగించకూడదు

మసాలాల రుచిని కాపాడే నూనె ఉత్తమం
భారతీయ వంటల్లో మసాలాలు, పోపులు ప్రత్యేక స్థానం కలిగి ఉంటాయి. నూనెకు బలమైన వాసన ఉంటే వంటకాల అసలు రుచి దెబ్బతింటుంది.
అందువల్ల నూనె ఫ్లేవర్ మితంగా ఉండేలా చూసుకోవాలి. అప్పుడే మసాలాల సహజ రుచి పూర్తిగా ఆస్వాదించవచ్చు.

### బ్లెండెడ్ నూనెలతో అదనపు ప్రయోజనం

ప్రస్తుతం మార్కెట్లో రెండు లేదా మూడు రకాల గింజల నూనెలను కలిపి తయారు చేసిన బ్లెండెడ్ ఆయిల్స్ అందుబాటులో ఉన్నాయి.

### ఇవి:

- వివిధ నూనెలలోని పోషకాలను అందిస్తాయి
- సమతుల్య కొవ్వులను అందించడంలో సహాయపడతాయి
- రోజువారీ వంటలకు మంచి ఎంపికగా నిలుస్తాయి

ఆరోగ్య సూత్రం
"నూనె పూర్తిగా మానేయడం కాదు... సరైన నూనెను, సరైన పరిమాణంలో వాడటమే ఆరోగ్యానికి అసలైన మంత్రం."


### 'ప్రజా ప్రతిభ' హెల్త్ టిప్:

వంట నూనె ఎంపికలో రుచి మాత్రమే కాదు.. ఆరోగ్యం కూడా గుర్తుంచుకోండి. సరైన నూనె మీ కుటుంబ ఆరోగ్యానికి రక్షణ కవచంగా మారుతుంది.

# సంపాదకీయం

# తెరలతో స్నేహం.. మనుషులతో దూరం

- డిజిటల్ వ్యసనం దారి తీస్తున్న సామాజిక సంక్షోభం



ప్రపంచం ఎన్నడూ లేనంత వేగంగా మారుతోంది. కృత్రిమ మేధస్సు (ఏఐ), డిజిటల్ టెక్నాలజీ, సామాజిక మాధ్యమాలు మానవ జీవితాన్ని కొత్త దిశగా నడిపిస్తున్నాయి. చేతిలోని మొబైల్ ఫోన్‌తో ప్రపంచం మన అరచేతిలోకి వచ్చేసింది. కానీ అదే సమయంలో మనిషి మనిషికి దూరమవుతున్నాడనే చేదు వాస్తవం మన కళ్లముందు కనిపిస్తోంది.
ఒకప్పుడు సాయంత్రం వేళల్లో ఇంటి అరుగులపై, రచ్చబండల వద్ద, చెట్టు నీడల్లో కబుర్లు చెప్పుకుంటూ బంధాలను బలోపేతం చేసుకునేవారు. నేడు పరిస్థితి పూర్తిగా మారిపోయింది. ఒకే ఇంట్లో నలుగురు ఉన్నా, నలుగురూ నాలుగు మొబైల్ తెరల్లో మునిగిపోతున్నారు. మాటలు తగ్గుతున్నాయి... సందేశాలు పెరుగుతున్నాయి. ఆప్యాయతలు కరుగుతున్నాయి... ఎమోజీలు విస్తరిస్తున్నాయి.

### కనెక్ట్ అవుతున్న ప్రపంచం.. డిస్‌కనెక్ట్ అవుతున్న బంధాలు..

సాంకేతికత మనుషులను దగ్గర చేయడానికి వచ్చింది. కానీ అదే సాంకేతికత మన మధ్య మానసిక దూరాలను పెంచుతోంది. సోషల్ మీడియా ఖాతాల్లో వేల మంది స్నేహితులు ఉన్నా, కష్టకాలంలో అండగా నిలిచే ఒక్క ఆత్మీయుడు దొరకని పరిస్థితి ఏర్పడుతోంది.
నేటి యువతలో పెరుగుతున్న ఒంటరితనం, మానసిక ఆందోళనలు, నిరాశలకు డిజిటల్ వ్యసనం కూడా ఒక ప్రధాన కారణంగా మారుతోంది. జీవితాన్ని ఆస్వాదించడం కంటే దానిని ప్రదర్శించడానికే ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్న పరిస్థితి కనిపిస్తోంది.
"లైకులు జీవితాన్ని మార్చవు... మనుషుల ప్రేమ మాత్రమే జీవితానికి అర్థాన్ని ఇస్తుంది."

### - నకిలీ వార్తల ముప్పు

సామాజిక మాధ్యమాలు సమాచారం పంచుకునే శక్తివంతమైన వేదికలే. కానీ అదే సమయంలో అవాస్తవాలు, విద్వేష ప్రచారాలు, నకిలీ వార్తలకు కూడా కేంద్రంగా మారుతున్నాయి. నిజాన్ని తెలుసుకోకుండా షేర్ చేసే అలవాటు సమాజంలో అనవసర ఉద్రిక్తతలకు కారణమవుతోంది.
ప్రతి పౌరుడు డిజిటల్ బాధ్యతను అలవరచుకోవాలి. చూసిన ప్రతి వార్తను నమ్మకుండా, వాస్తవాలను పరిశీలించే వివేచన పెంపొందించుకోవాలి.
మనిషిని మళ్లీ మనిషికి దగ్గర చేయాలి
సాంకేతికతను తిరస్కరించడం పరిష్కారం కాదు. దాన్ని సమతుల్యంగా ఉపయోగించుకోవడం అవసరం. రోజులో కొంత సమయాన్ని కుటుంబ సభ్యులకు కేటాయించాలి. స్నేహితులను కలవాలి. పెద్దలను పలకరించాలి. పిల్లలతో మాట్లాడాలి. ఫోన్ తెరల కంటే మనుషుల ముఖాలకు ప్రాధాన్యం ఇవ్వాలి.

### ముగింపు

సాంకేతికత మన జీవితానికి సేవకుడిగా ఉండాలి కానీ యజమానిగా మారకూడదు. అభివృద్ధి అంటే కేవలం యంత్రాల పెరుగుదల కాదు, మానవీయ విలువల వికాసం కూడా. డిజిటల్ ప్రపంచాన్ని అందిపుచ్చుకుంటూనే మానవ సంబంధాలను కాపాడుకోవడం నేటి తరానికి అతిపెద్ద బాధ్యత.
తెరల వెలుగులో కాదు.. మనుషుల మధ్య ఆప్యాయతల వెలుగులోనే సమాజం ప్రకాశిస్తుంది.

### ఈరోజు 'ప్రజా ప్రతిభ' బ్యానర్ కోట్

"ప్రపంచాన్ని దగ్గర చేసిన టెక్నాలజీ.. మనసులను దూరం చేయకూడదు"

**సంపాదకులు :**
'ప్రజా ప్రతిభ' చీఫ్ ఎడిటర్ దానూరి శ్రీనివాసరావు

ప్రజా ప్రతిభ
తెలంగాణ జిల్లాలు
telanganaDistricts
Praja Pratibha Telugu Daily
www.prajapratibha.in Prajapratibha.2013@gmail.com
ఆదివారం
జూన్ 14, 2026

## ఘనంగా శ్రీ కోట మైసమ్మతల్లి పండుగ వేడుకలు



వలిగొండ మే 13 ప్రతినిధి (ప్రజా ప్రతిభ)

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని గంగాపురం గ్రామంలో శ్రీశ్రీశ్రీ కోట మైసమ్మతల్లి పండుగ వేడుకలను ఆలూరు భగవంతరెడ్డి కుమార్తెలు ఆధ్వర్యంలో వేద పండితుల నడుమ అత్యంత వైభవంగా నిర్వహించారు తెల్లవారుజాము నుండి అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు అర్చనలు జరిపి ప్రత్యేక పూలతో అందంగా అలంకరించారు కోట మైసమ్మ తల్లి అమ్మవారు ఎంతో మహిమ కలిగి ఉన్నదని భక్తులు కోరిన కోరికలు తీర్చే ఈ అమ్మవారి ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు గ్రామ ప్రజలు మహిళలు అధిక సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని ముక్కులు చెల్లించుకుని నైవేద్యాలు సమర్పించి తీర్థప్రసాదాలు స్వీకరించారు ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## అధికమాసం సందర్భంగా అమ్మవారిని వాయినాలు సమర్పించిన

### చౌటుప్పల్ ఆర్యవైశ్య మహిళలు





చౌటుప్పల్ , జూన్ 13(ప్రజా ప్రతిభ)

యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండల కేంద్రంలో శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయం ఆవరణంలో స్థానిక ఆర్యవైశ్య మహిళా మణులచే పురుషోత్తమ (అధిక) మాసం సందర్భంగా స్వామి, వారికి మరియు అమ్మవారికి అధికమాస వాయినాలు అందించారు. ఒడి బియ్యం కార్యక్రమం నిర్వహించారు. అలాగే సామూహిక లలిత సహస్రనామ పారాయణం నిర్వహించారు. లోక కళ్యాణ కొరకు పాడి పంటలు తో దేశం సుభిక్షంగా ఉండాలని సంకల్పంతో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో పుష్పాల పుష్ప, దీపిక, సిరికొండ శైలజ, దాచేపల్లి నాగమణి రమాదేవి, లక్ష్మి, యమునా, ప్రసన్న, తేలు కుంట్ల వసంత, బూరుగు నాగరాణి, కామిశెట్టి శ్రీదేవి, సముద్రాల పుష్పమ్మ, వాణి, వనపర్తి పావని, ఉష, పెద్ది స్వాతి తదితరులు పాల్గొన్నారు. ఇట్టి కార్యక్రమం ఆలయ పూజారి పెద్ది కృష్ణ కిషోర్ శర్మ, రోహిత్ మిశ్రా వారల ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.

## ఫ్యాషన్ టెక్నాలజీ విద్యార్థుల అధ్యయనం

### కొయ్యలగూడెంలో చేనేత కళాకారుడు దుద్యాల శంకర్ తో కలిసి చేనేత కలపై అధ్యయనం చేసిన అర్నిత ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫ్యాషన్ డిజైన్ విద్యార్థులు


కొయ్యలగూడెం (చౌటుప్పల్):



చౌటుప్పల్ మండలం కొయ్యల గూడెం గ్రామాన్ని అర్నిత ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫ్యాషన్ డిజైన్ కళాశాల విద్యార్థులు శనివారం సందర్శించారు. ప్రకృతి రంగుల తో చేనేత వస్త్రాలను ఉత్పత్తి చేసే దుద్యాల శంకర్ తో కలిసి చేనేత వస్త్రాలకు రంగులు, డిజైన్లు వేసే పద్ధతిని అధ్యయనం చేశారు. పోచంపల్లి పేరుతో ఖ్యాతిగాంచిన ఇక్కత్ డిజైన్ల ప్రత్యేకతను ఆ డిజైన్లు తయారు చేసే విధానాన్ని వారు పరిశీలించారు. చేనేత కలను సంప్రదాయాన్ని కాపాడుకోవాల్సిన అవసరాన్ని స్థానిక చేనేత కళాకారుల ద్వారా తెలుసుకున్నారు.


# భద్రాచలంలో 'అక్షర' దోపిడీ

- విద్యా వ్యాపారంలో అల్లాడుతున్న తల్లిదండ్రులు
- అందనంత ఎత్తులో ప్రైవేట్ స్కూల్ ఫీజులు.. మధ్యతరగతి గుండెల్లో రైళ్లు!
- పుస్తకాలు, యూనిఫాంల పేరుతో దోపిడీ.. విద్య వ్యాపారమా? సామాజిక బాధ్యతా..?
- కొన్ని స్కూళ్లు ఆదర్శం.. మరికొన్ని స్కూళ్లు 'ఫీజుల' రాక్షసం
- పట్టించుకోని విద్యాశాఖ.. నిమ్మకు నీరెత్తినట్లు అధికారులు




భద్రాచలం, జూన్ 13 (ప్రజా ప్రతిభ):

పవిత్ర పుణ్యక్షేత్రం భద్రాచలంలో ప్రైవేట్ విద్యాసంస్థల ఫీజుల దందా పేద, మధ్యతరగతి తల్లిదండ్రుల పాలిట శాపంగా మారింది. అక్షరాలు నేర్పించాల్సిన సరస్వతీ నిలయాలు.. కాసులు కురిపించే వ్యాపార సంస్థలుగా మారుతున్నాయనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రతి విద్యా సంవత్సరం ప్రారంభంలో అడ్మిషన్ల పేరుతో మొదలవుతున్న ఈ 'ఫీజుల దందా'.. పుస్తకాలు, యూనిఫాంలు, బెల్టులు, టైలు, చివరకు స్కూల్ బస్సుల రవాణా చార్జీల వరకు చేరి తల్లిదండ్రుల నడ్డి విరుస్తోంది.




**ఫీజుల మోత.. సామాన్యుడికి గుదిబండ**

పిల్లలకి మంచి భవిష్యత్తు ఇవ్వాలనే ఆరాటంతో రెక్కలు ముక్కలు చేసుకునే సామాన్య, మధ్యతరగతి తల్లిదండ్రుల బలహీనతను కొన్ని ప్రైవేట్ కార్పొరేట్ శక్తులు పెట్టుబడిగా మార్చుకుంటున్నాయి. నాణ్యమైన విద్య మాట దేవుడెరుగు.. ఫీజుల వసూళ్లలో మాత్రం కార్పొరేట్ రేంజ్ చూపిస్తున్నాయనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. "పిల్లల్ని చదివించాలా.. లేక ఫీజులు కట్టడానికే జీవితాంతం అప్పులపాలు కావాలా?" అంటూ పలువురు తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**నాణేనికి రెండు వైపులా..**

అయితే, భద్రాచలంలోని అన్ని పాఠశాలల పరిస్థితి ఒకేలా లేదు. వ్యాపార ధోరణికి దూరంగా, తల్లిదండ్రుల ఆర్థిక పరిస్థితిని అర్థం చేసుకుని, కనీస ఫీజులతో నాణ్యమైన విద్యను అందిస్తున్న ఆదర్శ పాఠశాలలు కూడా పట్టణంలో కొన్ని ఉన్నాయి. అలాంటి పాఠశాలలను స్థానికులు అభినందిస్తుండగా.. కేవలం లాభాలే ధ్యేయంగా నడుస్తున్న మరికొన్ని పాఠశాలల తీరుపై మాత్రం తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది.

"విద్య అనేది సామాజిక బాధ్యత.. అది అంగడి సరుకు కాకూడదు. ప్రభుత్వం ఫీజుల నియంత్రణపై తక్షణమే చర్యలు చేపట్టాలి."
– భద్రాచలం వాసులు

**విద్యాశాఖ నిద్ర వీడేనా..?**

ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజుల దోపిడీ ఇంత ఘోరంగా సాగుతున్నా.. సంబంధిత విద్యాశాఖ అధికారులు మాత్రం 'మాకేం పట్టనట్లు' వ్యవహరిస్తున్నారనే విమర్శలు వస్తున్నాయి. పాఠశాలలు ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఫీజుల నిర్మాణాన్ని పాటిస్తున్నాయా లేదా అనే కనీస తనిఖీలు కూడా కరువయ్యాయని తల్లిదండ్రులు మండిపడుతున్నారు.

**ప్రభుత్వానికి విజ్ఞప్తి:**

"విద్య హక్కు.. అది తల్లిదండ్రులకు భారం కాకూడదు". ఇప్పటికైనా ప్రభుత్వం మరియు ఉన్నతాధికారులు స్పందించి, భద్రాచలంలోని ప్రైవేట్ పాఠశాలల్లో పారదర్శకమైన ఫీజుల విధానాన్ని తీసుకురావాలని, నిబంధనలు ఉల్లంఘించే విద్యాసంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# ఉప సర్పంచ్ల ఫోరం చౌటుప్పల్ మండల అధ్యక్షునిగా బొమ్మకంటి కిషోర్ కుమార్ ఏకగ్రీవంగా ఎన్నిక



చౌటుప్పల్ జూన్ 13 (ప్రజా ప్రతిభ)

చౌటుప్పల్ ఉప సర్పంచ్ల ఫోరం చౌటుప్ప మందుల అధ్యక్షునిగా బొమ్మ కంటి. కిషోర్ కుమార్ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.కొయ్యలగూడెం గ్రామంలోని రెక్కల సత్తిరెడ్డి గార్డెన్లో నిర్వహించిన సమావేశంలో ఉప సర్పంచ్ల ఫోరం జిల్లా అధ్యక్షులు సుర్కంటి శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎన్నికలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కమిటీని కూడా ప్రకటించారు. అధ్యక్షులుగా మీసాల నరసింహ, ఉపాధ్యక్షులుగా జె లా పవన్ కుమార్, భారత రాజు ధనంజయ, పలుసం జయమ్మ, ప్రధాన కార్యదర్శిగా బోయ సదానందం, కార్యదర్శిగా శ్యామల చిరంజీవి, కార్యనిర్వహణ అధ్యక్షులుగా కందగట్ల సురేందర్ రెడ్డి, సహాయ కార్యదర్శిగా నిమ్మల సత్యనారాయణ, ముద్దం రమేష్ యాదవ్, కోశాధికారిగా వల్లం దాస్ మహేష్ గౌడ్, ముఖ్య సలహాదారులుగా పిన్నింటి శ్రీనివాస్ రెడ్డి, ఉప్పల నూతల నరసింహ, సురుకంటి ప్రభాకర్ రెడ్డి, ఫకీర్ శ్రీనివాస్ రెడ్డి, కమిటీ సభ్యులుగా బోయిని లింగస్వామి యాదవ్, గడ్డం సత్తయ్య, పెరమళ్ళ లింగస్వామి, బాక్కన గారి శ్రావణ్ కుమార్, సోమిడి శ్రీనివాస్ రెడ్డి, సుర్కంటి అనుపు, డి రాజులను ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో పలువురు ఉపసర్పంచ్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి స్థానిక సమస్యల పరిష్కారం, ఉప సర్పంచుల హక్కుల పరిరక్షణకు బొమ్మకంటి కిషోర్ కుమార్ సమ్మర్ధవంతం పనిచేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఏకగ్రీవంగా మండల అధ్యక్షులుగా ఎన్నుకోవడం పట్ల బొమ్మకంటి కిషోర్ కుమార్ కృతజ్ఞతలు తెలియజేస్తూ. మండలంలోని అన్ని గ్రామాల ఉపసర్పంచ్ లను సమన్వయం చేయుట వారి సమస్యల పరిష్కారంతో పాటు గ్రామాల సమగ్ర అభివృద్ధి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమానికి మండలంలోని పలువురు ఉప సర్పంచ్లు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, హాజరై నూతన అధ్యక్షుడు బొమ్మ కంటి కిషోర్ కుమార్ కు శుభాకాంక్షలు తెలియజేశారు.




# మూడు నెలల చిన్నారి ఘనత..

### జాతీయ స్థాయి ఫోటో పోటీల్లో మెడల్, సర్టిఫికెట్ కైవసం

### తొలి ప్రయత్నంలోనే రెండు విభాగాల్లో ప్రతిభ చాటిన నడిగూడెం చిన్నారి తుర్వికృతిక

నడిగూడెం, జూన్ 13 (ప్రజా ప్రతిభ):

వయసు కేవలం మూడు నెలలు మాత్రమే.. కానీ ప్రతిభకు వయసుతో సంబంధం లేదని నిరూపించింది నడిగూడెం గ్రామానికి చెందిన చిన్నారి తుర్వికృతిక. ట్రాయో కిడ్స్ కాంటెస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన కిడ్స్ ఫోటో కాంటెస్ట్ సీజన్-31లో పాల్గొని రెండు విభాగాల్లో మెడల్, సర్టిఫికెట్ సాధించి కుటుంబ సభ్యులకు గర్వకారణంగా నిలిచింది. నడిగూడెం మండల కేంద్రానికి చెందిన బుస్సా మహేష్, సులోచనల మనవరాలు, గెల్లా సంగమేశ్, దివ్యశ్రీల కుమార్తె అయిన తుర్వికృతిక ఆన్లైన్‌లో నిర్వహించిన "బెస్ట్ క్లిక్" మరియు "లిటిల్ మెర్మైడ్" ఫోటో కేటగిరీలలో విశేష ప్రతిభ కనబర్చి ఎంపికై మెడల్‌తో పాటు ధ్రువపత్రాలు అందుకుంది.తొలి ప్రయత్నంలోనే ఈ విజయాన్ని సాధించిన చిన్నారిని నానమ్మ, తాతయ్యలు గెల్లా లక్ష్మి, శ్రీధర్ కుమార్, మేనమామ సాయి సంతోష్‌తో పాటు బంధువులు, మిత్రులు, గ్రామస్థులు అభినందించారు.భవిష్యత్తులో తుర్వికృతిక మరెన్నో విజయాలు సాధించి కుటుంబానికి, గ్రామానికి మరింత పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.



# మాదిగ విద్యార్థులు వర్గీకరణ ఫలాలు అందిపుచ్చుకోవాలి

## ఎమ్మార్పీఎస్ మండల ఇన్‌చార్జ్ పాతకోట్ల నాగరాజు మాదిగ

నడిగూడెం, జూన్ 13 (ప్రజా ప్రతిభ):



మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎమ్మార్పీఎస్) వ్యవస్థాపకులు, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు చేపట్టిన "గో టు విలేజ్" కార్యక్రమంలో భాగంగా శనివారం నడిగూడెం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఎదురుగా ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ, అనుబంధ సంఘాల మండల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు, కో-ఇన్‌చార్జ్ ములుగురి సైదులు మాదిగ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి, నడిగూడెం మండల ఇన్‌చార్జ్ పాతకోట్ల నాగరాజు మాదిగ మాట్లాడుతూ, మందకృష్ణ మాదిగ నాయకత్వంలో సాధించుకున్న ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ ఫలాలను గ్రామాల్లోని మాదిగ విద్యార్థులు, నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకొని విద్యా, ఉద్యోగ అవకాశాలను అందిపుచ్చుకోవాలని సూచించారు. అలాగే జాతి ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన ఎమ్మార్పీఎస్ దిమ్మెలను ప్రతి గ్రామంలో నిర్మించుకోవాలని, జూలై 7న జరగనున్న ఎమ్మార్పీఎస్ 32వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను గ్రామాల్లో ఘనంగా, పండుగ వాతావరణంలో నిర్వహించాలని పిలుపునిచ్చారు. మే 25 నుంచి జూలై 5 వరకు కొనసాగుతున్న "గో టు విలేజ్" 40 రోజుల కార్యక్రమం సందర్భంగా ప్రతి గ్రామంలో మాదిగ జాతిని సంఘటితం చేస్తూ విస్తృత ప్రచార కార్యక్రమాలు చేపట్టాలని, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో మాదిగ జాతి అభివృద్ధి పథంలో ముందుకు సాగేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వేణుగోపాలపురం గ్రామ శాఖ అధ్యక్షుడు సంపతి లక్ష్మీనారాయణ, శ్రీరంగాపురం గ్రామ శాఖ అధ్యక్షుడు కందుకూరి మధు, రేణు ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మిరియాల శ్రీను, నరసింహారావు, పిచ్చయ్య, శ్రీకాంత్, శ్రీరాములు, గోపి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుని ఘనంగా సన్మానించిన ఉద్యమకారుల పోరం నాయకులు

వలిగొండ మే 13 ప్రతినిధి (ప్రజా ప్రతిభ)



వలిగొండ మండల కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షునిగా ఇటీవల నియమితులైన బత్తిని సహదేవ్ గౌడ్ ను ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షుడు మారగోని శ్రీనివాస్ గౌడ్‌ఆధ్వర్యంలో శనివారం ఘనంగా సన్మానించారు. సన్మాన కార్యక్రమానికి ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ చీమ శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు నెరవేర్చేందుకు కమిటీని వేయడం పట్ల కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే ఉద్యమకారుల ఫోరం నాయకుడు బత్తిని సహదేవ గౌడ్ ను అధ్యక్షునిగా నియమించడం పట్ల ఆయన వర్షం వ్యక్తం చేశారు. అనంతరం నూతన అధ్యక్షుడు సహదేవ్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీని మాట తప్పకుండా నెరవేరుస్తుందని, తనను సన్మానించిన ఉద్యమకారుల ఫోరం నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు జోగు అంజయ్య, ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షుడు శీలం స్వామి, ఫోరం గౌరవ అధ్యక్షుడుకళ్లెం లక్ష్మారెడ్డి, జిల్లా అధ్యక్షుడు గంధ మల్ల బాలయ్య, ఉమ్మడి జిల్లా మహిళా అధ్యక్షురాలు గంధ మల్ల మల్లమ్మ, చిలుగూరిసత్తిరెడ్డి, బత్తిని రవీందర్, మల్లం వెంకటేశం,బొడిగేసుదర్శన్, కదిరేని స్వామి,కొండూరు సత్తయ్య,దండ మల్లికార్జున్, సుంకి వెంకటేశం, తదితరులు పాల్గొన్నారు.

## హుజురాబాద్ గడ్డ ప్రణవ్ అడ్డా.?

# మళ్లీ విజయం కాంగ్రెస్ దే.?

- హరీష్ రావు వ్యాఖ్యలకు కౌంటర్ ఇచ్చిన ప్రణవ్.
- ప్రభుత్వం అధికారంలో ఉండి ఎమ్మెల్సీ, విప్ గా ఉన్నప్పుడే కౌశిక్ రెడ్డి ఏం చేయలే.?
- కౌశిక్ రెడ్డి రాజీనామా చేసి రా అప్పుడు తెలుస్తుంది నీ సత్తా ఏంటో మా సత్తా ఏంటో.?
- ఉప ఎన్నికల్లో ఇచ్చిన ప్రొసీడింగ్స్ కు అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వం ఎందుకు నిధులు కేటాయించలేదు.?
- అభివృద్ధి ఓర్వలేక కాంగ్రెస్ పై నిందలు.
- సర్ పై హుజూరాబాద్ లో బీఎల్ఏ లకు ప్రత్యేక అవగాహన సదస్సు.



హుజురాబాద్ ప్రతినిధి, జూన్ 13 ప్రజా ప్రతిభ:





బై ఎలక్షన్ తర్వాత హుజురాబాద్ అభివృద్ధికి ఆనాటి బిఆర్ఎస్ ప్రభుత్వం రూపాయి కూడా కేటాయించ లేదని, ఇక్కడున్న కౌశిక్ రెడ్డి పిచ్చి లేసినట్టు ప్రవర్తిస్తునాడే తప్ప అభివృద్ధి గురించి ఏనాడు మాట్లాడలేదని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.

### ప్రతాప సాయి గార్డెన్ లో సర్ పై బిఎల్ఏ లకు అవగాహన సదస్సు.. కాంగ్రెస్.

శనివారం రోజు హుజురాబాద్ పట్టణంలో ప్రతాప సాయి గార్డెన్ లో సర్ పై బిఎల్ఏ లకు అవగాహన సదస్సు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అధ్యక్షతన ముఖ్య సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే శ్రీశైలం, సుడా చైర్మెన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి హాజరయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ, సర్ పై జాగ్రత్తగా ఉండాలని, ఓటరు నమోదు జాబితా తొలగించే, జతచేర్చే క్రమంలో అప్రమత్తం గా ఉండాలని కార్యకర్తలకు సూచించారు. హుజురాబాద్ ఇకపై కాంగ్రెస్ అడ్డా అనిదానికి ఉదాహరణ హుజురాబాద్ మున్సిపాలిటీపై కాంగ్రెస్ జెండా ఎగిరిందని, సర్పంచుల స్థానంలో మొదటి స్థానం, ఎంపీలో, ఎమ్మెల్సీలో ముందు స్థానంలో ఉన్నామని ఇకపై హుజురాబాద్ లో ఏ ఎన్నిక వచ్చినా కాంగ్రెస్ జెండా ఎగర వేస్తామని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులు రైతులపై మొసలి కన్నీరు కారుస్తున్నారని, వడ్ల, మక్కల కొనుగోలుపై అబద్ధాలు చెప్పారని జమ్మికుంట మార్కెట్ లో సుమారు లక్ష క్వింటాళ్ల పై చిలుకు మక్కలు కొనుగోలు చేశామని, చివరి గింజ వరకూ కాంగ్రెస్ ప్రభుత్వం కొనుగోలు చేశామని ఇది మా ప్రభుత్వ పనితీరు అని అన్నారు.

### కౌశిక్ రెడ్డి ఎమ్మెల్సీగా ఏం పని చేశాడో? ఎన్ని నిధులు తీసుకొచ్చావో? చెప్పే దమ్ము ఉందా.?

కౌశిక్ రెడ్డి ఎమ్మెల్సీగా ఏం పని చేశాడో? ఎన్ని నిధులు తీసుకొచ్చావో? చెప్పే దమ్ము ఉందా?అని ప్రశ్నించారు. కనీసం ఉప ఎన్నికల్లో ఇచ్చిన పనులు, ప్రొసీడింగ్స్ కూడా పూర్తి చేయలేదని ఉప ఎన్నిక తర్వాత 2న్నర సంవత్సరాల్లో వారి ప్రభుత్వమే ఉంది, అయిన వారు ఇక్కడ అభివృద్ధికి నిధులు మంజూరు చేపించలేదని, ఎమ్మెల్సీగా, విప్ గా, ఎమ్మెల్యేగా హుజురాబాద్ అభివృద్ధికి తట్టెడు మట్టి

ఆదుకున్నామని 10 సంవత్సరంలో చేసిన రుణ మాఫీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఒకే సంవత్సరంలో చేశామని అన్నారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో నీళ్లు మాయం, నిధులు మాయం, అప్పుల కుప్పగా చేశారని 2 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో రైతు సంక్షేమం, అభివృద్ధి కాంక్షించినదని అన్నారు.

### ప్రజల్లో ప్రజాబలం బిఆర్ఎస్ కు లేదు.?ఉనికి కోసమే బిఆర్ఎస్.

ఉనికి కాపాడుకోవడం కోసమే మాట్లాడుతున్నారు, తప్ప ప్రజల్లో ప్రజాబలం బిఆర్ఎస్ కి లేదని అన్నారు. రైతులకు ఉచిత కరెంట్ ఇచ్చిందే కాంగ్రెస్ ప్రభుత్వం అని గుర్తు చేశారు. రాజకీయాల కోసమే దళిత సోదరులను వాడు కున్నారని గత ప్రభుత్వం 2 ఏళ్లు అధికారంలో ఉన్నా ఎందుకు పూర్తి స్థాయిలో దళిత బంధు నిధులుఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. కౌశిక్ రెడ్డినీ ప్రజలు తిరస్కరిస్తున్నారని కాంగ్రెస్ పార్టీని ఆదరిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ సుహాసిని, వైస్ చైర్ పర్సన్ అంజలి, కౌన్సిలర్లు, వ్యవసాయ మార్కెట్ చైర్మెన్ లు, డైరెక్టర్లు, వివిధ గ్రామాల సర్పంచులు, దేవాలయ చైర్మెన్ లు, అన్ని మండలాల అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, మహిళా అధ్యకురాల్లు, జిల్లా ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, మైనారిటీ నాయకులు, సేవాదళ్, బ్లాక్ కాంగ్రెస్, అనుబంధసంఘాలు, యువజన కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, సోషల్ మీడియా ఇంచార్జీలు, సీనియర్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు హుజూరాబాద్ కు ఎందుకు ప్రత్యేక ప్యాకేజ్ ఇవ్వలేదు.?

బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు హరీష్ రావు ఆర్థిక మంత్రిగా ఉన్న సమయంలో హుజురాబాద్ కు ఎందుకు ప్రత్యేక ప్యాకేజ్ ఇవ్వలేదని ప్రశ్నించారు ప్రణవ్. కనీసం ఉప ఎన్నికల సమయంలో స్వయంగా హరీష్ రావు ఇచ్చిన ప్రొసీడింగ్స్ వెనక్కి మళ్ళాయనీ, ఆనాడు పదేళ్లు ఉండి చేయలేదు?ఇప్పుడు గెలిపిస్తే చేస్తామని ప్రజలను మభ్యపెట్టే మాటలు మానుకోవాలని హరీష్ రావుకు సూచించారు. కౌశిక్ రెడ్డి మాయలో పడి హరీష్ రావు కూడా అబద్ధాలు మాట్లాడారని, హుజురాబాద్ ప్రజలు చైతన్యవంతులనీ అన్ని గమనిస్తున్నారని అన్నారు.

## మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కలిసిన నాయకులు

### కృతజ్ఞతలు తెలిపిన మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బోయ దేవేందర్, మున్సిపల్ అధ్యక్షుడు కాసర్ల శ్రీనివాస్ రెడ్డి

చౌటుప్పల్, జూన్ 13(ప్రజా ప్రతిభ)



మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ని చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటేశు కలిసి మండల అధ్యక్షుడుగా ఎన్నికైన బోయ దేవేందర్, చౌటుప్పల్ మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎన్నికైన కాసర్ల శ్రీనివాసరెడ్డి హైదరాబాద్లోని నివాసంలో శనివారం కలిశారు. ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి కి పుష్పగుచ్చాలు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ అవకాశం కల్పించిన మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ కంకణ బద్ధులై పని చేయాలని, అన్నారు. నిరంతరం ప్రజలలో ఉండి, పార్టీ అభ్యుదయానికి కృషి చేయాలని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అధ్యక్షులకు సూచన చేశారు.

## మిత్రుడి కుటుంబానికి అండగా 2005 పదవ తరగతి పూర్వ విద్యార్థులు

### రూ.25 వేల ఆర్థిక సహాయం



నడిగూడెం, జూన్ 13 (ప్రజా ప్రతిభ):

ఇరవై సంవత్సరాల క్రితం కలిసి పదవ తరగతి చదువుకున్న స్నేహితుడి కుటుంబానికి అండగా నిలుస్తూ 2005 బ్యాచ్ పూర్వ విద్యార్థులు మానవత్వాన్ని చాటుకున్నారు. మండల పరిధిలోని నడిగూడెం గ్రామానికి చెందిన తమ సహ విద్యార్థి కుంభం సాయిలు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా, ఆయన కుటుంబం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం తెలుసుకున్న పూర్వ విద్యార్థులు స్పందించారు. తమ వంతు సహాయంగా రూ. 25 వేల ఆర్థిక సహాయాన్ని కుటుంబ సభ్యులకు అందజేసి, తామంతా వారికి అండగా ఉంటామని భరోసా కల్పించారు. స్నేహితుడి కుటుంబానికి అవసరమైన సమయంలో తోడుగా నిలవడం తమ బాధ్యతగా భావిస్తున్నట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో 2005 సంవత్సరానికి చెందిన పదవ తరగతి పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు. వారి ఈ సహాయ కార్యక్రమాన్ని గ్రామస్థులు అభినందించారు.

## దశదిన కార్యక్రమానికి హాజరైన మాజీ మంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి

### మాజీ ఎమ్మెల్యే గాదారి కిషోర్ కుమార్



సమస్త నారాయణపురం, జూన్ 13(ప్రజా ప్రతిభ)

నాగర్ మండలం బి ఆర్ ఎస్ నాయకులు పాశం మధుసూదన్ రెడ్డి మాతృమూర్తి పాశం శాంతమ్మ ఇటీవల మరణించడంతో ఫణిగిరి ఆనంద గార్డెన్లో జరిగిన శాంతమ్మ దశదినకర్మ కార్యక్రమానికి హాజరై వారి చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, అనంతరం నాగారం గ్రామంలో సీనియర్ నాయకులు మంగ దొడ్ల హనుమంతు యాదవ్ ఇటీవల మరణించడంతో వారి చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మాజీ మంత్రి సూర్యపేట ఎమ్మెల్యే గుంతకండ్ల జగదీష్ రెడ్డి, తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఖాదర్ కిషోర్ కుమార్, సర్పంచ్ గుంతకండ్ల రామచంద్ర రెడ్డి ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, సన్నిహితులు, తదితరు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యురాలికి ప్రసవం

### ఆరోగ్యంగా తల్లి బిడ్డ....హర్షం వ్యక్తం చేస్తున్న ప్రజలు

పెన్‌పహాడ్, జూన్ 13 (ప్రజా ప్రతిభ):



మండల పరిధిలోని అనాజిపురం ఆయుష్మాన్ ఆరోగ్య మందిరంలో మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్ (ఎం ఎల్ హెచ్ పి)గా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ చిప్పలపల్లి అనూష శనివారం ఉదయం మండల కేంద్రం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో (పిహెచ్సీ) ప్రసవం జరిగి పండంటి మగ బిడ్డకు జన్మనిచ్చినట్లు మండల మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రాజేష్ తెలిపారు. జననం అనంతరం బిడ్డకు వేయాల్సిన తొలి టీకాలు వేసి తల్లిపాలను ప్రారంభించినట్లు పేర్కొన్నారు. తల్లి, బిడ్డ ఇద్దరూ క్షేమంగా ఉన్నారని డాక్టర్ వెల్లడించారు. డాక్టర్ అనూష భర్త డాక్టర్ డి. కార్తీక్ నల్గొండ జిల్లా పాములపాడు పీహెచ్సీ పరిధిలోని ఆగమోత్కూరు సబ్‌సెంటర్‌లో ఏం ఎల్ హెచ్ పి గా విధులు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా పెన్‌పహాడ్, పాములపాడు ఆరోగ్య కేంద్రాల వైద్య సిబ్బంది, సహోద్యోగులు, స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ వారికి శుభాకాంక్షలు తెలిపారు.

# విద్యుత్ షాక్‌తో గేదె మృతి

## 50వేల ఆస్తి నష్టం



**పెన్ పహాడ్ జూన్ 13 (ప్రజా ప్రతిభ):**

ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ కు గురై గేదె మృతి చెంది సుమారు 50వేల ఆస్తి నష్టం జరిగిన సంఘటన మండల పరిధిలోని న్యూ బంజారా హిల్స్ గ్రామపంచాయతీ ఆవాస గ్రామం ఎల్లప్ప కుంట తండాలో శనివారం చోటుచేసుకుంది. బాధితులు, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన గుగులోతు మున్యా తన గేదెను మేత కోసం విడిచిపెట్టగా పక్క గ్రామమైన సీతమ్మ తండా శివారులో శుక్రవారం రాత్రి వీచిన గాలి దుమారానికి వ్యవసాయ మోటార్లకు సరఫరా జరిగే విద్యుత్ లైన్ తెగి మేతకు వెళ్ళిన గేదెకు తగలడం తో అక్కడికక్కడే మృతి చెందిందని, విద్యుత్ అధికారులు, ప్రభుత్వం స్పందించి నష్ట పరిహారం అందజేసి న్యాయం చేయాలని బాధితులు, గ్రామస్తులు కోరుతున్నారు...

# రాబోయే ఐదు రోజులు జిల్లాలో భారీ వర్షాలు

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



**నడిగూడెం, జూన్ 13 (ప్రజా ప్రతిభ):**

రాబోయే ఐదు రోజుల పాటు సూర్యాపేట జిల్లాలో వర్షాలు, పిడుగులు పడే అవకాశాలు ఉన్నాయని, ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ప్రకటనలో తెలిపారు.ముఖ్యంగా జిల్లాల్లో భారీ వర్షాలు, బలమైన ఈదురు గాలులతో కూడిన ఉరుములు, మెరుపులు సంభవించే అవకాశం ఉన్నందున ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు.అంతేకాకుండా గంటకు 40 నుండి 50 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురు గాలులు, ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం పడవచ్చని పొలాల్లో పనిచేసే రైతులు, కూలీలు ఉరుములు వస్తున్నప్పుడు చెట్ల కింద, విద్యుత్ స్తంభాల కింద ఉండొద్దని సూచించారు. శిథిలావస్థ ఇళ్లలో ఉండేవారు అప్రమత్తంగా ఉండాలని వీలైతే పక్కా భవనాలలో ఆశ్రయం పొందాలని తెలిపారు. వర్షం పడే సమయంలో అత్యవసరమైతే తప్ప ప్రయాణాలు చేయవద్దన్నారు.అధికారులందరూ క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉంటూ పరిస్థితిని సమీక్షించాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.

## రాబోయే ఐదు రోజులు భారీ వర్షాలు..

# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్




**సూర్యాపేట జిల్లా ప్రతినిధి, జూన్ 13 (ప్రజా ప్రతిభ):**

రాబోయే ఐదు రోజుల పాటు జిల్లాలో ఉరుములు, మెరుపుల తో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ శనివారం ఒక ప్రకటనలో సూచించారు. జిల్లాలో పలు ప్రాంతాల్లో భారీ వర్షాలతో పాటు గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురు గాలులు వీచే అవకాశం ఉందని, ముఖ్యంగా రైతులు, వ్యవసాయ కూలీలు పొలాలలో పనిచేసే సమయంలో ఉరుములు, మెరుపులు సంభవిస్తే చెట్ల కింద, విద్యుత్ స్తంభాల వద్ద ఆశ్రయం పొందరాదని హెచ్చరించారు. శిథిలావస్థలో ఉన్న ఇళ్లలో నివసిస్తున్న వారు అప్రమత్తంగా ఉండి, సాధ్యమైనంత వరకు పక్కా భవనాల్లో ఆశ్రయం పొందాలని సూచించారు. వర్షాలు కురిసే సమయంలో అత్యవసర పరిస్థితులు మినహా ప్రయాణాలను వాయిదా వేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. అధికారులందరూ క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉంటూ పరిస్థితులను ఎప్పటికప్పుడు సమీక్షించాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆయన ఆదేశాలు జారీ చేశారు.

# అక్రమ ఇసుక ట్రాక్టర్లపై పోలీసుల ఉక్కుపాదం

**విలాసాగర్ గ్రామంలో మూడు ఇసుక ట్రాక్టర్లు పట్టివేత.**

**నిబంధనలకు విరుద్ధంగా ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక తరలింపు.**

**యథేచ్ఛగా ఇసుక అక్రమ రవాణా నమ్మదగిన సమాచారంతో పోలీసులు రంగంలోకి.**

**సిబ్బందిని అభినందించిన పట్టణ సిఐ రామకృష్ణ గౌడ్.**

**హుజురాబాద్ ప్రతినిధి, జూన్ 13, ప్రజా ప్రతిభ:**



జమ్మికుంట మండల పరిధిలో అక్రమ ఇసుక రవాణాదారుల పై పోలీసులు ఉక్కుపాదం మోపారు. శనివారం రోజు జమ్మికుంట మండలం విలాసాగర్ గ్రామంలో నిబంధనలకు విరుద్ధంగా, ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తున్న మూడు ట్రాక్టర్లను పోలీసులు మెరుపు దాడి చేసి పట్టు కున్నారు. వివరాల్లోకి వెళ్తే, విలాసాగర్ పరిసర ప్రాంతాల నుండి యథేచ్ఛగా ఇసుక అక్రమ రవాణా జరుగుతోందన్న నమ్మదగిన సమాచారంతో పోలీసులు రంగంలోకి దిగి గ్రామంలో ముమ్మరంగా తనిఖీలు చేపట్టారు. ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమ ఇసుక తరలింపు ట్రాక్టర్లు సీజ్.ఈ క్రమంలో ఇసుక లోడుతో వెళ్తున్న మూడు ట్రాక్టర్లను పోలీస్ సిబ్బంది అడ్డుకున్నారు. వాటికి సంబంధించిన ఎలాంటి అనుమతి పత్రాలు లేక పోవడంతో మూడు వాహనాలను తక్షణమే స్వాధీనం చేసుకున్నారు.సమాచారం అందుకున్న పోలీస్ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకొని, స్వయంగా ట్రాక్టర్లను నడుపుకుంటూ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ మేరకు వాహనాలను సీజ్ చేసి, అక్రమ రవాణాకు పాల్పడుతున్న వ్యక్తులపై కేసులు నమోదు చేసినట్లు పోలీసులు వెల్లడించారు.అక్రమ ఇసుక ట్రాక్టర్లను పట్టుకున్న పోలీస్ సిబ్బందికి ప్రత్యేక అభినందనలు.అక్రమ ఇసుక ట్రాక్టర్లను పట్టుకున్న పోలీస్ సిబ్బందిని జమ్మికుంట పట్టణ సిఐ రామకృష్ణ గౌడ్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..మండలపరిధిలో ప్రభుత్వ సహజ వనరుల ను అక్రమంగా తరలిస్తేఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. అనుమతులు లేకుండా ఇసుక, ఇతరమైనింగ్ రవాణాకు పాల్పడితే కఠిన చట్టపరమైన చర్యలు తీసుకో వడమే కాకుండా, వాహనాలను సీజ్ చేస్తామని సిఐ రామకృష్ణ గౌడ్ హెచ్చరించారు.

## పెన్షనర్లకు ఈ హెచ్ ఎస్

# నూతన పిఆర్సి అమలు చేయాలి

**రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ, పెన్షనర్లకు ఈ హెచ్ ఎస్ నూతన పిఆర్సి వెంటనే అమలు చేయాలని డిమాండ్.**

**యూనిట్ అధ్యక్షులు భారత ప్రభాకర్ అధ్యక్షతన టాప్ర కార్యాలయంలో సమావేశం.**

**ముఖ్య అతిథులుగా టాప్ర కరీంనగర్ జిల్లా శాఖ అధ్యక్షులు చందుపట్ల జనార్దన్.**

**హుజురాబాద్ ప్రతినిధి, జూన్ 13, ప్రజా ప్రతిభ:**





తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ హుజురాబాద్ యూనిట్ అధ్యక్షులు భారత ప్రభాకర్ అధ్యక్షతన స్థానిక హుజురాబాద్ పట్టణంలోని టా ప్ర కార్యాలయంలో సమావేశము నిర్వహించ నైనది. ఇట్టి సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న టాప్ర కరీంనగర్ జిల్లా శాఖ అధ్యక్షులు చందుపట్ల జనార్ధన్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్ల ఆరోగ్య పథకం సంబంధించి ఎలాంటి విధి విధానాలు లేకుండానే ముందస్తుగా మినహాయింపులు చేపట్టడం ఉద్యోగ పెన్షనర్లను మోసం చేయడం తప్ప మరొకటి కాదన్నారు. అదేవిధంగా డ్రాయింగ్ అండ్ డిస్పర్స్ మెంట్ అధికారులు చేయాల్సిన పనిని సంబంధిత ఎటువంటి ఉత్తర్వులు లేకుండానే సచివాలయంలో నీ ఫైనాన్స్ అధికారులు చేపట్టడం చట్టవిరుద్ధమని ఆవేదన వ్యక్తం చేసినారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఈ హెచ్ ఎస్ అమలుకై విధివిధానాలు జారీ చేసిన తర్వాతనే మినహాయింపులు కొనసాగించాలని ఈ సందర్భంగా రాష్ట్రప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. జేఏసీతో జరిగిన చర్చలలో నెలరోజుల లోపు పిఆర్సి నివేదికను తెప్పించుకొని వెంటనే అమలు చేస్తామని రాష్ట్ర ప్రభుత్వ అధికారులు హామీ ఇచ్చిన ప్పటికీ, ఇప్పటివరకు నివేదిక తెప్పించుకో పోవడము ప్రభుత్వం యొక్క దవన నీతికి నిదర్శనమని పేర్కొన్నారు. వెంటనే నివేదికను తెప్పించుకొని నూతన పిఆర్సిని జూలై, 2023 నుండి కచ్చితంగా అమలు చేయాలని కోరినారు. పెండింగ్ లో ఉన్నటువంటి డిఏలను విడుదల చేస్తూ, పెన్షనర్లకు సంబంధించిన పెండింగ్ బిల్లులు, ఇతర పెండింగ్ బిల్లులన్నింటికీ నిధులను తక్షణమే మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినారు. ఇట్టి సమావేశంలో టాప్ర హుజూరాబాద్ యూనిట్ ప్రధాన కార్యదర్శి చీకట్ల సమ్మయ్య, కోశాధికారి మండల వీరస్వామి, కార్యవర్గ సభ్యులు బొంగోనివెంకటయ్య, తాటిపాముల కనకయ్య, దొంత హరికిషన్, గూడూరి స్వామిరెడ్డి, గాజర్ల బుచ్చిరాజం, శబ్ద ప్రకాష్, నల్ల రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఇండియన్ ఐకాన్ అవార్డు అందుకున్న జూపాక శివమణి

**హుజురాబాద్ మండలం పోతిరెడ్డిపేట గ్రామానికి చెందిన జూపాక శివమణి.**

**శ్రీ విరాట్ విశ్వకర్మ విజ్ఞాన ఆధ్యాత్మిక కళాపరిషత్ సంస్థల వ్యవస్థాపకులు పోలోజు రాజ్ కుమార్.**

**హుజురాబాద్ ప్రతినిధి, జూన్ 13, ప్రజా ప్రతిభ:**



కరీంనగర్ జిల్లా హుజురాబాద్ మండలం పోతిరెడ్డిపేట గ్రామానికి చెందిన జూపాక శివమణికి ఇండియన్ ఐకాన్ అవార్డు తెలుగు వెలుగు సాహితీ వేదిక, తెలుగు ఇండియన్ కల్చరల్ బుక్ ఆఫ్ రికార్డ్స్, శ్రీ విరాట్ విశ్వకర్మ విజ్ఞాన ఆధ్యాత్మిక కళా పరిషత్ సంస్థల వ్యవస్థా పకులు పోలోజు రాజ్ కుమార్ పత్రికా రంగంలో యువ జర్నలిస్టుగా సేవలను గుర్తించి ఇండియన్ ఐకాన్ అవార్డుకు ఎంపిక చేసి వరంగల్ లోని ఎన్ జిఓఎస్ భవన్ లో ముఖ్యఅతిథిలు మాజీ మంత్రి శాసనమండలి సభ్యులు బస్వరాజు సారయ్య, కాకతీయ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ కూడా చైర్మన్ ఇనుగాల వెంకట్రాంరెడ్డి, విశ్వకళా విరాట్ బ్రహ్మశ్రీ డా.వంగాల శాంతికృష్ణ ఆచార్య, బతుకమ్మతల్లి గ్రంథకర్త డా.వనపర్తిపద్మావతి, సినీ నిర్మాత, సినీ నటులు అప్పినపల్లిభాస్కరాచార్యులు, శ్రీ జగత్మహామునీశ్వర స్వామి ఆశ్రమ పీఠాధిపతులు బ్రహ్మశ్రీ శ్రీశ్రీశ్రీ బసవత్తుల రాజమౌళీశ్వరస్వామీ చేతుల మీదుగా జూపాక శివమణి కి శాలువాతో సత్కరించి ఇండియన్ ఐకాన్ అవార్డు అందజేశారు. ఈ కార్యక్రమం లో వివిధ సంస్థల వ్యవస్థాప కులు, సామాజికవేత్తలు, కళాకారులు, కవులు, రచయితలు, తదితరులు పాల్గొన్నారు.

## కొత్తపేటలో ఘనంగా ముగిసిన

# ఉచిత కుంగ్ ఫూ కరాటే శిక్షణా శిబిరం

**బెల్టులు, సర్టిఫికెట్లు ప్రధానం చేసిన ఎస్ఐ ఉదయ్ కుమార్, సర్పంచ్ మహేందర్ రెడ్డి**

**ఎండపల్లి, జూన్ 13(ప్రజా ప్రతిభ):**



గ్రామంలో జేఎంఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గత 35 రోజులుగా నిర్వహించిన ఉచిత కుంగ్ ఫూ కరాటే శిక్షణా శిబిరం శనివారం ఘనంగా ముగిసింది. ఈ శిక్షణను విజయవంతంగా పూర్తి చేసుకున్న దాదాపు 25 మంది విద్యార్థులు తుది బెల్ట్ పోటీలలో పాల్గొని తమ ప్రతిభను చాటారు.పోటీలలో ప్రతిభ కనబరిచి, విజయం సాధించిన విద్యార్థులకు సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఉదయ్ కుమార్, జె ఎం ఆర్ ట్రస్ట్ అధినేత కొత్తపేట సర్పంచ్ మహేందర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై బెల్టులు, సర్టిఫికేట్లు అందజేశారు.ఈ సందర్భంగా సబ్ ఇన్స్పెక్టర్ ఉదయ్ కుమార్ మాట్లాడుతూ... కరాటే అనేది కేవలం ఒక విద్య మాత్రమే కాదని, అది నిరంతర క్రమశిక్షణకు, పెద్దల పట్ల గౌరవాన్ని పెంపొందించుకోవడానికి ముఖ్యంగా ఆత్మరక్షణకు ఎంతగానో ఉపయోగపడుతుందని వివరించారు. విద్యార్థులు ఇలాంటి విద్యలను నేర్చుకోవడం ద్వారా మానసికంగా, శారీరకంగా దృఢంగా తయారవుతారని పేర్కొన్నారు.కుంగ్ ఫూ కరాటే గ్రాండ్ మాస్టర్ రాజమల్లు మాట్లాడుతూ... విద్యార్థులు ఈ 35 రోజుల శిక్షణతోనే ఆగిపోకుండా, ఇక్కడ నేర్చుకున్న అంశాలను నిరంతరం ప్రతిరోజూ సాధన (ప్రాక్టీస్) చేయాలని పిలుపునిచ్చారు. కుంగ్ ఫూ కూడా జీవితంలో ఒక క్రమశిక్షణలో భాగమేనని ఆయన పిల్లలకు వివరించారు. ఈ కార్యక్రమంలో కుంగ్ ఫూ మాస్టర్ రమేష్ కూడా పాల్గొని విద్యార్థులను అభినందించారు.ఈ ముగింపు వేడుకలో గ్రామ ప్రముఖులు శ్రీనివాస్, సంతోష్, రాజేశం, మల్లికార్జున్, లక్ష్మన్, రాజేందర్, మురళితో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామపంచాయతీ పాలక వర్గం, వార్డు సభ్యులు, యువకులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని పిల్లలను ప్రోత్సహించారు. ఉచితంగా ఇంతటి మంచి శిక్షణను అందించిన జె ఎం ఆర్ ట్రస్ట్ ప్రతినిధులకు, సర్పంచ్ మహేందర్ రెడ్డికి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

# చిగురుమామిడిలో ఘనంగా
# టిఆర్ఎస్ పార్టీ జెండా పండుగ...

**పార్టీ లక్ష్యాలను ప్రతి గడపకు తీసుకువెళ్లాలని పిలుపు..**

**ప్రతి కుటుంబానికి రక్షణగా నిల్వాలన్నదే టిఆర్ఎస్ లక్ష్యం..**

**టిఆర్ఎస్ పార్టీ జిల్లా బాధ్యులు గుంజపడుగు**

**హరిప్రసాద్,నియోజకవర్గ ఇన్చార్జ్ పూరెల్ల శ్రావణ్ కుమార్ గౌడ్**

చిగురుమామిడి, జూన్ 13 ప్రజా ప్రతిభ




తెలంగాణ రక్షణ సేన పార్టీ లక్ష్యాలను,పార్టీ మేనిఫెస్టోను ప్రతి గడపగడపకు తీసుకువెళ్లడమే లక్ష్యంగా ప్రతీ కార్యకర్త పనిచేయాలని టిఆర్ఎస్ పార్టీ కరీంనగర్ జిల్లా బాధ్యులు గుంజపడుగు హరిప్రసాద్,హుస్నాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి పూరేళ్ల శ్రావణ్ కుమార్ లు పిలుపునిచ్చారు. కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల కేంద్రంలో తెలంగాణ రక్షణ సేన పార్టీ హుస్నాబాద్ నియోజక వర్గ ఇంచార్జి పూరెళ్ళ శ్రవణ్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో రెండు మండలాల్లో జండా పండుగలను శనివారం పెద్ద ఎత్తున నిర్వహించారు.చిగురుమామిడి,సైదాపూర్ మండలాల్లో జెండా పండుగను పార్టీ కార్యకర్తలు, నాయకులు,అభిమానుల మధ్య కోలాహలంగా జరిగాయి.ఈ సందర్భంగా జిల్లా బాధ్యులు గుంజపడుగు హరిప్రసాద్,జిల్లా అబ్జర్వర్ ఏనుగు మల్లారెడ్డిలు మాట్లాడుతూ పంచ జన్యాలను ప్రతీ గడపకు తీసుకెళ్లడమే లక్ష్యంగా పని చేస్తున్నామని చెప్పారు.ఉచిత విద్య,ఉచిత వైద్యం, రైతు సంక్షేమం,ఉపాధి, సామాజిక న్యాయం అన్ని సూటిగా ఒక కుటుంబానికి ఉపయోగ పడేవి కల్వకుంట్ల కవిత మానిఫెస్టో గా రూపొందించారు ప్రజలకు వివరించారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు చిట్టెల సతీష్,కార్యకర్తలు,నాయకులు,అభిమానులు,మండుటెండను సైతం లెక్కచేయకుండా వచ్చి విజయవంతం చేశారు.

# జ్ఞానపీఠ సినారెకు ఘన నివాళి



వేములవాడ, ప్రతినిధి జూన్ 13 (ప్రజా ప్రతిభ):

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ మండలంలోని హన్మాజీ పేట గ్రామం నందు కవిత కర్పూర క్షేత్రంలో డాక్టర్ సి నారాయణరెడ్డి గారి 9వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ముందుగా వారి చిత్రపటానికి పుష్పాంజలి సమర్పించి ఘన నివాళి అర్పించడమైనది. అనంతరం వేములవాడ నృత్య కళానికేతన్ సేవ సంస్థ రాజన్న సిరిసిల్ల జిల్లా సాంస్కృతిక కళ సంస్థల సమైక్య రాజన్న సిరిసిల్ల జిల్లా ఉద్యమ కళాకారుల విభాగం వివిధ కళా సంస్థలతో పాటు తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం కళాకారుల విభాగం ప్రతినిధుల పక్షాన పాల్గొనడం జరిగింది. కళాకారుల విభాగం రాష్ట్ర కన్వీనర్ గాయకులు కళాతపస్వి ఎల్ల పోసెట్టి మాట్లాడుతూ.. జ్ఞానపీఠ పురస్కార గ్రహీత పద్మభూషణ్ మాజీ రాజ్యసభ సభ్యులు డాక్టర్ సి.నారాయణరెడ్డి రాసిన సినీ జానపద గీతాలను కళాకారులు ఆలపించడం జరిగింది. డాక్టర్ సి నారాయణరెడ్డి గారు రాజ్యసభ నిధుల నుండి కళాకారులకు కళామందిరంతోపాటు సినారే సాహితీ సదనములు కూడా నిర్మించిన ఘనత వారికే దక్కిందని గుర్తు చేశారు. వేములవాడ పట్టణ అభివృద్ధిలో భాగంగా సినారే కళామందిరమును పునర్నిర్మానం చేయుట కొరకు వేములవాడ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రత్యేక కృషి చేయగలరని కళాకారుల పక్షాన విజ్ఞప్తి చేస్తున్నాము.

### మురళీధర్ దేశ్ పాండే గారికి నివాళులు అర్పించిన కళాకారులు

తెలంగాణ ఉద్యమకారులు తెలంగాణ జానపద సకల కలల పరిరక్షణ సమితి అధ్యక్షులు మురళి దేశ్ పాండే గారికి వేములవాడ పట్టణంలోని సినారే కళామందిరం నందు పాండే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి, రెండు నిమిషాలు మౌనం పాటించడమైనది. ఈ కార్యక్రమంలో కళాకారుల విభాగం రాష్ట్ర కన్వీనర్ కళాతపస్వి ఎల్ల పోశెట్టి, సీనియర్ పాత్రికేయులు తీగల మల్లికార్జున్, జిల్లా కళాకారుల విభాగం ప్రధాన కార్యదర్శి మానువాడ లక్ష్మీనారాయణ, జిల్లా ఉపాధ్యక్షులు కనపర్తి హనుమాన్లు, బోప్ప దేవయ్య, కళాకారులు గొర్రె శంకర్, మామిళ్ళ సత్తయ్య తదితర కళాకారులు పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ పార్టీ డిజిటల్
# సభ్యత్వ నమోదు సమావేశం: కేటీఆర్

**రాబోయే రోజుల్లో అనుసరించాల్సిన వ్యూహాత్మక అడుగులు, పార్టీ డిజిటల్ సభ్యత్వ నమోదుపై కార్యకర్తలకు దిశా నిర్దేశం చేసిన కేటీఆర్.**

**కెటిఆర్ కు గులాబీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు.**

**ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ..**

పార్టీ సభ్యత్వ నమోదు ఎస్ఐఆర్ పై పార్టీ శ్రేణులకు కేటీఆర్ దిశా నిర్దేశం చేశారు. వేములవాడ నియోజకవర్గంలో 262 బూతులు ఉన్నాయని ప్రజా సమస్యలపై కొట్లాడుతూ ఉందామని, అడుగడుగుణ ప్రభుత్వ వైఫల్యాలను నిలదీస్తూనే ఉంటామని సూచించారు. రాష్ట్రంలో చివరిసారిగా 2026లో ఎస్ ఐ ఆర్ ప్రక్రియ జూన్ 25 నుంచి జూలై 24 వరకు ఇంటింటి వెరిఫికేషన్ గడపగడపకు సభ్యత్వ నమోదు చేరేలా కార్యకర్తలు చూడాలని అన్నారు. 31 నుండి ఆగస్టు 30 వరకు అభ్యంతరాలు స్వీకరణ ఉంటుందని, అక్టోబర్ 1న తుది ఓటర్ జాబితా ప్రచురణ జరుగుతుందని అన్నారు. బిజెపి, కాంగ్రెస్ ఎస్సై ఆర్ ను దుర్వినియోగం చేస్తాయని ఓటరు జాబితా వడపోత కార్యక్రమం పట్ల శ్రేణులు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. అధికారులు వచ్చినప్పుడు అందరూ అందుబాటులో ఉండి ఏ ఒక్క అర్హుడి ఓటు కూడా పోకుండా చూసుకోవాలని దొంగోట్లతో గెలవాలని కుట్రలు చేస్తారని పార్టీ శ్రేణులు జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. రెండు ప్రాంతీయ పార్టీలు విజయవంతంగా నిలబడ్డాయని టిడిపి, బిఆర్ఎస్ మాత్రమే మిగిలాయని, కష్టపడి తెలంగాణ తెచ్చింది కేసీఆర్ అని పేర్కొన్నారు. ఇప్పుడు కొందరు ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని విమర్శించారు. మీడియా కులం బలం లేకుండా ప్రత్యేక రాష్ట్రం కోసం పోరాడిన వ్యక్తి అని, బలమైన రెండు జాతీయ పార్టీలను ధైర్యంగా ఎదిరించిన వ్యక్తి కెసిఆర్ అని కొనియాడారు. తెలంగాణ రాష్ట్రం వస్తుందని నమ్మకం అప్పట్లో ఎవ్వరికి లేదని, ప్రతికూల పరిస్థితులు అన్నీ ఎదుర్కొని రాష్ట్రం సాధించారని తెలియజేశారు. ఉద్యమానికి వ్యతిరేకంగా తుపాకీ ఎక్కుపెట్టిన వ్యక్తి సీఎం రేవంత్ రెడ్డి అని, ఇప్పుడు రేవంత్ రెడ్డి తెలంగాణ ఆయనే సాధించినట్లు మాట్లాడుతున్నారని, కష్టపడి సాధించకుండా తెలంగాణ ఇవ్వాలా ముష్కరుల పాలయిందని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ పాలనలో అన్ని వర్గాలు ఇబ్బందుల్లో ఉన్నాయని దొడ్డువడ్లకు బోనస్ అని చెప్పి, సన్న వడ్లకు అని మాట మార్చారని విమర్శించారు. ఇప్పుడు సన్న వడ్లకు కూడా బోనస్ ఇవ్వడం లేదని, రైతుబంధు పథకాన్ని బందు చేశారని మండిపడ్డారు. రైతుబంధు పథకాన్ని బందు చేసి కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ బంద్ నడుపుతున్నారని, కేసీఆర్ పాలన బాగుండేదని ప్రజలు అనుకుంటున్నారని అన్నారు. అభయహస్తం పేరుతో కాంగ్రెస్ ఇచ్చిన మేనిఫెస్టో అతిపెద్ద మోసమని, 420 హామీలు ఇచ్చి ప్రజలందరినీ మోసం చేసి గద్దెనెక్కాడని కెటిఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రాబోయే ఎన్నికల్లో గులాబీ జెండాను ఎవరు అడ్డుకోలేరు అని అన్నారు .మరో రెండేళ్లలో మళ్లీ గులాబీ జెండా ఎగరడం ఖాయం అని తెలిపారు. ఈనెల 25 తర్వాత నేను వేములవాడ నియోజకవర్గం లోని ప్రతి మండలాన్ని సందర్శిస్తానని తెలిపారు. కెసిఆర్ 15 లక్షల పెళ్లిళ్లు, మెడికల్ కాలేజీలు, గురుకులాలు, కాలేశ్వరం వంటి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. మరి రేవంత్ రెడ్డి తెలంగాణకు ఏం చేశారని ప్రశ్నించారు. రాష్ట్రాన్ని భారీ అప్పుల్లోకి నెట్టారని మండిపడ్డారు .కాంగ్రెస్ ప్రభుత్వం తొలి అంకం పూర్తిగా విఫలమైందని, వారి రెండో భాగంపై కూడా ప్రజలకు నమ్మకం లేదు అని అన్నారు. హిట్లర్ తనకు స్ఫూర్తి అని చెప్పుకున్న రేవంత్ రెడ్డి నుండి ప్రజలు ఇంకేం ఆశించలేదు అని తెలిపారు.

పెరిగిన జనాభాకు అనుగుణంగా ప్రతి 10 ఏళ్లకు ఒకసారి జనగణ జరగాలని తెలిపారు. అమ్మ విలువ అన్నం విలువ అవి లేనప్పుడు తెలుస్తాయని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ జనరల్ సెక్రెటరీ టి. జీవన్ రెడ్డి వేములవాడ నియోజకవర్గం ఇన్చార్జి చల్మెడ లక్ష్మి నరసింహా రావు, బి ఆర్ ఎస్ నాయకురాలు తుల ఉమా మరియు ఇతర బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.






# కాకతీయ పురుషుల పొదుపు
# సంఘం 7వ వార్షిక మహా సభ



హుజురాబాద్ ప్రతినిధి, జూన్ 13, ప్రజా ప్రతిభ:

హుజురాబాద్ లో కాకతీయ పురుషుల పొదుపు సమితి ఆధ్వర్యంలో 7వ వార్షిక మహా సభ. సభకు హాజరైన మాధవ పురుషుల పొదుపు సంఘం, ఇట్టి మహాసభకు సిడిఫ్ ప్రతినిధులు, అలాగే సమితి అధ్యక్షులు గోపు అజయ్ కుమార్, మాధవ పురుషుల పొదుపు సంఘం సభ్యులు, ముప్పు రాజు, సుంకరిచందర్, కొలిపాక కార్తిక్, కె.భరత్, ఎమ్.ప్రవీణ్, కె.వెంకటేష్, ఎస్.శ్రవణ్, కె.జగన్, ఆర్ శ్రీనివాస్, ఈ.రాజేంద్రప్రసాద్ ఈ కార్యక్రమానికి హాజరు అవ్వడం జరిగినది.

# శివాజీ రైతు యువజన సంఘం
# ఆధ్వర్యంలో విద్యార్థులకు సన్మానం




రాయికల్, జూన్ 13 (ప్రజా ప్రతిభ)

రాయికల్ పట్టణములోని శివాజీ రైతు యువజన సంఘం ఆధ్వర్యంలో పదో తరగతి, ఇంటర్, ఎంసెట్ పాలిటెక్నిక్ వంటి పోటీ పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన పలువురు విద్యార్థులకు నగదు పారితోషికంతో పాటు శనివారం ఘనంగా సన్మానించారు. ఉన్నత చదువులు చదివి రాణించి పలువురికి స్ఫూర్తి నింపాలని కోరారు. ఈ కార్యక్రమంలో శివాజీ రైతు యువజన సంఘం అధ్యక్షుడు కుంబాల శ్రీనివాస్ రెడ్డి, కోశాధికారి కడపటి రాజేందర్, జిల్లాల గంగారెడ్డి, దమ్మ గంగారెడ్డి, రాజేందర్, రాజారెడ్డి మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు

# ఈదురుగాలులకు విరిగిపడిన తాటిచెట్టు




రాయికల్, జూన్ 13 (ప్రజా ప్రతిభ)

రాయికల్ పట్టణంలో శనివారం సాయంత్రం ఈదురుగాలులతో కూడిన వర్షం బీభత్సం సృష్టించింది. పట్టణంలోని రామాజీపేట వెళ్లే దారిలో ఉన్న గౌడ సంఘం భవనం వెనుక భాగంలో..గాలివాన ధాటికి ఒక తాటిచెట్టు అకస్మాత్తుగా విరిగి పక్కనే ఉన్న విద్యుత్ తీగలపై పడింది. దీంతో విద్యుత్ వైర్ లు తెగిపోయాయి.సమాచారం అందుకున్న విద్యుత్, మున్సిపల్ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని, తాటిచెట్టును తొలగించి, విద్యుత్ పునరుద్ధరణ పనులను చేపట్టారు.

# కేంద్ర మంత్రి బండి సంజయ్ నిధుల మంజూరు

## పట్టణ అధ్యక్షులు రాపల్లి శ్రీధర్ ప్రారంభించారు.



వేములవాడ, ప్రతినిధి జూన్ 13 (ప్రజా ప్రతిభ):

రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ మున్సిపాలిటీ పరిధిలోని తిప్పాపురంలో బోరుబావి పూజ కార్యక్రమం కేంద్ర మంత్రి బండి సంజయ్ గారి ఎంపీ నిధుల నుండి మంజూరు చేయబడిన, బోరు బావికి బిజెపి పట్టణ అధ్యక్షులు రాపెల్లి శ్రీధర్, కౌన్సిలర్ మైలారం శ్రీనివాస్ కొబ్బరికాయలు కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేములవాడలోని నీటి ఎద్దడిని ఎంపీ గారి దృష్టికి తీసుకుపోయిన వెంటనే పట్టణంలోని ఎనిమిది బోర్లు వేయించడానికి ఆదేశాలు జారీ చేసి వెంటనే బోర్ బండి పంపించడం జరిగిందని అన్నారు. ఈ వారం రోజుల్లో 8 బోర్లకు మోటర్లు కూడా బిగించి ప్రజలకు నీటి సౌకర్యం అందుబాటు లోకి తీసుకువస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి వివేక్ రెడ్డి, నేరెళ్ల సాయి, జగన్నాథం, శ్రీనివాస్, కిరణ్, మోక్షిత్, శివ సాయి, మల్లేశం, 7వ మరియు 8వ వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## మనబడి.. మన బాధ్యత: లింగంపేట



**వేములవాడ, ప్రతినిధి జూన్ 13 (ప్రజా ప్రతిభ):**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ నియోజకవర్గం..కేంద్రంలో నరేంద్ర మోడీ గారి ప్రభుత్వం 12 సంవత్సరాలు పూర్తి చేసుకున్న శుభ సందర్భంగా కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు కేంద్ర హోంశాఖ సహాయ మాత్యులు బండి సంజయ్ కుమార్ గారి పిలుపుమేరకు, బిజెపి రాష్ట్ర నాయకులు అల్లాడి రమేష్ మాట్లాడుతూ.. వేములవాడ నియోజకవర్గం చందుర్తి మండలంలోని లింగంపేట గ్రామంలో "స్వచ్ఛ పాఠశాల" కార్యక్రమంలో భాగంగా పాఠశాల ఆవరణలో మరియు తరగతి గదులను ఊడ్చి, కడిగి ,శుభ్రంగా చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బోయిన్‌పేటలో నూతన రోడ్డు పనులు ప్రారంభించిన కౌన్సిలర్ శ్రీలత

### కల్లు మండుగ నుంచి నాగులమ్మ గుడి వరకు నిర్మాణ పనులు

### మంత్రి శ్రీధర్ బాబుకు కృతజ్ఞతలు తెలిపిన స్థానికులు



**మంథని ప్రతినిధి, జూన్ 13 (ప్రజా ప్రతిభ ):**

మంథని పురపాలక పరిధిలోని బోయిన్‌పేట కల్లు మండుగ నుంచి నాగులమ్మ గుడి వరకు నూతన రోడ్డు నిర్మాణ పనులను శనివారం కౌన్సిలర్ శ్రీలత క్రాంతి లాంఛనంగా ప్రారంభించారు. ఈ రోడ్డు మంజూరు కావడానికి ఎంతో సహకరించిన రాష్ట్ర సమాచార సాంకేతిక, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు ఆమె ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే పురపాలక సంఘం అధ్యక్షుడు వొద్నాల శ్రీనివాస్, చైర్మన్ సహేందర్ రెడ్డి, పురపాలక కమిషనర్ మనోహర్‌లకు బోయిన్‌పేట ప్రజల తరఫున ఆమె ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## ఉప సర్పంచ్‌లకు చెక్‌పవర్ రద్దు ఆలోచన ఉపసంహరించుకోవాలి

### -ఉపసర్పంచ్ గుంజ వీరస్వామి.

**బయ్యారం,ప్రజా ప్రతిభ,జూన్ 13.**



ఉపసర్పంచ్‌ల చెక్‌పవర్ రద్దు చేయాలనే రాష్ట్ర ప్రభుత్వం ఆలోచన చేస్తున్నదని జగ్గుతండ ఉపసర్పంచ్ గుంజ వీరస్వామి ఆరోపించారు. శుక్రవారం మండల కేంద్రంలో వీరస్వామి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఉపసర్పంచ్‌ల చెక్ పవర్‌ను రద్దు చేయాలని చూస్తున్నదని,వెంటనే ఆ ఆలోచనను విరమించుకోవాలని కోరారు.లేనిపక్షంలో మండల ఉపసర్పంచ్ ల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చెపడతామని పేర్కొన్నారు.అదేవిధంగా ఉపసర్పంచ్ ల సంఘం ఆధ్వర్యంలో భారీ ధర్నా కార్యక్రమం ఇందిరాపార్క్ వద్ద నిర్వహిస్తామని,ప్రభుత్వం దిగివచ్చే వరకూ ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు.

## రమేష్ కుటుంబాన్ని పరామర్శించిన సర్పంచ్ కట్కూరి రాధిక శ్రీనివాస్

**జయశంకర్ జిల్లా బ్యూరో జూన్ 13(ప్రజా ప్రతిభ న్యూస్)**

గణపురం మండల కేంద్రానికి చెందిన రావుల రమేష్ గౌడ్ శనివారం ఉదయం గుండెపోటుతో మృతి చెందగా ఆయన కుటుంబ సభ్యులను గణపురం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ కట్కూరి రాధిక శ్రీనివాస్ పరామర్శించారు. రమేష్ మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. వారి కుటుంబానికి అన్ని విధాల అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట మాజీ ఎంపీపీ వడ్లకొండ నారాయణ గౌడ్, గణపురం మండల కాంగ్రెస్ అధికార ప్రతినిధి మామిండ్ల మల్లికార్జున్ గౌడ్, ఉపసర్పంచ్ ఓరుగంటి కృష్ణ గౌడ్, వార్డు సభ్యులు తిక్క రాధాకృష్ణ తదితరులున్నారు.



# భక్తిశ్రద్ధలతో శని దేవునికి ప్రత్యేక పూజలు

### అభయాంజనేయ స్వామి గుడిలో నవగ్రహాలకు ప్రదక్షిణలు

### దోష నివారణకై బ్రాహ్మణులకు దానధర్మాలు

**మంథని ప్రతినిధి, జూన్ 13 (ప్రజా ప్రతిభ ):**

శని త్రయోదశి పర్వదినాన్ని పురస్కరించుకొని శనివారం తమ్మిచెరువు కట్ట వీధిలోని శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కష్టాలు తొలగిపోవాలని కోరుకుంటూ నవగ్రహాలకు భక్తిశ్రద్ధలతో ప్రదక్షిణలు చేశారు. జీవితంలో ఎదురయ్యే ఇబ్బందులను దాటడానికి శని దేవుని దయ ఎల్లప్పుడూ ఉండాలని భక్తులు నమ్ముతారు. ఇందులో భాగంగా శనివారం వచ్చిన త్రయోదశిని చాలా పవిత్రమైన రోజుగా భావిస్తారు. శని దోషాలు ఉన్నవారు గుడికి చేరుకొని బ్రాహ్మణులకు దానధర్మాలు చేసుకున్నారు. ఆలయ పూజారి మారుపాక చంద్రశేఖర్ ఆధ్వర్యంలో పెండెల సురేష్, తల్లం శ్రీనివాస్ భక్తుల చేత ఈ పూజలు చేయించారు.



# ప్రమాదకరంగా మారిన బండారుపల్లి సీసీ రోడ్డు






**చిగురుమామిడి, జూన్ 12: ప్రజా ప్రతిభ**

కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలంలోని రేకొండ గ్రామ పరిధిలో బండారుపల్లి దారిలో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్డు ప్రజలకు వరం కాకుండా శాపంగా మారింది. కాంట్రాక్టర్ నిర్లక్ష్యం, అధికారుల పర్యవేక్షణ లోపంతో రోడ్డు ప్రమాదాలకు నిలయంగా మారడంతో స్థానికులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**కాంట్రాక్టర్ నిర్వాకం:**

రేకొండ నుంచి బండారుపల్లికి వెళ్లే దారిలో సీసీ రోడ్డు నిర్మించారు. అయితే రోడ్డు వేసిన కాంట్రాక్టర్ రహదారికి ఇరువైపులా మట్టి పోయకుండా అసంపూర్తిగా వదిలేశాడు. దీంతో రోడ్డుకు, పక్కన ఉన్న భూమికి మధ్య దాదాపు 2 అడుగుల వరకు ఎత్తు తేడా ఏర్పడింది. పైగా దారి పొడవునా ప్రమాదకరమైన మూలమలుపులు ఉండటం వాహనదారులను మరింత భయభ్రాంతులకు గురిచేస్తోంది.

**భయం గుప్పిట్లో వాహనదారులు:**

న్నపాటి ఏమరుపాటు జరిగినా వాహనం నేరుగా లోయలో పడిపోయే పరిస్థితిరాత్రి వేళల్లో అయితే రోడ్డు ఎక్కడ ఉందో కూడా తెలియడం లేదు. నిత్యం ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని ప్రయాణం చేస్తున్నాంఅని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**అధికారులు స్పందించాలి:**

స్థానిక అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా ఫలితం లేకపోవడంతో, ఈ సమస్యపై సంబంధిత అధికారులు వెంటనే స్పందించాలని గ్రామస్తులు కోరుతున్నారు. "లక్షలు ఖర్చు చేసి రోడ్డు వేసి, చివర్లో చిన్న పని చేయకపోవడం వల్ల ప్రజల ప్రాణాలకే ముప్పు వాటిల్లుతోంది. అధికారులు స్వయంగా పట్టించుకొని కాంట్రాక్టర్‌తో ఇరువైపులా మట్టి పోయించి, అవసరమైన చోట్ల రక్షణ గోడలు ఏర్పాటు చేయించాలి. ప్రమాదం జరిగాక పరిహారం ఇచ్చే బదులు, ముందే నివారణ చర్యలు చేపట్టాలిఅని బండారుపల్లి గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# పురపాలక కార్మికుల ఉద్యోగాలను తక్షణమే క్రమబద్ధీకరించాలి

### కనీస వేతనం 26 వేల రూపాయలు అమలు చేయాలి

### మంథని పురపాలక కార్యాలయంలో కార్మికుల సర్వసభ్య సమావేశం

**మంథని ప్రతినిధి, జూన్ 13 (ప్రజా ప్రతిభ):**

మంథని పురపాలక కార్యాలయ ఆవరణలో శనివారం పురపాలక కార్మికుల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎర్రవెల్లి ముత్యంరావు, జిల్లా కమిటీ సభ్యుడు బూడిద గణేష్ హాజరై మాట్లాడారు. ఎన్నో ఏళ్లుగా పురపాలక కార్మికులు చాలీచాలని జీతాలతో పనులు చేస్తున్నారని, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళిక ప్రకారం వారందరి ఉద్యోగాలను వెంటనే క్రమబద్ధీకరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమాన పనికి సమాన వేతనం కింద కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని కోరారు. అలాగే కేంద్ర ప్రభుత్వం అడ్డు అదుపు లేకుండా వంట గ్యాసు, పెట్రోలు, డీజిలుతో పాటు నిత్యావసర సరుకుల ధరలు పెంచడంతో సామాన్య కార్మిక కుటుంబాలపై తీవ్రమైన భారం పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నెలలో జరిగే దశలవారీ ఉద్యమాలలో కార్మికులంతా పెద్ద ఎత్తున పాలుపంచుకొని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం నాయకులు మల్లేష్, చందు, గట్టయ్య, రాజేష్, పోచమ్మ, సుక్కమ్మ, భాగ్య తదితరులు పాల్గొన్నారు.



# సమాజ హితం కోసం ఇద్దరి శరీర దానం

### మేడగోని వెంకటేష్ గౌడ్, బోడకుంటి జ్యోతిల మహోన్నత నిర్ణయం

### సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పత్రాలపై సంతకాలు

**మంథని ప్రతినిధి, జూన్ 13 (ప్రజా ప్రతిభ):**



మరణం తర్వాత కూడా మరో నలుగురి ప్రాణాలను నిలబెట్టేందుకు, వైద్య విద్యార్థుల పరిశోధనలకు ఉపయోగపడేలా మంథనిలో ఇద్దరు తమ శరీరాలను దానం చేసేందుకు ముందుకు వచ్చారు. సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ మంథని అధ్యక్షులు మేడగోని వెంకటేష్ గౌడ్ తన జన్మదినాన్ని పురస్కరించుకుని మరణానంతర శరీర దాన పత్రాలపై సంతకం చేశారు. ఆయనతో పాటు సమాజ సేవలో భాగస్వామ్యం కావాలనే ఉద్దేశంతో బోడకుంటి జ్యోతి కూడా తన మరణానంతర శరీర దాన పత్రాలపై సంతకం చేసి ఉదారతను చాటుకున్నారు. జన్మదిన వేడుకలను కేవలం సంబరాలకే పరిమితం చేయకుండా సమాజానికి ఉపయోగపడేలా నిర్ణయం తీసుకోవడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సదాశయ ఫౌండేషన్ అధ్యక్షులు వెల్ది ఆనంతరాములు మాట్లాడుతూ, అవయవ దానం, శరీర దానం పట్ల ప్రజల్లో అవగాహన పెరగాల్సిన అవసరం ఉందన్నారు. మట్టిలో కలిసిపోయే దేహాన్ని వైద్య పరిశోధనల కోసం దానం చేయడం ద్వారా సమాజానికి ఎంతో మేలు జరుగుతుందని తెలిపారు. సదాశయ ఫౌండేషన్ పెద్దపల్లి మహిళా అధ్యక్షురాలు వెల్ది కవిత మాట్లాడుతూ, మహిళలు కూడా ఇలాంటి సామాజిక కార్యక్రమాల్లో ముందుకు రావడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కమాన్‌పూర్ అధ్యక్షులు సాన రామకృష్ణ రెడ్డి, విజన్ కేర్ వ్యవస్థాపక అధ్యక్షులు పూదరి దత్తాగౌడ్, అధ్యక్షులు బుద్దార్తి సతీష్ కుమార్, వయోవృద్ధుల సంక్షేమ సంఘం అధ్యక్షులు మేడగోని రాజమౌళి గౌడ్, కార్యదర్శి నల్లవల్లి శంకర్, శరీర దాతలు పాల్గొన్నారు. దాతలను ప్రతినిధులు ప్రత్యేకంగా అభినందించి సత్కరించారు.

# కొండాపూర్ గ్రామపంచాయతీలో కార్యదర్శులకు ఘన సన్మానం

**జయశంకర్ జిల్లా బ్యూరో జూన్ 13(ప్రజా ప్రతిభ న్యూస్)**

గణపురం మండలంలోని కొండాపూర్ గ్రామపంచాయతీ కార్యదర్శి సాయిని రమేష్ కుమార్ ఉద్యోగ బదిలీని పురస్కరించుకొని గ్రామ సర్పంచ్ మద్దెల విజయ అశోక్ అధ్యక్షతన ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా ఆయన గ్రామానికి అందించిన సేవలను గ్రామస్థులు కొనియాడారు.అదేవిధంగా నూతన గ్రామపంచాయతీ కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించిన జయ్యారం నరేష్ కు ఘన స్వాగతం పలికి పూల మాలలు శాలువాలతో సన్మానించి ఘన స్వాగతం పలికారు. గ్రామ అభివృద్ధికి కృషి చేయాలని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ తరిగొప్పుల రాజు, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు మామిడి సారయ్య, మారినేని ఉపేందర్ రావు, మత్స్య శాఖ అధ్యక్షులు చాడ కృష్ణస్వామి ముదిరాజ్, మామిడి బాలకృష్ణ, మామిడి చిరంజీవి, మాజీ సర్పంచ్ మామిడి రవి, మాజీ ఉప సర్పంచ్ కొత్తపల్లి కుమారస్వామి, మహిళా సంఘాల సభ్యులు, హెల్త్ సెంటర్ సిబ్బంది, అంగన్‌వాడీ సిబ్బంది, కారోబార్ మామిడి ప్రశాంత్, గ్రామపంచాయతీ సిబ్బంది మామిడి రవి, సామంతుల కొమరయ్య తదితరులు, యువజన సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.



# ఏజెన్సీ గ్రామాల్లో యూరియా యాప్ వినియోగంపై అవగాహన

## -జిల్లా వ్యవసాయ అధికారి విజయ చంద్ర





బయ్యారం,ప్రజా ప్రతిభ,జూన్ 13.

మహబూబాబాద్ జిల్లా వ్యవసాయ అధికారి ఎస్.విజయ చంద్ర,మండల వ్యవసాయ అధికారి కే.రాజుతో కలిసి బయ్యారం మండలంలోని కొత్తపేట నుండి మిర్యాలపెంట వరకు ఏజెన్సీ గ్రామాలను సందర్శించి,రైతులతో ప్రత్యక్షంగా సమావేశమయ్యారు.ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో యూరియా యాప్ పనితీరును పరిశీలించి,రైతులకు యాప్ ద్వారా యూరియా బుకింగ్ విధానం,దాని ప్రయోజనాలు,పారదర్శకత గురించి రైతులకు వివరించారు.అల్లిగూడెం,పందిపంపుల గ్రామాలలో రైతులతో ప్రత్యేక సమావేశాలు నిర్వహించి యూరియా యాప్ వినియోగంపై విస్తృత అవగాహన కల్పించారు.యాప్ ద్వారా రైతులు సులభంగా యూరియా బుకింగ్ చేసుకోవచ్చని,ఎరువుల పంపిణీ మరింత సమర్థవంతంగా జరుగుతుందని వివరించారు.అనంతరం అల్లిగూడెం గ్రామ సర్పంచ్ చింత ప్రసాద్ తో సమావేశమై గ్రామంలోని వ్యవసాయ పరిస్థితులను తెలుసుకున్నారు.పంటల వైవిధ్యీకరణలో భాగంగా రానున్న వానాకాలంలో మొక్కజొన్న సాగు నుండి ఆయిల్ పామ్ సాగుకు మారేందుకు ముందుకు వచ్చిన రైతులు అవిరె నారాయణ, మురళీకృష్ణ తదితరులను జిల్లా వ్యవసాయ అధికారి ప్రత్యేకంగా అభినందించారు.ఇతర రైతులు కూడా అధిక ఆదాయం వచ్చే ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించాలని సూచించారు.ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి పంట అవశేషాల దహనం వల్ల నేల సారం తగ్గిపోవడం, పర్యావరణ కాలుష్యం పెరగడం, భూసార జీవులు నశించడం వంటి దుష్పరిణామాలను రైతులకు వివరించారు.అదేవిధంగా పంటల వైవిధ్యీకరణ అవసరాన్ని నొక్కి చెబుతూ,నకిలీ విత్తనాల పట్ల అప్రమత్తంగా ఉండాలని,లైసెన్స్ పొందిన విత్తన విక్రయ కేంద్రాల నుంచే విత్తనాలను కొనుగోలు చేయాలని సూచించారు.యూరియా ఎరువుల అధిక వినియోగాన్ని తగ్గించి, సమీకృత పోషక నిర్వహణ పద్ధతులను అవలంబించాలని, నేల పరీక్షల ఆధారంగా ఎరువులను వినియోగించడం ద్వారా ఖర్చులు తగ్గి దిగుబడులు పెరుగుతాయని రైతులకు వివరించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు,ప్రజాప్రతినిధులు,రైతులు పాల్గొన్నారు.

# జర్నలిస్టు సతీష్ కుమార్‌కు పితృవియోగం

## పరామర్శించిన పలువురు జర్నలిస్టులు , ప్రముఖులు





జయశంకర్ జిల్లా బ్యూరో జూన్ 13(ప్రజా ప్రతిభ న్యూస్)

జిల్లా సీనియర్ జర్నలిస్ట్, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు, నవతెలంగాణ స్టాఫ్ రిపోర్టర్ ఎర్రం సతీష్ కుమార్ కు పితృవియోగం జరిగింది. తన తండ్రి ఎర్రం సమ్మయ్య వడదెబ్బ తగలడంతో శుక్రవారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని 100 పడకల ఆసుపత్రికి తీసుకెళ్లారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శనివారం ఉదయం మృతి చెందారు. కాగా భూపాలపల్లి మండలం పెద్దాపూర్ గ్రామంలో అంత్యక్రియలు జరిగాయి. అంత్యక్రియల్లో పలువురు జర్నలిస్టులు, ప్రముఖులు పాల్గొని నివాళులర్పించారు. మృతికి గల కారణాలను తెలుసుకొని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.పరామర్శించిన నవతెలంగాణ బృందం నవతెలంగాణ స్టాఫ్ రిపోర్టర్ ఎర్రం సతీష్ కుమార్ తండ్రి సమ్మయ్య మృతి చెందడంతో ఆయన కుటుంబాన్ని నవతెలంగాణ ఉమ్మడివరం జిల్లా రీజినల్ మేనేజర్ దేవేందర్ రావు వరంగల్, హనుమకొండ, భూపాలపల్లి ములుగు జిల్లాల ఏడివిటీలు బాబు,ప్రశాంత్, గౌస్ పాషా,ప్రభాకర్ తోపాటు జిల్లాలోని ఆయా మండలాల నవతెలంగాణ విలేకరులు దూలం కుమారస్వామి, రహీం పాషా, రాజేందర్, సమ్మయ్య మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.పరామర్శించిన టిడబ్ల్యూజేఎఫ్ నాయకులు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు ఎర్రం సతీష్ కుమార్ ను టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.దయాసాగర్, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ చింతల కుమార్ యాదవ్, హనుమకొండ జిల్లా అధ్యక్షులు టివి రాజు, ములుగు జిల్లా అధ్యక్షులు పిట్టల మధుసూదన్, భూపాలపల్లి జిల్లా నాయకులు లక్ష్మారెడ్డి, రాంబాబు, ప్రవీణ్, భాస్కర్, జోవర్ధన్, హనుమకొండ జిల్లా నాయకులు అనిల్ రెడ్డి, వెంకట్‌సీనియర్ జర్నలిస్ట్ చెరుకు సుధాకర్, తదితరులున్నారు. పరామర్శించిన సిపిఐ (ఎం) నాయకులు... భూపాలపల్లి మండలం పెద్దాపూర్ గ్రామంలో జరిగిన ఎర్రం సమ్మయ్య అంతక్రియలో సమ్మయ్య మృతదేహానికి సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి బందు సాయిలు జిల్లా నాయకులు గుర్రం దేవేందర్ లు పూలమాలవేసి నివాళులర్పించారు.పరామర్శించిన టీయూడబ్ల్యూజే హెచ్ 143 నాయకులుసీనియర్ జర్నలిస్టు ఎర్రం సతీష్ కుమార్ ను టీయూడబ్ల్యూజే హెచ్ 143 నాయకులు మంతెన సమ్మయ్య, కక్కెర్ల జగన్, పృధ్వి లు పరామర్శించి అంత్యక్రియలో పాల్గొన్నారు.పరామర్శించిన టిఎస్ జేయు నాయకులు సీనియర్ జర్నలిస్ట్ ఎర్రం సతీష్ కుమార్ ను టిఎస్ జేయు జిల్లా అధ్యక్షులు ఎడ్ల సంతోష్, సోషల్ మీడియా ఇంచార్జ్ జోడు ప్రదీప్ నాయకులు గట్టు రవీందర్, కడపాక రవి, మారపల్లి చంద్రమౌళి పరామర్శించి ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. పరామర్శించిన డిఎస్పి నాయకులు సీనియర్ జర్నలిస్ట్ ఎర్రం సతీష్ కుమార్ ను ధర్మ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు కొత్తూరు రవీందర్, జిల్లా నాయకులు రాదండి దేవేందర్ లు పరామర్శించి తమ ప్రగడ సంతాపాన్ని వ్యక్తం చేశారు.

# నిజాన్ని అబద్ధంగా,అబద్ధాన్ని నిజంగా మార్చే సంస్కృతి ఒక్క కేసీఆర్ కుటుంబానికే

## ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

జయశంకర్ జిల్లా బ్యూరో జూన్ 13(ప్రజా ప్రతిభ న్యూస్)

సింగరేణిని సర్వనాశనం చేసిన వారే ఇప్పుడు దాని పరిరక్షకులుగా మాట్లాడటం రాజకీయ దివాళా కోరేదానికి నిదర్శనమని భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు తీవ్ర స్థాయిలో మండిపడ్డారు.నిజాన్ని అబద్ధంగా,అబద్ధాన్ని నిజంగా మార్చే సంస్కృతి ఈ రాష్ట్రంలో ఒక్క కేసీఆర్ కుటుంబానికే అలవాటైందని ఘాటుగా విమర్శించారు. శనివారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ,గత బీఆర్ఎస్ ప్రభుత్వం సింగరేణిని ఆదాయ వనరుగా కాకుండా దోపిడీ కేంద్రంగా మార్చిందని ఆరోపించారు. అందినకాడికి దోచుకుని, ఇప్పుడు సింగరేణి కోసం ఆవేదన వ్యక్తం చేస్తున్నట్లు మాట్లాడటం ప్రజలను మోసం చేసే ప్రయత్నమేనన్నారు.భూపాలపల్లికి రావాల్సిన 800 మెగావాట్ల విద్యుత్ ప్లాంటును రాజకీయ ప్రయోజనాల కోసం యాదాద్రికి తరలించారని ఆరోపించారు. ప్రాజెక్టు వ్యయాలను అమాంతం పెంచి వేల కోట్ల రూపాయల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారని విమర్శించారు. నాసిరకం సామగ్రి, అవినీతి నిర్మాణాలతో ప్లాంటును పనికిరాని స్థితికి చేర్చారని అన్నారు.అలాగే సింగరేణి పరిధిలోని ప్రజల అభివృద్ధికి ఖర్చు చేయాల్సిన డీఎంఎఫ్టీ, సీఎస్ఆర్ నిధులను సిద్ధిపేట, హైదరాబాద్ వంటి ఇతర ప్రాంతాలకు తరలించింది బీఆర్ఎస్ ప్రభుత్వమే కాదా అని ప్రశ్నించారు. గనుల వల్ల ఇబ్బందులు పడుతున్న భూపాలపల్లి ప్రజలకు న్యాయం చేయకుండా, రాజకీయ ప్రయోజనాల కోసం నిధులను మళ్లించారని ఆరోపించారు.మాజీ మంత్రి హరీష్ రావు భూపాలపల్లి పర్యటనలో సింగరేణిపై మాట్లాడడం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు. సింగరేణిని బలహీనపరిచిన వారే ఇప్పుడు దాని గురించి నీతులు చెప్పడం ప్రజలు గమనిస్తున్నారు అని వ్యాఖ్యానించారు.ప్రజల తీర్పును ఇంకా అర్థం చేసుకోని బి.ఆర్.ఎస్ పదేళ్ల పాలనలో అవినీతి, అక్రమాలు, ప్రజా వ్యతిరేక నిర్ణయాలతో రాష్ట్టాన్ని నష్టపరిచిన బీఆర్ఎస్‌కు ప్రజలు ఇప్పటికే గుణపాఠం చెప్పారని అన్నారు. అయినప్పటికీ తమ తప్పులను అంగీకరించకుండా కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేయడం వారి రాజకీయ దివాళాకోరుతనానికి నిదర్శనమని మండిపడ్డారు. ప్రజా సంక్షేమం, పారదర్శక పాలన కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు బట్టు కరుణాకర్, మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమురయ్య, వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్,టౌన్ అధ్యక్షుడు దేవన్, వర్కింగ్ ప్రెసిడెంట్ పిప్పాల రాజేందర్,కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు,నాయకులు పాల్గొన్నారు.



# పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన అడిషనల్ ఎస్పీ






జయశంకర్ జిల్లా బ్యూరో జూన్ 13(ప్రజా ప్రతిభ న్యూస్)

జిల్లా అడిషనల్ ఎస్పీ నరేష్ కుమార్ మహాముత్తారం పోలీస్ స్టేషన్‌ను శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టేషన్ రికార్డులు, పెండింగ్ కేసుల దర్యాప్తు, సీసీ కెమెరాల పనితీరు, పరిశుభ్రత తదితర అంశాలను పరిశీలించారు.ప్రజల ఫిర్యాదులను సత్వరంగా పరిష్కరించాలని, కేసుల దర్యాప్తును వేగవంతం చేయాలని, నేరాల నియంత్రణకు సమర్థవంతమైన చర్యలు చేపట్టాలని పోలీసు అధికారులకు సూచించారు. ప్రజలకు నాణ్యమైన, పారదర్శక పోలీసు సేవలు అందించేందుకు కృషి చేయాలని ఆదేశించారు.

# రైతుల సంక్షేమమే హుస్సేన్ నాయక్ లక్ష్యం

## మానుకోట హుస్సేన్ నాయక్ యువసేన



మహబూబాబాద్ జూన్ 13 (ప్రజా ప్రతిభ)

ఈనెల 14వ తారీకు ఆదివారం రోజు ఉదయం 9 గంటలకు మానుకోట స్థానిక శ్రీ చైతన్య పాఠశాలలో జాతీయ ఎస్టీ కమిషన్ మెంబర్ మానుకోట గిరిజన ముద్దు బిడ్డ జాటోత్ హుస్సేన్ నాయక్ కృషితో యూనియన్ బ్యాంకు వారి ఆధ్వర్యంలో మానుకోట జిల్లాలోని సుమారు 1500 మంది నిరుపేద రైతులకు తైవాన్ స్ప్రే పంపులు మరియు టార్ఫలిన్ కవర్లు అందజేయడం జరుగుతుందని. ఇప్పటికే జిల్లాల్లో వివిధ మండలాల్లో మొదటి విడతలో సుమారు 1000 కి పైగా ఉచిత తైవాన్ స్ప్రే పంపుల కార్యక్రమం నిర్వహించడం జరిగిందని నిరుపేద విద్యార్థులకు 500 కు పైగా ల్యాప్టాప్ లు ఇవ్వడం జరిగిందని రాబోయే నెల రోజులలో నిరుపేద మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ చేయడం జరుగుతుందని మానుకోట జిల్లా ప్రజల సంక్షేమమే హుస్సేన్ నాయక్ లక్ష్యంగా పెట్టుకుని ముందుకు వెళ్తున్నారని హుస్సేన్ నాయక్ యువసేన సభ్యులు పల్లె సందీప్ కుమార్. వెన్నమల్ల సందీప్ కుమార్. వీరమల్ల ప్రేమ్ రాయుడు. మాలోత్ బాలు నాయక్. వాంకుడోతూ నరేష్ నాయక్. గాడి పెల్లి శ్యాం కుమార్. చుక్క శ్యామ్ కుమార్. మోరపాక రిషి కుమార్ తదితరులు తెలియజేయడం జరిగింది.

# ఫెర్టిలైజర్ యాప్ ద్వారా ఆన్లైన్‌లో బుకింగ్

## చేసుకున్న రైతులకు నానో యూరియా నానో డిఏపి పంపిణీ.

### మండల వ్యవసాయ అధికారి ఎస్ తిరుపతి రెడ్డి



మహబూబాబాద్ జూన్ 13 (ప్రజా ప్రతిభ)

మహబూబాబాద్ మండలంలోని శనివారం పిఎసిఎస్ శనిగిపురం లో 20 మెట్రిక్ టన్నులు మరియు పిఎసిఎస్. ఈదులపూసపల్లి లో 20 మెట్రిక్ టన్నుల యూరియా మహబూబాబాద్ మండలం నకు చెందిన రైతులు ఫెర్టిలైజర్ యాప్ ద్వారా ఆన్లైన్ లో ఒక రోజు ముందస్తుగా బుకింగ్ చేసుకొని తీసుకువెళ్లడం జరిగినది. రైతులు ఇకనుంచి ఫెర్టిలైజర్ యాప్ ద్వారా మాత్రమే యూరియా కొనుగోలు చేయాలని మండల వ్యవసాయ అధికారి ఎన్.తిరుపతి రెడ్డి తెలిపారు,మండలం లో యూరియా సకాలం లో అందుతుందని, యూరియా యాప్ వాడటం లో ఏమైనా సమస్య ఉంటే వ్యవసాయ అధికారులను కలవాలని రైతులను కోరారు.నానో యూరియా,నానో డీఏపి , పచ్చిరొట్ట విత్తనాల ప్రయోజనాలను రైతులకు తెలిపారు.

## భద్రాచలం అభివృద్ధిలో కుంజా బొజ్జి సేవలు చిరస్మరణీయం

**ప్రజా నాయకుడి సేవలకు తగిన గౌరవం కల్పించాలి**



భద్రాచలం, జూన్ 13 ( ప్రజా ప్రతిభ):

భద్రాచలం నియోజకవర్గానికి మూడు పర్యాయాలు ఎమ్మెల్యేగా సేవలందించి, ప్రాంత అభివృద్ధికి విశేష కృషి చేసిన ఆదివాసీ ప్రజానాయకుడు కీ.శే. కుంజా బొజ్జి కి తగిన గుర్తింపు కల్పించాల్సిన అవసరం ఉందని బీజేపీ ఎస్టీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా సంతోష్ అన్నారు.1985, 1990, 1995 సంవత్సరాల్లో భద్రాచలం ప్రజల ఆశీస్సులతో ఎమ్మెల్యేగా ఎన్నికైన కుంజా బొజ్జి తన పదవీ కాలంలో ప్రజా సంక్షేమం, ప్రాంత అభివృద్ధిని లక్ష్యంగా చేసుకొని అనేక కీలక కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారని ఆయన పేర్కొన్నారు.భద్రాచలం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి అభివృద్ధి, ఐటీడీఏను భద్రాచలానికి తీసుకురావడం, కరకట్ట నిర్మాణం, పలు కాలనీల ఏర్పాటు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల అభివృద్ధి, గురుకుల పాఠశాల స్థాపన, నెహ్రూ మార్కెట్ నిర్మాణం వంటి అనేక అభివృద్ధి కార్యక్రమాల్లో ఆయన పాత్ర చిరస్మరణీయమని తెలిపారు.రాజకీయాలకు అతీతంగా ప్రజల కోసం సేవలందించిన నాయకులను గౌరవించడం సమాజ బాధ్యత అని కుంజా సంతోష్ అన్నారు. కుంజా బొజ్జి నిజాయితీ, నిబద్ధత కలిగిన ప్రజానాయకుడిగా ఎలాంటి అవినీతి మచ్చ లేకుండా ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని కొనియాడారు.భద్రాచలం ఆదివాసీ సంఘాల ఐక్య వేదిక (జేఏసీ) చేసిన తీర్మానాన్ని గౌరవిస్తూ, భద్రాచలం గ్రామ పంచాయతీ పరిధిలోని కొత్త మార్కెట్‌కు కీ.శే. కుంజా బొజ్జి పేరును నామకరణం చేయాలనే ప్రతిపాదనను సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు సానుకూలంగా పరిశీలించి తగిన నిర్ణయం తీసుకోవాలని కుంజా సంతోష్ విజ్ఞప్తి చేశారు.

## "కుంజా బొజ్జి ఇంటిగ్రేటెడ్ మార్కెట్"కు ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు హామీ



భద్రాచలం, జూన్ 13(ప్రజా ప్రతిభ ):

భద్రాచలం పట్టణంలోని నూతన మార్కెట్‌కు భద్రాచలం మాజీ శాసనసభ్యులు, కీర్తిశేషులు కుంజా బొజ్జి పేరు పెట్టాలని భద్రాచలం ఆదివాసీ సంఘాల ఐక్యవేదిక ప్రతినిధులు కోరారు. ఈ మేరకు వారు తీర్మానం చేసి భద్రాచలం శాసనసభ్యులు శ్రీ తెల్లం వెంకట్రావు కి వినతిపత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా ఆదివాసీ నాయకులు మాట్లాడుతూ, కుంజా బొజ్జి భద్రాచలం నియోజకవర్గ ప్రజల అభివృద్ధి కోసం విశేష కృషి చేశారని, ముఖ్యంగా గిరిజనుల హక్కులు, సంక్షేమం కోసం చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఆయన సేవలకు గుర్తింపుగా నూతన మార్కెట్‌కు ఆయన పేరును నామకరణం చేయాలని కోరారు.వినతిపత్రంపై స్పందించిన ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు సానుకూలంగా స్పందిస్తూ, ప్రస్తుతం కొత్త మార్కెట్‌ను ఆధునిక సదుపాయాలతో ఇంటిగ్రేటెడ్ మార్కెట్‌గా అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. ఈ నేపథ్యంలో మార్కెట్‌కు "కుంజా బొజ్జి ఇంటిగ్రేటెడ్ మార్కెట్" పేరును పెట్టేందుకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ హామీపై ఆదివాసీ సంఘాల ఐక్యవేదిక ప్రతినిధులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## జూన్ 15 నుంచి పాఠశాలలు పునఃప్రారంభం

**- విద్యార్థులకు అన్ని సౌకర్యాలు సిద్ధం: ఎంఈవో తోట మల్ల రమ**

**పాఠశాలల్లో పూర్తి**

**స్థాయిలో మౌలిక వసతుల కల్పన**

**తొలి రోజు నుంచే మధ్యాహ్న భోజనం, రాగి జావా**

**పాఠ్యపుస్తకాల పంపిణీ పూర్తి**

**విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా ప్రత్యేక చర్యలు**

భద్రాచలం, జూన్ 13( ప్రజా ప్రతిభ):

జూన్ 15వ తేదీ నుంచి పాఠశాలలు పునఃప్రారంభం కానున్న నేపథ్యంలో భద్రాచలం మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు మండల విద్యాధికారి (ఎంఈవో) తోట మల్ల రమ తెలిపారు.ఈ సందర్భంగా భద్రాచలం మండలంలోని ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, మధ్యాహ్న భోజన కార్మికులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆమె మాట్లాడారు. పాఠశాలల్లో తాగునీరు, పరిశుభ్రమైన మరుగుదొడ్లు, తరగతి గదుల శుభ్రతతో పాటు ఇతర మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉంచినట్లు పేర్కొన్నారు.విద్యార్థులకు అవసరమైన పాఠ్యపుస్తకాలను ఇప్పటికే ఆయా పాఠశాలలకు పంపిణీ చేసినట్లు తెలిపారు. విద్యా సంవత్సరం తొలి రోజు నుంచే మధ్యాహ్న భోజనంతో పాటు రాగి జావా అందించేందుకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు వెల్లడించారు.విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు, ఉపాధ్యాయులు సమన్వయంతో పని చేసి నాణ్యమైన విద్య అందించేందుకు కృషి చేయాలని ఎంఈవో తోట మల్ల రమ సూచించారు.



# బేతోలు ప్రమాదకరంగా మారిన 11 కెవి విద్యుత్ లైన్

**అధికారుల నిర్లక్ష్యంతో బీసీ కాలనీలో ప్రజలు ఆందోళన**

**విద్యుత్ లైన్ ను సురక్షిత ప్రాంతానికి మార్చండి**

**పెను ప్రమాదం జరిగే లోపు చర్యలు తీసుకోవాలి**

**ఖాదర్ బాబా**

మహబూబాబాద్ జూన్ 13 (ప్రజా ప్రతిభ)

మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 6వ వార్డు బేతోలు గ్రామంలో బీసీ కాలనీ లో ఇండ్లపై నుంచి వెళ్లిన 11 కెవి విద్యుత్ లైన్ కారణంగా ప్రాణాపాయం నెలకొన్నదని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేశారు.గ్రామస్తుల వివరాల ప్రకారం. బీసీ కాలనీలో పలు ఇళ్లపైగా 11 కెవి హైటెన్షన్ లైన్ వెళ్లడం వల్ల ఎప్పటికప్పుడు ప్రమాదాలు సంభవించే పరిస్థితి ఏర్పడిందన్నారు. పిల్లలు వృద్దులు భయాందోళనలకు గురవుతున్నారని తెలిపారు. ముఖ్యంగా వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో విద్యుత్ ప్రమాదాల ముప్పు మరింత పెరిగిందని బిసి కాలనీ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యపై ఇప్పటికే పలుమార్లు విద్యుత్ శాఖ అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని బిసి కాలనీ ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రమాదం జరిగే వరకు అధికారులు స్పందిస్తారా అని ప్రశ్నిస్తున్నారు. ఏ క్షణంలోనైనా ప్రాణనష్టం జరిగే అవకాశం ఉన్నప్పటికీ సంబంధిత అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శిస్తున్నారు.ప్రమాదం జరిగిన తర్వాత చర్యలు తీసుకోవడం కంటే ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం మంచిదని సూచిస్తున్నారు.ఇప్పటికైనా విద్యుత్ శాఖ ఉన్నతఅధికారులు స్పందించి.క్షేత్రస్థాయిలో పరిశీలన నిర్వహించి సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని 6వ వార్డు బీసీ కాలనీ ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.





# ప్రజలు, ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ విద్యాలయాలను పరిరక్షించడానికి ముందుకు రండి!

## తెలంగాణ విద్యా పరిరక్షణ కమిటీ జిల్లా అధ్యక్షులు బలాష్టి రమేష్

మహబూబాబాద్ జూన్ 13 (ప్రజా ప్రతిభ)

ప్రైవేట్ మోజులో పడి రోజు రోజుకు ఆదరణ కోల్పోతున్న ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, విశ్వవిద్యాలయాలను పరిరక్షించడానికి ప్రజలు, ప్రజాప్రతినిధులు ,మీడియా ముందుకు రావాలని తెలంగాణ విద్యా పరిరక్షణ కమిటీ జిల్లా అధ్యక్షులు బలాష్టి .రమేష్ కోరారు .ఎంతోమంది మేధావులను, నాయకులను తయారుచేసిన ప్రభుత్వ విద్యాసంస్థలు నేడు విద్యావ్యాపారీకరణ, కార్పోరేటీకరణ దాటికి తట్టుకోలేక ప్రభావాన్ని కోల్పోతున్నాయని వాటికి పునర్ వైభవం తీసుకురావడానికి అందరూ ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు.ప్రభుత్వ విద్యను పరిరక్షించకపోతే భవిష్యత్తులో విద్యా వ్యాపారమై దానిని కొనుక్కునే స్థితి లేని పేద వర్గాల పిల్లలు



నిరక్షరాస్యులై కూలీలుగా మారి ఆయా కుటుంబాలు ఆర్థికంగా చిన్న భిన్నం అవుతాయని అన్నారు. విద్యా ప్రజల ప్రాథమిక హక్కు, విద్యతోనే సామాజిక చైతన్యం పెరుగుతుంది, పాఠశాలలు, కళాశాలలు మూతపడితే దళిత, గిరిజన, ఆదివాసీ, మైనారిటీ ,వెనకబడిన వర్గాలే ఎక్కువగా నష్టపోయే అవకాశం ఉంది.ప్రింట్ ,ఎలక్ట్రానిక్ మీడియాలు ప్రభుత్వ విద్యాసంస్థల విద్యార్థులు సాధిస్తున్న విజయాలను ప్రజలకు తెలియజేసి వారిని చైతన్య పరచాల్సిన అవసరం ఉందన్నారు.ప్రభుత్వ విద్యను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది. జిల్లా, మండల, గ్రామస్థాయిలో విద్యా పరిరక్షణ కమిటీలు ఏర్పాటు చేసి మంత్రులు,ఎమ్మెల్యేలు, ఎంపీలు,మున్సిపాలిటీ చైర్మన్లు ,మేయర్లు, సర్పంచులు, ప్రజాసంఘాల బాధ్యులు ,స్వచ్ఛంద సంస్థల కార్యకర్తలు పూర్వ విద్యార్థులు అందరూ భాగస్వాములై నడుంబిగించాలని రమేష్ కోరారు.

# 25,18వ వార్డుల్లల్లో నిరసన కార్యక్రమాలు

**ఎంఎల్ఏ నిధులు ఉన్నాయని అంటున్నారు .**

**పనులు మాత్రం జరగటం లేదు .**

**18 వ వార్డు కౌన్సిలర్ రేషపల్లి నవీన్.**

**25 వార్డు కౌన్సిలర్ నర్రా సంధ్య శ్రావణ్.**

**వార్డు కు 50 లక్షల పనుల ఆలస్యం పై 25 18 వ వార్డుల్లల్లో నిరసన కార్యక్రమాలు.**

**ప్రారంభ శిలాపాలకల దగ్గర నిరసన కార్యక్రమం .**

**అట్టహాసంగా శంకుస్థాపనలు .**

**శూన్యం గా మిగిలిపోయిన పనులు .**

**నేటికీ ప్రారంభం కానీ వివిధ అభివృద్ధి పనులు .**

**వార్డుకు దిష్టిబొమ్మల శంకుస్థాపన శిలాపలకలు .**

మహబూబాబాద్ జూన్ 13 (ప్రజా ప్రతిభ)



మున్సిపాలిటీ పరిధి శనివారం 18 వ వార్డు మరియు 25 వార్డు పరిధిలో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో జనవరి లో శాసన సభ్యులు మురళీ నాయక్ శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించకుండా వదిలేసిన శిలాఫలక ల ఎదుట 18 వ వార్డు మరియు 25 వ వార్డు సిపిఐ కమిటీ మరియు వార్డు ప్రజలు కలసి నిరసన వ్యక్తం చేశారు ఈ సందర్భంగా 18 వ వార్డు కౌన్సిలర్ రేష్పల్లి నవీన్ మరియు 25 వ వార్డు కౌన్సిలర్ నర్రా సంధ్య శ్రావణ్ మాట్లాడుతూ స్థానిక ఎన్నికలకు ముందు స్థానిక శాసన సభ్యులుమురళీనాయక్ అట్టహాసంగా వివిధ అభివృద్ధి పనులు సుమారు 50 లక్షల యూఐడీఎఫ్ నిధుల కింద సిసి రోడ్లు సైడ్ కాలువలకు శంకుస్థాపన చేయడం జరిగిందని కానీ నేటి వరకు పనులు మాత్రం శూన్యంగా మిగిలిపోయాయని అన్నారు. శిలా పలకాలు వార్డుకు దిష్టి బొమ్మలాగా ఉన్నాయని ఎద్దేవా చేశారు వార్డు కు 50 లక్షల నిధుల పై మున్సిపల్ కమీషనర్ మున్సిపల్ చైర్పర్సన్ స్పందించాలని డిమాండ్ చేశారు .పలుమార్లు మున్సిపల్ అధికారులను అభివృద్ధి పనులపై ప్రశ్నించగా టెండర్స్ వేశామని కానీ టెండర్ దారులు పనులు చేయటం లేదని నిర్లక్ష సమాధానం చెప్తున్నారని అన్నారు.టెండర్ వేసిన కాంట్రాక్టర్స్ పనులు చేయకపోతే రికాల్ చేసి నూతన టెండర్లు వేయించి వార్డు లోని పనులు రోడ్లను డ్రైన్ లను వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేశారు.ఆలస్యం చేస్తే దశల వారిగా ఆందోళనకు పూనుకుంటామని హెచ్చరిస్తూ వెంటనే శాసనసభ్యులు మురళి నాయక్, మున్సిపల్ చైర్పర్సన్ జ్యోతి రమేష్ , మున్సిపల్ కమీషనర్ వినోద్ స్పందించి వెంటనే అభివృద్ధి పనులు ప్రారంభించాలని డిమాండ్ చేశారు .ఈ కార్యక్రమంలో ధర్మన్న కాలనీ సీపీఐ కార్యదర్శి మంద శంకర్ సహాయకార్యదర్శి తండా శ్రీనాథ్ రఫీ మంచినీళ్ల రాకేష్ హలీమాభూక్య సురేష్, పూసపాటి రాకేష్ 25 వ వార్డు ప్రజలు బోళ్ల వెంకటరమణ దేగల శ్రీనివాస్ సిరిగద్దెసురేష్ వేముల రాజేష్ 18 వ వార్డు సిపిఐ కమిటీ సభ్యులు శిఖర్ ఖానాగడ్డ సహాయకార్యదర్శి మంద శ్రీను జంగిలి అనిల్ రేషపల్లి శ్రీను మంద రవి కన్నె రాజు మాదారపు యశ్వంత్ రిషపల్లి సాయి బానోతు సురేష్ తదితరులు పాల్గొన్నారు



# నేటితో సమ్మర్ క్రికెట్ కోచింగ్ క్యాంప్ 2026 ముగింపు

**సమ్మర్ క్రికెట్ టోర్నమెంట్ బహుమతి ప్రధానోత్సవం**

**ముఖ్య అతిథులుగా వరంగల్ డిస్ట్రిక్ట్ క్రికెట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పెద్ది ప్రవీణ్ గౌడ్, చాగంటి శ్రీనివాస్ (మార్షల్) రాక .**

**వివరాలు వెల్లడించిన మహబూబాబాద్ క్రికెట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు బి అజయ్ సారధి రెడ్డి .**





మహబూబాబాద్ జూన్ 13 (ప్రజా ప్రతిభ)

హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో డబ్ల్యూడిసిఎ సహకారంతో మహబూబాబాద్ జిల్లా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గత నెల రోజులుగా నిర్వహించిన సమ్మర్ క్రికెట్ కోచింగ్ క్యాంప్ ముగింపు ఉత్సవము అనంతరం ఐదు రోజుల పాటు జరిగిన సమ్మర్ క్రికెట్ టోర్నమెంట్ బహుమతి ప్రధానోత్సవం జూన్ 14న ఆదివారం మధ్యాహ్నం మూడు గంటలకు స్థానిక ఓల్డ్ సిద్ధార్థ హై స్కూల్ ప్రక్కన గల నీలం బ్రదర్స్ గ్రౌండ్ లో కార్యక్రమం జరుగుతుందని మహబూబాబాద్ క్రికెట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు బి అజయ్ సారధి రెడ్డి తెలిపారు .ఈ సందర్భంగా మాట్లాడుతూ గత నెల రోజులుగా 150 మంది క్రీడాకారులు సమ్మర్ క్రికెట్ కోచింగ్ క్యాంప్ ను ఉపయోగించుకొని మంచి మెలుకువలు నేర్చుకున్నారన్నారు. బ్యాటింగ్ బౌలింగ్ ఫీల్డింగ్ కీపింగ్ తదితర మెలకువలను నేర్చుకొని భవిష్యత్తులో మంచి క్రికెట్ ఆడేందుకు సిద్ధమయ్యారన్నారు. ఎంతోమంది విద్యార్థులను సమ్మర్ క్యాంప్ ద్వారా క్రీడాకారులుగా తయారు చేయడం జరిగిందన్నారు. ఎన్నో ఏళ్లుగా హైదరాబాద్ క్రికెటర్ అసోసియేషన్ హెచ్సీఏ ఆధ్వర్యంలో డబ్ల్యూ డి సి ఏ సహకారంతో ఈ ప్రాంతంలో సమ్మర్ కోచింగ్ క్రికెట్ క్యాంపు నిర్వహిస్తూ దిగ్విజయంగా జరుగుతుందన్నారు సమ్మర్ క్రికెట్ కోచింగ్ క్యాంప్ అనంతరం ఐదు రోజులపాటు జిల్లా కేంద్రంలో మూడు గ్రౌండ్స్ లలో క్రీడాకారులకు క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించామని అండర్ 12 అండర్ 14 అండర్ 16 అండర్ 19 క్రీడాకారులు టోర్నమెంట్స్ లో మంచి ప్రతిభ కనబరిచి భవిష్యత్తులో మానుకోట రాష్ట్ర జాతీయ స్థాయిలో పేరు వచ్చే విధంగా తయారయ్యారని బి అజయ్ సారధి రెడ్డి తెలిపారు .ఈ సందర్భంగా రేపు జరగబోయే ముగింపు ఉత్సవము బహుమతి ప్రధానోత్సవం క్రీడాకారులు పాల్గొని జయప్రదం చేయాలని ముఖ్య అతిథులుగా డబ్ల్యూ డి సి ఏ వరంగల్ డిస్ట్రిక్ట్ క్రికెటర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పెద్ది ప్రవీణ్ గౌడ్ చాగంటి శ్రీనివాస్ (మార్షల్) పాల్గొంటారని బి అజయ్ సారధి రెడ్డి తెలిపారు.

# నిరుద్యోగ యువతకు సువర్ణవకాశం

**- జూన్ 17 న మెగా జాబ్ మేళా**

**- ఉద్యోగం మీ లక్ష్యమైతే -- అవకాశం మీ ముందే**

**- 70కి పైగా కంపెనీలు... వేలాది ఉద్యోగ అవకాశాలు**

**- "అవకాశాన్ని అందిపుచ్చుకోండి... విజయవంతమైన జీవితానికి నాంది పలకండి."**

**-- జిల్లా ఎస్ పి కేకాన్ సుధీర్ రామనాథ్ ఐ పి ఎస్**



ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్, జూన్ 13(ప్రజా ప్రతిభ )

గ్రామీణ నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలను కల్పించి వారి కుటుంబాల భవిష్యత్తును వెలుగులోకి తీసుకురావాలనే లక్ష్యంతో ములుగు జిల్లా పరిపాలన యంత్రాంగం కలిసికట్టుగా "మెగా జాబ్ మేళా --2026" జూన్ 17 న ఇంచెర్ల గ్రామం నందు గల వీ= గార్డెన్/ ఫంక్షన్ హాల్ నందు నిర్వహించబోతుంది .ఈ మెగా జాబ్ మేళాకు తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా మరియు మహిళా శిశు సంక్షేమ శాఖల గౌరవ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ (సీతక్క) గారు ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు.ఈ కార్యక్రమం 2026 జూన్ 17వ తేదీ, బుధవారం ఉదయం 9 గంటల నుండి ములుగు పట్టణంలోని ఎం.ఆర్. గార్డెన్స్, ఇంచర్లలో నిర్వహించబడుతుంది.ఈ జాబ్ మేళాలో 70కి పైగా ప్రముఖ కంపెనీలు పాల్గొని గ్రామీణ ప్రాంతాలకు చెందిన నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు సిద్ధంగా ఉన్నాయి. ఇంజినీరింగ్, టెక్నికల్, ఫార్మసీ, స్కిల్డ్ వర్క్, సర్వీస్ మరియు ఇతర పలు రంగాలకు సంబంధించిన ఉద్యోగాల కోసం నియామకాలు చేపట్టనున్నారు.ఇట్టి ఉద్యోగ అవకాశాలు హైదరాబాద్ వంటి మెట్రోపాలిటన్ సిటీ లోనే కాకుండా ప్రాంతీయ జిల్లాలలో సైతం అవకాశాన్ని బట్టి కంపెనీలు ఎంపిక చేయడం జరుగుతుంది. ఉద్యోగ అర్హతలు 7వ తరగతి ఉత్తీర్ణులై , ఎస్ఎస్సి , ఇంటర్మీడియట్, ఐటిఐ, డిప్లొమా, డిగ్రీ మరియు సమాన అర్హతలు కలిగిన అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా పరిపాలన కోరుతోంది.నూతన (ప్రస్తుత )బయోడేటా (రెసుమ్ )పాస్పోర్ట్ సైజ్ ఫోటోలువిద్యార్హతల ధ్రువపత్రాలుఆధార్ కార్డు మరియు ఇతర అవసరమైన పత్రాలు తప్పనిసరిగా తీసుకురావాలని సూచించారు.గ్రామీణ యువత తమ ప్రతిభను చాటుకునేందుకు, మంచి ఉద్యోగాన్ని సాధించి కుటుంబ ఆర్థిక పరిస్థితిని మెరుగుపరుచుకునేందుకు ఇది ఒక అరుదైన అవకాశం అని అధికారులు తెలిపారు.మరిన్ని వివరాల కోసం: డీఎస్పీ ములుగు: 8712670103 సీఐ ములుగు: 8712670111 సంప్రదించగలరు.ఆన్లైన్ లో రిజిస్ట్రేషన్ కోసం క్యూ ఆర్ కోడ్ ను ఉపయోగించుకోగలరు.జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని యువతను కోరారు.

# ములుగులో బీజేపీ 12 ఏళ్ల పాలనపై మీడియా సమావేశం

**- మాజీ ఎమ్మెల్యే కొండేటి శ్రీధర్ పాల్గొన్నారు**

ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్,జూన్ 13( ప్రజా ప్రతిభ )

ములుగు జిల్లాలోని రాయల్ ప్లాజా హోటల్లో జిల్లా అధ్యక్షులు శ్రీకొండ బలరాం ఆధ్వర్యంలో భారత ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వ 12 ఏళ్ల పాలన, అభివృద్ధి, ప్రజా సంక్షేమ కార్యక్రమాలపై మీడియా సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సమావేశంలో వర్ధన్నపేట నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు, తెలంగాణ రాష్ట్ర ఎస్సీ మోర్చా మాజీ అధ్యక్షులు శ్రీ కొండేటి శ్రీధర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా శ్రీ కొండేటి శ్రీధర్ మాట్లాడుతూ, ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ నాయకత్వంలో భారతదేశం అభివృద్ధి, ప్రజా సంక్షేమం, సాధికారత, సుసంపన్నత దిశగా విశేష ప్రగతి సాధించిందని పేర్కొన్నారు. విశ్వాసం, అభివృద్ధి, ప్రజా సంక్షేమం అనే లక్ష్యాలతో సాగిన 12 ఏళ్ల పాలన దేశాన్ని సమృద్ధి వైపు నడిపించిందని అన్నారు.దేశంలో పేదరిక నిర్మూలన, పారిశుద్ధ్యం, ప్రాథమిక సౌకర్యాల కల్పన, నూతన ఆర్థిక వ్యవస్థ నిర్మాణం, మహిళల సాధికారత, యువత అభివృద్ధి, ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ మరియు అట్టడుగు వర్గాల సంక్షేమానికి మోడీ ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇచ్చిందని తెలిపారు. "దేశమే నా గుడి -- ప్రజలే నా దేవుళ్లు" అనే అంకితభావంతో ప్రధాని నరేంద్ర మోడీ రోజుకు సుమారు 18 గంటలు నిరంతరం ప్రజాసేవలో నిమగ్నమై దేశాన్ని ముందుకు నడిపిస్తున్నారని కొనియాడారు.ములుగు జిల్లా అభివృద్ధి పరంగా కూడా కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని శ్రీధర్ పేర్కొన్నారు. ములుగు జిల్లాకు గిరిజన విశ్వవిద్యాలయం, రామప్ప దేవాలయానికి యూనిస్కో గుర్తింపు, మేడారం సమ్మక్క--సారలమ్మ జాతరకు ప్రత్యేక నిధులు, అడవుల అభివృద్ధి, గిరిజన ప్రజలకు ప్రత్యేక గుర్తింపు వంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలు అమలయ్యాయని తెలిపారు. అలాగే వరంగల్--కాజీపేట్ రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, ఎయిర్పోర్ట్, టెక్స్టైల్ పార్క్, రహదారి అభివృద్ధి వంటి పలు మౌలిక సదుపాయాల పురోగతి కూడా మోడీ ప్రభుత్వ పాలనలోనే సాధ్యమైందని పేర్కొన్నారు.ఈ సమావేశంలో జవహర్ నాయక్, అజ్మీరా కృష్ణవేణి, భూక్యా రాజు నాయక్, ఏమ్మడి రాకేష్, కృష్ణాకర్, శోభన్, సునీల్ కుమార్, విశ్వనాథ్, రాజకుమార్, రవిరెడ్డి, మహేందర్, నాగరాజు, మల్లేష్, పవన్, రవి, మామన్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు





**ములుగు జిల్లా క్రీడాకారిణి**

# వై. నందినికి డబుల్ గోల్డ్

**- యువ క్రీడాకారులకు స్ఫూర్తిగా నిలిచిన నందిని**




ములుగు జిల్లా ప్రతినిధి / జూన్ 13( ప్రజా ప్రతిభ )

ములుగు జిల్లా క్రీడా చరిత్రలో మరో గర్వకారణ ఘట్టంగా జిల్లా సబ్ సెంటర్కు చెందిన ప్రతిభావంత క్రీడాకారిణి వై. నందిని తెలంగాణ రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్లో విశేష ప్రతిభ కనబరిచి రెండు స్వర్ణ పతకాలు (డబుల్ గోల్డ్) సాధించడం జిల్లాకు గౌరవాన్ని తీసుకువచ్చింది. కఠోర శ్రమ, పట్టుదల, క్రమశిక్షణ ఉంటే గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చిన క్రీడాకారులు కూడా రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించగలరని నందిని మరోసారి నిరూపించింది.హైదరాబాద్లోని ఉస్మానియా విశ్వవిద్యాలయం వేదికగా జూన్ 11, 12 తేదీలలో నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర పురుషుల, మహిళల అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్లో మహిళల విభాగంలో జరిగిన డిస్కస్ త్రో మరియు షాట్పుట్ పోటీలలో పాల్గొన్న వై. నందిని అద్భుత ప్రదర్శన కనబరిచి రెండు విభాగాల్లోనూ స్వర్ణ పతకాలు కైవసం చేసుకుంది. ఈ ఘనతతో ములుగు జిల్లా పేరును రాష్ట్ర స్థాయిలో మరింత గర్వంగా నిలబెట్టిందని కోచ్ పర్వతాల కుమారస్వామి తెలిపారు.ఈ విజయం వెనుక క్రీడాకారిణి నందిని చేసిన నిరంతర సాధనతో పాటు ప్రముఖ కోచ్లు అందించిన శిక్షణ, మార్గదర్శకత్వం కీలక పాత్ర పోషించిందని క్రీడా వర్గాలు పేర్కొన్నాయి. ముఖ్యంగా ద్రోణాచార్య అవార్డు గ్రహీత నాగపురి రమేష్, అలాగే నాగేంద్ర, సతీష్ అందించిన శిక్షణ, సాంకేతిక నైపుణ్యాలు, మానసిక ప్రోత్సాహం నందిని విజయానికి బలమైన పునాది అయ్యాయని కోచ్లు వెల్లడించారు.గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న క్రీడా ప్రతిభను గుర్తించి సరైన అవకాశాలు, శిక్షణ, మౌలిక వసతులు కల్పిస్తే అంతర్జాతీయ స్థాయిలోనూ విజయాలు సాధించవచ్చనే విషయాన్ని వై. నందిని విజయం స్పష్టం చేస్తోంది. జిల్లాలోని యువత క్రీడల వైపు అడుగులు వేయాలని, విద్యతో పాటు క్రీడల్లోనూ రాణించాలని క్రీడా ప్రముఖులు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా క్రీడాకారిణి వై. నందిని, కోచ్లు పి. కుమారస్వామి, కె. భావనలను జిల్లా క్రీడా ప్రముఖులు, క్రీడాభిమానులు, పలువురు ప్రజాప్రతినిధులు అభినందించారు. నందిని భవిష్యత్తులో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మరిన్ని పతకాలు సాధించి తెలంగాణ రాష్ట్రానికి, ములుగు జిల్లాకు మరింత పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు."క్రీడలే ఆరోగ్యానికి మార్గం... క్రీడాకారులే దేశ గర్వం" అనే నినాదంతో యువత క్రీడలను అభిరుచిగా కాకుండా అవకాశంగా మలుచుకోవాలని క్రీడా నిపుణులు సూచించారు.

# "రాజీ మార్గమే రాజా మార్గం"

**- జాతీయ లోక్ అదాలత్ను సద్వినియోగం చేసుకోవాలి: ములుగు ఎస్సై బి. చంద్రశేఖర్**

ములుగు జిల్లా ప్రతినిధి/ జూన్ 13 ( ప్రజా ప్రతిభ )



ములుగు జిల్లా కోర్టు ఆధ్వర్యంలో 2026 జూన్ 10 నుంచి జూన్ 20 వరకు జాతీయ లోక్ అదాలత్ నిర్వహించబడుతున్న నేపథ్యంలో, ప్రజలు రాజీ పడదగిన కేసులను పరస్పర అవగాహనతో పరిష్కరించుకోవాలని ములుగు పోలీస్ స్టేషన్ ఎస్సై బి. చంద్రశేఖర్ సూచించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ములుగు పోలీస్ స్టేషన్ పరిధిలో కోర్టుల్లో పెండింగ్లో ఉన్న లేదా రాజీ ద్వారా పరిష్కారం పొందగలిగే కేసులలో ఉన్న కక్షిదారులు "రాజీ మార్గమే రాజా మార్గం" అనే భావనతో ముందుకు రావాలని పిలుపునిచ్చారు. కోర్టు విచారణలు ఎక్కువ సమయం తీసుకునే అవకాశం ఉండగా, లోక్ అదాలత్ ద్వారా పరస్పర అంగీకారంతో కేసులు త్వరితగతిన పరిష్కారమై ఇరుపక్షాలకు సత్వర న్యాయం అందుతుందని తెలిపారు.లోక్ అదాలత్ ద్వారా వివాదాలు పరిష్కరించుకోవడం వల్ల సమయం, ధనం ఆదా కావడంతో పాటు కుటుంబ, సామాజిక సంబంధాలు కూడా దెబ్బతినకుండా ఉంటాయని పేర్కొన్నారు. ముఖ్యంగా చిన్నపాటి వివాదాలు, రాజీ పడదగిన కేసులు పరస్పర చర్చల ద్వారా ముగించుకోవడం ప్రజలకు ఎంతో మేలు చేస్తుందని చెప్పారు.అందువల్ల ములుగు పోలీస్ స్టేషన్ పరిధిలోని రాజీ పడదగిన కేసుల కక్షిదారులు నేరుగా ములుగు పోలీస్ స్టేషన్ను సంప్రదించాలని లేదా క్రింది ఫోన్ నంబర్లకు సంప్రదించి పూర్తి సమాచారం పొందవచ్చని ఎస్సై బి. చంద్రశేఖర్ తెలిపారు.?? సంప్రదించవలసిన నంబర్లు:1) 87126700812) 8712670082ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పరస్పర అవగాహనతో వివాదాలను ముగించుకుని ప్రశాంత జీవనానికి మార్గం సుగమం చేసుకోవాలని పోలీస్ అధికారులు కోరారు.

# నేడే మందకృష్ణ మాదిగ రాక

**జమ్మాపూర్ లో అంబేద్కర్ విగ్రహావిష్కరణ**

మహబూబునగర్ ప్రతినిధి/రవిశంకర్ జూన్ 13 (ప్రజా ప్రతిభ)





వనపర్తి జిల్లా పరిధిలోని పానగల్ మండలం జమ్మాపూర్ గ్రామంలో ఈ నెల 14న రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ నూతన విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి పద్మశ్రీ అవార్డు గ్రహీత దళిత బాంధవుడు మందకృష్ణ మాదిగ ముఖ్య అతిథిగా హాజరవుతున్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఎక్సైజ్ పర్యటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, కొల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి , బిజెపి నాయకుడు ఏ సుధాకర్ రావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ప్రజా డాక్టర్ బిసి ముదిరాజ్ ముద్దుబిడ్డ డాక్టర్ పగిడాల శ్రీనివాసరెడ్డి హాజరవుతున్నారు. దేశంలో బడుగు బలహీన వర్గాల ప్రజల జీవితాలలో వెలుగులు నింపిన రాజ్యాంగ నిర్మాత ఆశయాల సాధన కోసం బహుజనలోకం బాధ్యతతో పనిచేయాలని రాజ్యాంగం లో పొందుపరిచిన అనేక అంశాలు విద్య ఉద్యోగ ఉపాధి అవకాశాలతో పాటు అణకారిన వర్గాల జీవితాలలో వెలుగులు నింపిన అంబేద్కర్ సిద్ధాంతాలను ప్రతి ఒక్కరు తూచా తప్పకుండా పాటించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమానికి బహుజన బిడ్డలు ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజలు అధిక సంఖ్యలో హాజరు కావాలని అంబేద్కర్ విగ్రహావిష్కరణ కమిటీ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## నాగర్ కర్నూలు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు డాగ్ స్క్వాడ్ ప్రత్యేక తనిఖీలు





నాగర్ కర్నూల్ ప్రతినిధి/ శ్రీనివాస్ జూన్ 13 (ప్రజా ప్రతిభ) :-

జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో నార్కోటిక్ (మాదకద్రవ్యాల) గుర్తింపు పరీక్షలు నిర్వహణ.పలు ప్రాంతాల్లో డాగ్ స్క్వాడ్‌తో విస్తృత తనిఖీలు చేపట్టిన పోలీసులు.అనుమానాస్పద వస్తువులు, మాదకద్రవ్యాల గుర్తింపుపై ప్రత్యేక దృష్టి.ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణే లక్ష్యమని పోలీసుల స్పష్టం.తనిఖీల్లో పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.మాదకద్రవ్యాల నియంత్రణకు జిల్లా పోలీసులు కట్టుదిట్టమైన చర్యలు.ప్రజలు అనుమానాస్పద కార్యకలాపాలపై పోలీసులకు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు

## కడ్తాల్ మండల ఉప సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు గా జర్పుల లక్పతి నాయక్



నాగర్ కర్నూల్ ప్రతినిధి/ శ్రీనివాస్ జూన్ 13 (ప్రజా ప్రతిభ) :-

కడ్తాల్ మండలంలోని24గ్రామపంచాయతీల ఉప సర్పంచ్ లు అందరూ కలిసి ఎం.బి.ఏ గార్డెన్ కడ్తాల్ లో సర్వ సమావేశం జరుపుకున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ఉప సర్పంచ్ల సంఘం ప్రధాన కార్యదర్శి ఎం శ్రీనివాస్ ఆధ్వర్యంలో కడ్తాల్ మండల ఉప సర్పంచ్ సంఘం అధ్యక్షులుగా జర్పుల లక్పతి నాయక్ గారిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.లక్పతి నాయక్ తో పాటు ఉప సర్పంచ్ ఉపాధ్యక్షులు గా చెల్లంపల్లి గ్రామానికి చెందిన కిరణ్ గౌడ్,ఉప సర్పంచ్ జనరల్ సెక్రటరీ గా బాలాజీ నగర్ తండా గ్రామానికి చెందిన రమేష్,ఉప సర్పంచ్ జాయింట్ సెక్రటరీ గా మక్తమాదరం గ్రామానికి చెందిన శ్రీనివాస్ గౌడ్,ఉప సర్పంచ్ కోశాధికారి గోవిందాయిపల్లి తండా గ్రామానికి చెందిన రతన్,ఉప సర్పంచ్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా సలార్పూర్ గ్రామానికి చెందిన మహేశ్వరీ కుమార్,ఉప సర్పంచ్ ఎగ్జిక్యూటివ్ మెంబెర్ గా రావిచేడు గ్రామానికి చెందిన యాదయ్య అకగ్రీవంగా ఏనుకున్నారు. ఈ కార్యక్రమంలో మైసిగండి గ్రామ ఉప సర్పంచ్ హీరా నాయక్,కడ్తాల్ గ్రామ ఉప సర్పంచ్ యాదగిరి రెడ్డి,రేక్యా తండా ఉప సర్పంచ్ దేవేందర్ నాయక్,వాస్దేవపూర్ ఉప సర్పంచ్ రామకృష్ణ,పెద్దవేముల భాయ్ తండా గ్రామ ఉప సర్పంచ్ గోపాల్ నాయక్,చారికొండ గ్రామ ఉప సర్పంచ్ బల్వంత్ రెడ్డి,హనుమాస్పల్లి గ్రామ ఉప సర్పంచ్ మహేష్,గోవిందయ్య పల్లి గ్రామ ఉప సర్పంచ్ సత్తయ్య,కొంట్రీ గన్ బోర్డ్ తండా గ్రామ ఉప సర్పంచ్ యశోద,గడ్డమీది తండా గ్రామ ఉప సర్పంచ్ పంతు నాయక్,ముద్విన్ గ్రామ ఉప సర్పంచ్ నరసింహ నాయకులు లక్ష్మణ్ నాయక్,తులసి రామ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## వనపర్తిలో పందులు దొంగతనం





మహబూబునగర్ ప్రతినిధి/రవిశంకర్ జూన్ 13 (ప్రజా ప్రతిభ)

వనపర్తి జిల్లా కేంద్రంలోని లక్ష్మీనరసింహ కాలనీ తో పాటు నాగవరం గ్రామం లో గుర్తుతెలువని పందులను దొంగతనం చేసినట్లు వనపర్తి పోలీసులు తెలిపారు. లక్ష్మీ నరసింహ కాలనీకి చెందిన మొండి మహేష్ యొక్క 15 పందులను ఈనెల 12న అర్ధరాత్రి సమయంలో గుర్తుతెలియని వ్యక్తులు దొంగతనం చేసినట్లు అట్టి పందుల విలువ దాదాపు 70000 ఉంటుందని బాధితులు వనపర్తి రూరల్ పోలీస్ స్టేషన్ లో ఎస్సై రిషికేశ్ కు ఫిర్యాదు చేశారు. అదేవిధంగా నాగవరం గ్రామానికి చెందిన వాన పాడు రామకృష్ణ వాన పాడు ఎల్లయ్య గుజ్జు సురేష్ అనే వ్యక్తికి సంబంధించిన పది పందులను ఈనెల 11న అర్ధరాత్రి సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు పందుల దొంగతనం చేసినట్లు బాధితులు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ పందుల విలువ దాదాపు 60000 ఉంటుందని ఈ విషయంపై వనపర్తి రూరల్ ఎస్సై రిషికేశ్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

# ఖమ్మం ఘటన నిందితున్ని కఠినంగా శిక్షించాలి

## బీసీ సమాజ్ నాయకుల డిమాండ్






మహబూబునగర్ ప్రతినిధి/రవిశంకర్ జూన్ 13 (ప్రజా ప్రతిభ)

ఖమ్మం జిల్లాలో మైనర్ బాలికపై అత్యాచారం చేసి హత్య చేసేందుకు ప్రయత్నించిన నిందితున్ని కఠినంగా శిక్షించి, సమాజంలో మరెవరు ఇటువంటి చర్యలు చేయకుండా భయపడే విధంగా ప్రభుత్వం తన పని చేయాలని బీసీ సమాజ్ రజక సంఘాల నాయకులతో పాటు వివిధ కుల సంఘ నాయకులు డిమాండ్ చేశారు.బీసీ సమాజ్ ఉమ్మడి జిల్లా కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో అఖిల భారత రజక సంఘం అధ్యక్షుడు నడిమింటి శ్రీనివాస్ మాట్లాడుతూ రజక బిడ్డ పై జరిగిన ఘటనను అత్యంత హేమమైన చర్యగా భావిస్తున్నామని, ఖాజా పాషా అనే నిందితుని కఠినంగా శిక్షించి సమాజం ముందు ఉరితీయాలని ఆయన డిమాండ్ చేశారు. ఇంకొకరు ఇటువంటి సంఘటన చేయాలంటేనే భయపడి విధంగా ప్రభుత్వం, అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.బీసీ సమాజ్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు మోడల శ్రీనివాస్ సాగర్ మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో బీసీ బిడ్డ పై జరిగిన ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నామని నిందితుని కఠినంగా శిక్షించాలని హాస్పిటల్లో చావు బతుకుల్లో పోరాడుతున్న ఆ చిన్నారికి మెరుగైన వైద్యం అందించాలని కులవృత్తిని చేసుకొని జీవిస్తున్న ఆ కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాల సహకారాలు అందించి అదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు..ఈ సంఘటన పట్ల రాష్ట్ర ప్రభుత్వం కాని ఇతర రాజకీయ పార్టీలు ఏవి కూడా తమకు పట్టనట్లు ఉన్నారని నిందితుని రక్షించే విధంగా ముందుకు పోతున్నారని నిందితునికి కఠిన శిక్ష విధించకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమ రూపంలో తీసుకెళ్లి భాదిత కుటుంబానికి న్యాయం జరిగే వరకు తాము పోరాడుతామన్నారు..వివిధ కుల సంఘ నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని ఆపార్టీలు ఒకటే అని అగ్రవర్ణాల వారికి జరిగితే ఒక న్యాయం బీసీలకు జరిగితే మరొక న్యాయంగా ఈరోజు ప్రభుత్వం, అధికారులు వ్యవహరిస్తున్నారని నిందితుడిని కఠినంగా శిక్షించాలని వాళ్ళు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ రైట్స్ అధ్యక్షుడు సారంగి లక్ష్మీకాంత్, కుమ్మరి సంఘం జిల్లా అధ్యక్షుడు బుగ్గన్న, జాంద్ర సంఘం మాజీ జిల్లా అధ్యక్షుడు మహేందర్, నాయి బ్రాహ్మణ సంఘ పట్టణ అధ్యక్షుడు అశ్విని సత్యం, రజక సంఘం పట్టణ అధ్యక్షులు దుర్గేశ్ రజక, బీసీ సమాజ్ జిల్లా కార్యదర్శి అశ్విని రమేష్ ,బీసీ సమాజ్ పట్టణ అధ్యక్షుడు నరసింహ, రజక సంఘం నాయకులు పాండు, కిషోర్ వెంకటయ్య, నగేష్, పార్వతమ్మ తదితరులు పాల్గొన్నారు..

# కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేస్తాం!

## రైతులను రాజులు చేస్తాం!

## నిరుద్యోగులను ఏమి చేస్తారు ?

## జాడ లేని జాబ్ కేలండర్

## జాబ్ అప్లికేషన్ ఫీజు వెయ్యికి పెంపు

## ఇదే మన ప్రభుత్వ పాలన

మహబూబునగర్ ప్రతినిధి/రవి శంకర్ జూన్ 13 (ప్రజా ప్రతిభ)

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రెండున్నర సంవత్సరాల పాలనలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక పేరుతో ప్రజాధనాన్ని లూటీ చేస్తుందని రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేస్తాం! రైతులను రాజులు చేస్తాం! లీకలుస్తూ ధరల మీద ధరలు పెంచి ఆర్థిక శాఖ ఖజానా నింపుకుంటుందని విమర్శలు వస్తున్నాయి. ఇప్పటికే రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమం కుంటు పడిందని అభివృద్ధిని విస్మరించి నిరుద్యోగుల జీవితాలతో చెలగాటం మారుతుందని నిరుద్యోగ యువతీ యువకులు ఆవేదన ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికల ముందు అధికారంలోకి వచ్చిన వెంటనే జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తూ రెండు లక్షల ఉద్యోగాల పార్టీ చేస్తామని చెప్పిన ప్రభుత్వం ఇప్పటివరకు ఉద్యోగాలు భర్తీ చేయకుండా నిరుద్యోగ యువతీ యువకులను నట్టేట ముంచుతూ 200 రూపాయలు ఉద్యోగాల అప్లికేషన్ ఫీజు ఏకంగా వెయ్యి రూపాయలకు పెంచిందని విమర్శలు వస్తున్నాయి. నిరుద్యోగులను ఈ ప్రభుత్వం నమ్మించి నిలువునా మోసం చేస్తుందని ఓట్ల కోసం ఎన్నికల ముందు నిరుద్యోగులను నయవంచనకు చేసిన ఈ ప్రభుత్వానికి కాలం చెల్లిందని వివిధ రాజకీయ పార్టీల నాయకులు విద్యార్థి సంఘాల నాయకులు ప్రజాసంఘాల నాయకులు ఆరోపిస్తున్నారు. ఇదేనా ప్రజా పాలన నిరుద్యోగుల జేబులు చిల్లు పడుతున్నాయని గత ఎన్నికల ముందు ఉద్యోగ నోటిఫికేషన్ లకు ఎలాంటి అప్లికేషన్ ఫీజులు ఉండవని చెప్పిన ప్రభుత్వం చివరకు నిరుద్యోగులను కూడా వదలకుండా వసూలు చేస్తుందని పలువురు విద్యార్థి సంఘాల నాయకులు ఆరోపిస్తున్నారు. ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత 400 % శాతం అంటే వెయ్యి రూపాయలు జాబ్ అప్లికేషన్ ఫీజు పెంచడం దుర్మార్గమని ఈ ప్రభుత్వం నిరుద్యోగుల ద్రోహి అంటూ రాష్ట్రవ్యాప్తంగా విమర్శలు వస్తున్నాయి. జాబ్ క్యాలెండర్ పేరుతో నయవంచనకు గురి చేస్తుందని నిరుద్యోగులకు నెలకు నాలుగు వేల రూపాయల నిరుద్యోగ భృతి ఏమైందని ప్రశ్నలు వస్తున్నాయి. మహిళా విద్యార్థులకు స్కూటీలు మెగా డీఎస్సీ, ఎక్కడ ఉందని ప్రశ్నిస్తున్నారు. నిరుద్యోగ యువతీ యువకులను మోసం చేసి గద్దెకెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం నిండా ముంచుతుందని వెంటనే పెంచిన జాబ్ అప్లికేషన్ ఫీజు తగ్గించాలని డిమాండ్ చేస్తున్నారు. ఒకపక్క రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను ఎందుకు చేయలేదని రైతులను రాజులు చేస్తామని మాయమాటలు చెప్పి ఆదాయం కోసం రైతుల వ్యవసాయ భూముల మార్కెట్ విలువ ఏకంగా 100% పెంచిందని ఎకరా భూమి రెండు లక్షల 85 వేల రూపాయలకు పెంచి స్టాంప్ డ్యూటీ పట్టలేక రైతులు లబోదిబో అంటున్నారు. భూముల ధరలు పెంచిన ప్రభుత్వం రైతులకు ఈ ఖరీఫ్ సీజన్ లో ఎకరాకు లక్ష రూపాయల క్రాప్ లోన్ బ్యాంకుల నుంచి ఎందుకు మంజూరు చేయలేదని రైతుల ప్రశ్నిస్తున్నారు. పెట్టుబడి సహాయం లేక వర్షాకాలం ఖరీఫ్ సీజన్ కు రైతులు వడ్డీ వ్యాపారస్తులను ఆశ్రయిస్తూ అప్పులు చెల్లించలేక ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితికి వస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒకపక్క నిరుద్యోగులు మరొకక్క రైతులు ఈ రాష్ట్రంలో ప్రభుత్వం మాయమాటలకు మోసపూరిత హామీలకు నలిగిపోతున్నారు. నిరుద్యోగులను ఈ ప్రభుత్వం ఏమి చేస్తుందని దానికి సమాధానం చెప్పాలని ఉద్యోగాలను జాబ్ క్యాలెండర్ ఎప్పుడు ప్రకటిస్తుందని స్పష్టమైన హామీ ప్రకటించాలని డిమాండ్ చేస్తున్నారు. ఈనెల జూన్ 2 తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం దినోత్సవ సందర్భంగా ప్రతినెల రెండు మూడు నోటిఫికేషన్లు విడుదల చేస్తామని చెప్పిన ప్రభుత్వం తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రకటన ఏమైందని ప్రశ్నలు వస్తున్నాయి. రాష్ట్రంలో సంక్షేమం అభివృద్ధి సంక్షోభంలో పడిపోయిందని ఈ రాష్ట్రం ఆర్థిక సంక్షోభంలో చిక్కుకున్నదని ప్రజల నెత్తిన రోజురోజుకు ధరలు పెంచడం భారం మోపడం తప్ప మరొకటి లేదని ఇప్పటికే ప్రజలు ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకతతో ఉన్నట్టు తెలుస్తుంది. రాష్ట్ర ఖజానా నింపుకోవడానికి అన్ని ధరలు పెంచుతున్నారని వచ్చే రోజుల్లో మద్యపానం ధరలు కూడా పెంచడానికి ఈ ప్రభుత్వం సిద్ధమైనట్లు తెలుస్తుంది.





## మహిళా ఆర్థిక సాధికారత వైపు...

# కాంగ్రెస్ ప్రభుత్వం అడుగులు!..

### డా. చిక్కుడు వంశీకృష్ణ (ఎమ్మెల్యేఅచ్చంపేట)..

### అచ్చంపేట ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం (ప్రజా భవన్) లో మండల మహిళా సమైక్య సంఘాల మహిళలు, ఏపీఎం , సీసీ మరియు వివోఏ లతో కలిసి ప్రత్యేక సమావేశం

### ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..






మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసి, వారిని కోటీశ్వరులుగా చూడటమే మన కాంగ్రెస్ ప్రభుత్వం యొక్క ప్రధాన లక్ష్యం.మహిళా సంఘాల ద్వారా పావుల వడ్డీకే రుణాలు అందిస్తూ, స్వయం ఉపాధిని ప్రోత్సహిస్తున్నాము. ప్రతి మహిళ ఆర్థికంగా స్వతంత్రంగా ఎదిగేలా, కుటుంబాలకు కొండంత అండగా నిలిచేలా కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోంది. ప్రభుత్వ పథకాలు నేరుగా మీ చెంతకు చేర్చడమే కాకుండా, మీ అభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తున్నాం..

మహిళా శక్తిని నమ్మి, వారికి ఆర్థిక భరోసానిస్తున్న మన కాంగ్రెస్ ప్రభుత్వానికి, మహిళల సర్వతోముఖాభివృద్ధికి పాటుపడుతుంది ,మనమందరం కలిసి బంగారు అచ్చంపేటను నిర్మిద్దాం అని మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ఉపాధి కూలీలకు మజ్జిగ, అరటిపండ్లు పంపిణీ

## కూలీల రోజువారీ వేతనం రూ.500 కి పెంచాలి

## కూలీల కష్టాలు.. సమస్యలపై ఆరా!

## మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు







ములకలపల్లి, జూన్ 13 (ప్రజా ప్రతిభ):

తీవ్రమైన ఎండల్లో అల్లాడుతున్న ఉపాధి హామీ కూలీలకు అండగా నిలిచారు బూర్గంపహాడ్, అశ్వారావుపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, తెలంగాణ రాష్ట్ర తొలి ట్రైకార్ చైర్మన్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు తాటి వెంకటేశ్వర్లు. ములకలపల్లి మండలం పాతూరు మరియు గుర్రాలగుంట గ్రామాల్లో ఉపాధి హామీ పనులు నిర్వహిస్తున్న కూలీలను ఆయన శనివారం స్వయంగా సందర్శించారు. ఎండ తీవ్రత దృష్ట్యా కూలీలకు ఉపశమనం కలిగించేందుకు ఆయన తన సొంత ఖర్చులతో మజ్జిగ ప్యాకెట్లు, అరటిపండ్లు, కూల్‌డ్రింక్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తాటి వెంకటేశ్వర్లు కూలీలతో కాసేపు ముచ్చటించి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఉపాధి పనుల నిర్వహణ ఎలా సాగుతోంది? వేతనాల చెల్లింపులు సకాలంలో జరుగుతున్నాయా? పని దినాలు సరిపోతున్నాయా? వంటి వివరాలను ఆరా తీశారు. అలాగే గ్రామాల్లో ప్రజలు, రైతులు ఎదుర్కొంటున్న ఇతర ఇబ్బందులను కూడా అడిగి తెలుసుకొని, వాటి పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం తాటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. ఎండాకాలంలో కూలీలు పడుతున్న కష్టం చూస్తుంటే బాధ కలుగుతోందన్నారు. పని స్థలాల్లో కూలీల కోసం తక్షణమే మెడికల్ కిట్లు, ఎండ తగలకుండా టెంట్లను ఏర్పాటు చేయాలని అధికారులను కోరారు. "గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఉపాధి హామీ పథకాన్ని ఎంతో సమర్థవంతంగా అమలు చేశాం. కానీ ప్రస్తుతం కూలీలకు సరిపడా పని దినాలు, తగిన వేతనాలు అందడం లేదు. పెరిగిన ధరలకు అనుగుణంగా ఉపాధి హామీ కూలీలకు రోజువారీ కనీస వేతనాన్ని రూ.500 లకు పెంచాలి" అని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సేవా కార్యక్రమంలో సర్పంచ్ భూక్యా ధర్మ, మాజీ సర్పంచ్ బైటి రాజేష్ లతో పాటు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అటవీశాఖ చెక్ పోస్ట్ వద్ద విధులు మరిచిన సిబ్బంది

## -పట్టపగలు డ్యూటీలోనే గాఢ నిద్రలో చెక్ పోస్ట్ ఉద్యోగి.

బూర్గంపహాడ్, జూన్13, ప్రజా ప్రతిభ;

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండలంలోని అటవీ శాఖ సిబ్బంది విధులను గాలికి వదిలి పట్టపగలే నిద్రకు ఉపక్రమించిన సంఘటన బూర్గంపహాడ్ మండల పరిధిలోని మోరంపల్లిబంజర్ అటవీ చెక్‌పోస్టులో శనివారం చోటుచేసుకుంది. మోరంపల్లిబంజర్‌లో అటవీ తనిఖీ కేంద్రంలో పని చేస్తున్న గార్డు పట్టపగలే నిద్ర పోవడంతో ఈ విషయం కాస్తా బహిర్గతమైంది. చెక్‌పోస్టు పర్యవేక్షణ బాధ్యత చూడాల్సిన ఎఫ్‌బీఓ అక్కడ లేకపోవడంతో కింది స్థాయి సిబ్బంది గార్డును ఉంచి వెళ్లడంతో ఆ వ్యక్తి విధుల సమయంలో నిద్రపోతూ ఆ శాఖ పనితీరును చాటి చెప్పాడు. నిత్యం వందలాది వాహనాలు ఈ చెక్‌పోస్టు మీదుగా వెళు



న్నా సిబ్బంది సకాలంలో వాటిని తనిఖీ చేయడం లేదనే వాదనలూ లేకపోలేదు. ఇక్కడ పని చేస్తున్న అటవీ ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ పనితీరు చెక్‌పోస్ట్ తనిఖీలో సరిగా లేదనే వాదనలూ లేకపోలేదు. గార్డు 24 గంటలూ విధులు నిర్వహించాల్సి ఉండగా ఇలా పట్టపగలు నిద్ర పోతున్నాడంటే దానికి ఆటవీశాఖ అధికారుల పర్యవేక్షణ లేమి కొట్టొచ్చినట్లు కనిపిస్తుందని పలువురు మండిపడుతున్నారు. ఇప్పటికైనా అటవీశాఖ ఉన్నతాధికారులు చెక్‌పోస్టు విధుల విషయంలో ఇక్కడి సిబ్బంది పనితీరును ఆరాతీసి చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని ప్రజలు కోరుతున్నారు.


# శంకుస్థాపనలకే పరిమితమైన వంతెనల నిర్మాణాలు

## వర్షాకాలంలో బాహ్య ప్రపంచంతో తెగిపోతున్న గిరిజన పల్లెల బంధం

## శిలాఫలకాలకే పరిమితం..

ములకలపల్లి, జూన్ 13 (ప్రజా ప్రతిభ):

కాంగ్రెస్ ప్రభుత్వం గిరిజన గ్రామాల అభివృద్ధిని పూర్తిగా నిర్లక్ష్యం చేస్తోందని భారతీయ జనతా పార్టీ నాయకులు విమర్శించారు. మండలంలోని సీతారామపురం పంచాయతీ పరిధిలో గల అన్నారం, చింతలపాడు, గుర్రాలకుంట, ధర్మన్ననగర్ గ్రామాలకు వెళ్లే మార్గంలో ఏడాదైనా పనులు ప్రారంభం కాని మూడు హై లెవల్ వంతెనల స్థలాలను శనివారం బీజేపీ మండల అధ్యక్షులు గుగులోత్ శంకర్ ఆధ్వర్యంలో నాయకులు సందర్శించారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా నాయకులు పానిశెట్టి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. ఈ నాలుగు గిరిజన గ్రామాల రాకపోకల ఇబ్బందులను తొలగించడానికి రూ.5 కోట్ల వ్యయంతో మూడు హై లెవల్ వంతెనలు మంజూరయ్యాయని తెలిపారు. గత 40 ఏళ్లుగా ఈ ప్రాంత ప్రజలు వంతెనల కోసం పోరాడుతున్నారని, శంకుస్థాపన జరగడంతో తమ కష్టాలు తీరుతాయని ఆశించిన గిరిజనులకు నిరాశే మిగిలిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి వర్షాకాలంలో ఇక్కడి మూడు కాలువలు ఉధృతంగా ప్రవహించి రాకపోకలు స్తంభించిపోతాయి. ముఖ్యంగా అన్నారం గ్రామం చుట్టూ వరద నీరు చేరి 4-5 రోజుల పాటు బాహ్య ప్రపంచంతో సంబంధాలు తెగిపోతాయి. వరదల వల్ల అత్యవసర సమయాల్లో అంబులెన్స్ రాక, కరెంట్ లేక, పిల్లలు స్కూళ్లకు వెళ్లలేక, కూలీలు పనులకు వెళ్లలేక గిరిజనులు నరకయాతన అనుభవిస్తున్నారు. "రాష్ట్ర ప్రభుత్వం, అధికారులు తక్షణమే స్పందించి వంతెనల నిర్మాణ పనులను ప్రారంభించి, త్వరితగతిన పూర్తి చేయాలి. లేనిపక్షంలో ఈ నాలుగు గ్రామాల ప్రజలను ఏకం చేసి బీజేపీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు, ఉద్యమ కార్యక్రమాలు చేపడతాం." అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు మాదారపు లక్ష్మణ్, భట్టు అశోక్, పర్శిక రమేష్, వర్స కృష్ణ, పర్శిక నర్సింహారావు, వర్స పాపయ్య, కీసర రాజు, పోడియం నర్సింహారావు, కిసరి చిరమప్ప, కుర్సం వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



# గిరిజన నిరుద్యోగ యువతకు ఐటిడిఏ ఉచిత శిక్షణ

## - ఉపాధి అవకాశాలకు బాటలు

## శిక్షణ పూర్తి చేసిన వారికి సర్టిఫికెట్లు -ఉద్యోగ అవకాశాల కల్పన

## జూన్ 20లోగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని ఐటిడిఏ పీవో బి. రాహుల్ పిలుపు

భద్రాచలం, జూన్ 13( ప్రజా ప్రతిభ)



గిరిజన నిరుద్యోగ యువతీ, యువకులకు భద్రాచలం ఐటిడిఏ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వై టి సి శిక్షణా కేంద్రంలో 18 నుండి 33 సంవత్సరాల వయస్సు గల ఎస్టీ యువతీ, యువకులకు మాత్రమే ఉచిత శిక్షణ అందించి ఉపాధి అవకాశాలు కల్పించడం జరుగుతుందని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్ శనివారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు.

ప్రస్తుతం కంప్యూటర్ కోర్సు --1 బ్యాచ్

బ్యూటీషియన్ కోర్సు --2 బ్యాచ్‌లు మాత్రమే సీట్లు మిగిలి ఉన్నాయని ఉచిత భోజనం ం వసతి శిక్షణ అనంతరం సర్టిఫికెట్ ఉపాధి అవకాశాలు కల్పించడం జరుగుతుందని ఆయన అన్నారు.ఆసక్తిగల గిరిజన నిరుద్యోగ యువతీ యువకులు ఈ నెల 20వ తేదీ లోగా తమ లగేజ్‌తో నేరుగా వై టి సి శిక్షణా కేంద్రానికి వచ్చి రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని, రిజిస్ట్రేషన్ పూర్తయిన వెంటనే తరగతులు ప్రారంభమవుతాయని ఆయన అన్నారు.

# ఆర్టీసీ అవుట్ సోర్సింగ్ కండక్టర్ ఉద్యోగాలంటూ తప్పుడు ప్రచారం

## -భద్రాచలం డిపో మేనేజర్ స్పష్టం



భద్రాచలం జూన్ 13 (ప్రజా ప్రతిభ)

భద్రాచలం డిపోలో ఉద్యోగాల భర్తీ పేరుతో సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న ప్రచారంలో ఎలాంటి వాస్తవం లేదని భద్రాచలం డిపో మేనేజర్ పి జంగయ్య స్పష్టం చేశారు.ఆర్టీసీ భద్రాచలం డిపోలో అవుట్ సోర్సింగ్ కండక్టర్ ఉద్యోగాలు ఉన్నాయంటూ కొందరు వ్యక్తులు సామాజిక మాధ్యమాల్లో చేస్తున్న ప్రచారాన్ని నమ్మి నిరుద్యోగులు మోసపోవద్దని అధికారులు నిర్వాహకులు సూచించారు.ఉద్యోగాల నియామకాలు, వేతనాలు, ఖాళీల వివరాల పేరుతో కొంతమంది అసత్య సమాచారాన్ని వైరల్ చేస్తున్నారని తెలిపారు. ఎలాంటి అధికారిక ప్రకటన లేకుండానే జరుగుతున్న ఈ ప్రచారాల వల్ల ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న యువత ఆర్థికంగా, మానసికంగా ఇబ్బందులు పడే అవకాశం ఉందన్నారు. కావున నిరుద్యోగ యువత నిజా నిజాల్ని నిర్ధారించుకొని ముందుకు వెళ్లాలని డిపో మేనేజర్ సూచించడమైనది.

# సరిహద్దు రాష్ట్రం నుంచి అక్రమంగా తరలిస్తున్న ఇసుక లారీని పట్టుకున్న వైరా పోలీసులు...

## పక్క సమాచారంతో ఇసుక లారీ సీజ్ ఎస్కార్ట్ గా ఉన్న థార్ వాహనం సీజ్...

## ఎటువంటి అక్రమ రవాణా ఉన్న సమాచారం ఇవ్వండి - వైరా ఏసిపి సారంగపాణి...






వైరా జూన్ 13( ప్రజా ప్రతిభ )

మండల పరిధిలోని శుక్రవారం ఇసుకను అక్రమంగా తరలిస్తున్న లారీని దానికి ఎస్కార్ట్ గా వస్తున్న థర్ వాహనాన్ని వైరా పోలీసులు సీజ్ చేశారు పక్క సమాచారంతో రంగంలోకి దిగి ప్రతి ఒక్క వాహనాన్ని చెక్ చేస్తూ లారీని సీజ్ చేసి స్టేషన్కు తరలించారు. ఈ వాహనం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి దొనబండ రీచ్ నుంచి లారీలో నింపుకొని వైరా నేషనల్ హైవే మీదుగా ఖమ్మం చేరుకునేందుకు వస్తుండగా పోలీసులు కాపుగాచి పట్టుకున్నారు. ఈ ముఠాలో ఖమ్మం చెందిన చల్లమల్ల వెంకటేశ్వరరావు ఆయన కుమారుడు సుమంత్ కుమార్ లారీ డ్రైవర్ ఉపేందర్లను అదుపులోకి తీసుకొని లారీని సీజ్ చేశారు అతి తక్కువ ధరకు తీసుకొని అక్కడ కొనుక్కొని తెలంగాణ ప్రాంతాన్ని తెచ్చుకుని ఎక్కువ ధరకు అమ్ముకుంటున్నట్లు తెలియజేశారు ఈ యొక్క కార్యక్రమంలో వైరా ఏసిపి సాదుల సారంగపాణి సిఐ వెంకట వరప్రసాద్ వైరా ఎస్సై రామారావు కొనిజర్ల ఎస్సై సూరజ్ కుమార్ వైరా రెండవ ఎస్సై పవన్ కుమార్ కానిస్టేబుల్ సిబ్బంది హోంగార్డులు తదితరులు పాల్గొన్నారు

## అన్నదాన కార్యక్రమంలో

# పాల్గొన్న మాద్రి పృథ్వీరాజ్





పటాన్చెరు,జూన్ 13(ప్రజా ప్రతిభ)

పటాన్చెరు పట్టణ పరిధిలోని శాంతినగర్ హనుమాన్ దేవాలయంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ నాయకులు మాద్రి పృథ్వీరాజ్ పాల్గొన్నారు. ముందుగా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థ ప్రసాదాలు స్వీకరించారు, అనంతరం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని దానాలలో కెల్లా అన్నదానం గొప్పదని ఈ కార్యక్రమంలో పాల్గొనడం చాలా సంతోషాన్ని ఇచ్చిందని మాద్రి పృథ్వీరాజ్ అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బాయికాడి విజయ్,వంగరి అశోక్, ఎల్లారెడ్డి,ప్రవీణ్,సంతోష్,శ్రావణ్ సతీష్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# భవన నిర్మాణ కార్మికుల భారీ ర్యాలీ

## కార్మికులకు ప్రభుత్వ రాయితీలు అందించాలి

## బిల్డర్లు రేట్లు పెంచాలని డిమాండ్



పటాన్చెరు, జూన్ 13(ప్రజా ప్రతిభ ):

అమీన్‌పూర్ మండలం తాపీ మేస్త్రీల యూనియన్ అధ్యక్షుడు కుంచాల నాగేంద్రబాబు ఆధ్వర్యంలో భవన నిర్మాణ కార్మికులతో భారీ ర్యాలీ నిర్వహించి శివాలయం చౌరస్తా వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా కుంచాల నాగేంద్రబాబు మాట్లాడుతూ భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న మేస్త్రీలు, కార్మికులకు వేతనాలు పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నిత్యావసర వస్తువుల ధరలు రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో కార్మికుల జీవనం భారంగా మారిందన్నారు. తినే తిండి నుంచి కాలే కట్టె వరకు అన్ని ఖర్చులు పెరిగినా భవన నిర్మాణ కార్మికుల పరిస్థితి మాత్రం మారడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.భవన నిర్మాణ రంగం ద్వారా ప్రభుత్వానికి పెద్ద ఎత్తున ఆదాయం వస్తున్నప్పటికీ, ఈ రంగంలో పనిచేసే కార్మికుల సంక్షేమంపై ప్రభుత్వం తగిన దృష్టి సారించడం లేదన్నారు. కార్మికులకు హెల్త్ కార్డులు, బీమా పథకాలు, సంక్షేమ సదుపాయాలు కల్పించాలని కోరారు.అమీన్‌పూర్ మండలానికి చెందిన భవన నిర్మాణ కార్మికులు భారీ ఎత్తున హాజరై నిరసనకు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు వైస్ ప్రెసిడెంట్ సుబ్బారావు, జనరల్ సెక్రటరీ సుబ్రమణ్యం, సంగమేష్, మధు, గోపి, అంజి, మురళి, కొండలరావు తదితరులు పాల్గొన్నారు.

# బ్రైట్ కిడ్డీస్ ప్లే స్కూల్ ఘనంగా ప్రారంభోత్సవం

## 2026-2027 సంవత్సరానికి

## అడ్మిషన్స్ ప్రారంభం- భాను ప్రకాష్

మీర్ పేట్, జూన్ 13(ప్రజా ప్రతిభ )




మీర్ పేట్ నందిహిల్స్ రోడ్ నెంబర్ :15 లో నూతనంగా ఏర్పాటు చేసిన బ్రైట్ కిడ్డీస్ ప్లే స్కూల్ ను చైర్మన్ భాను ప్రకాష్ శనివారం ఘనంగా ప్రారంభించి 2026-27 విద్యా సంవత్సరానికి అడ్మిషన్లను మొదలు పెట్టడం జరిగింది . ఈ సందర్భంగా బ్రైట్ కిడ్డీస్ ప్లే స్కూల్ చైర్మన్ భాను ప్రకాష్ మాట్లాడుతూ.. చిన్నారుల సమగ్ర అభివృద్ధిని లక్ష్యంగా చేసుకుని ఆధునిక బోధనా విధానాలతో ఈ విద్యాసంస్థ విద్యార్థులకు నాణ్యమైన ప్రాథమిక విద్యను అందించనుందని తెలిపారు. ప్లే గ్రూప్, ప్రీ-కేజీ, ఎల్‌కేజీ, యూకేజీతో పాటు డే కేర్ సదుపాయాలు కూడా అందుబాటులో ఉన్నాయని తెలిపారు. పిల్లల్లో సృజనాత్మకత, ఆత్మవిశ్వాసం, సామాజిక నైపుణ్యాల పెంపొందించేందుకు ప్రత్యేక కార్యాచరణ ఆధారిత బోధనను అమలు చేస్తున్నట్లు వారు పేర్కొన్నారు. పాఠశాలలో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు, సీసీటీవీ నిఘా, సురక్షిత వాతావరణం, రవాణా సదుపాయం వంటి ఆధునిక సౌకర్యాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతి చిన్నారి భవిష్యత్తుకు బలమైన పునాది వేయడమే తమ లక్ష్యమని నిర్వాహకులు వెల్లడించారు.తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని తమ పిల్లలను బ్రైట్ కిడ్డీస్ ప్లే స్కూల్‌లో చేర్పించాలని భాను ప్రకాష్ కోరారు.ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు, బంధుమిత్రులు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పేద క్రీడాకారుడికి అండగా

# నిలిచిన నృసింహ సేవా వాహిని

### ఆర్థిక ఇబ్బందులు ప్రతిభకు అడ్డంకి కాకూడదనే లక్ష్యంతో క్రికెట్ కిట్ అందజేత యువ క్రీడాకారులను ప్రోత్సహిస్తున్న డా. కృష్ణ చైతన్య స్వామి

భద్రాచలం, జూన్ 13( ప్రజా ప్రతిభ ):



సమాజ సేవతో పాటు క్రీడల అభివృద్ధికి కూడా తనవంతు సహాయ సహకారాలు అందిస్తూ ముందుకు సాగుతున్న భద్రాచలం శ్రీ నృసింహ సేవా వాహిని సంస్థ మరోసారి తన సేవా దృక్పథాన్ని చాటుకుంది. క్రీడలపై ఆసక్తి, ప్రతిభ ఉన్నప్పటికీ ఆర్థిక ఇబ్బందుల కారణంగా సరైన ప్రోత్సాహం పొందలేకపోతున్న ఒక యువ క్రీడాకారుడి పరిస్థితిని గుర్తించిన సంస్థ వ్యవస్థాపకులు డా. కృష్ణ చైతన్య స్వామి అతనికి అవసరమైన క్రికెట్ కిట్‌ను అందజేసి అండగా నిలిచారు.ఈ సందర్భంగా డా. కృష్ణ చైతన్య స్వామి మాట్లాడుతూ, క్రీడాకారుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు సమాజంలోని ప్రతి ఒక్కరూ సహకరించాలని అన్నారు. ఆర్థిక పరిస్థితులు ఎవరి ప్రతిభకు అడ్డంకిగా మారకూడదని, కష్టపడి సాధన చేసే యువ క్రీడాకారులకు నృసింహ సేవా వాహిని సంస్థ ఎల్లప్పుడూ ప్రోత్సాహం అందిస్తుందని తెలిపారు.గతంలో కూడా పలు క్రీడా పోటీలు, యువ క్రీడాకారులకు అవసరమైన సహాయాలు అందిస్తూ సంస్థ క్రీడా రంగానికి విశేష సేవలు అందిస్తున్న విషయం తెలిసిందే. యువత క్రీడల వైపు అడుగులు వేయడం వల్ల శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం పెరుగుతాయని నిర్వాహకులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సునీల్ జల్లారపు, కంచర్ల శ్యాంబాబు తదితరులు పాల్గొని క్రీడాకారుడిని అభినందించారు. క్రీడల అభివృద్ధి కోసం శ్రీ నృసింహ సేవా వాహిని చేస్తున్న సేవలను స్థానికులు ప్రశంసించారు.

## మీనాక్షి నటరాజన్ నామినేషన్

# తిరస్కరణ ప్రజాస్వామ్యానికి విరుద్ధం

### ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తే బీజేపీకి పుట్టగతులు ఉండవు: మందడి ఇజ్రాయిల్

తిరుమలాయపాలెం, జూన్ 13 (ప్రజా ప్రతిభ)

తిరుమలాయపాలెం: రాజ్యసభ ఎన్నికల్లో కాంగ్రెస్ నాయకురాలు మీనాక్షి నటరాజన్ నామినేషన్ తిరస్కరణ ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు, మాజీ సర్పంచ్ మందడి ఇజ్రాయిల్ ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం తిరుమలాయపాలెం మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, రాజ్యసభలో మీనాక్షి నటరాజన్ ప్రవేశాన్ని అడ్డుకునేందుకు బీజేపీ కుట్రపూరిత రాజకీయాలకు పాల్పడుతోందని ఆరోపించారు. ప్రతిపక్ష నాయకుల గొంతు నొక్కేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రజాస్వామ్య వ్యవస్థలను దుర్వినియోగం చేస్తోందని విమర్శించారు. రాజ్యాంగబద్ధమైన హక్కులను కాలరాస్తూ రాజకీయ కక్షసాధింపు చర్యలకు పాల్పడటం ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమని పేర్కొన్నారు. ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడే నాయకులను అడ్డుకోవడం ద్వారా బీజేపీ తన అసహన వైఖరిని బయటపెడుతోందన్నారు. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తే రాబోయే రోజుల్లో బీజేపీకి పుట్టగతులు ఉండవని హెచ్చరించారు. ఇలాంటి చర్యలను కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తోందని, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బోడపట్ల నరసయ్య, బొడ్డు ఉపేందర్, బేతమల్ల వెంకన్న, గండమల్ల ఐసయ్య, గుగులోత్ హరికిషన్, గోకినపల్లి స్టాలిన్, పోలెబోయిన వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



## అధికారం కోసం...

# దిగజారుతున్న ప్రధాని మోడీ

### రాజ్యాంగ వ్యవస్థల్ని నిర్వీర్యం చేస్తున్న బిజెపి

### ఓటు చోరీతో పాటు సీటు చోరికి వెనకాడని భాజపా

### డిసిసి జిల్లా అధ్యక్షులు తూశీకుంట ఆంక్షారెడ్డి

గజ్వేల్ ప్రతినిధి జూన్ 13.(ప్రజా ప్రతిభ):



కేంద్రంలోని బిజెపి సర్కార్ రాజ్యాంగ వ్యవస్థలను నిర్వీర్యం చేయడమే కాకుండా సీటు చోరీకి కూడా దిగజారినట్లు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తూశీకుంట అంక్షారెడ్డి, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూశీకుంట నర్సారెడ్డి విమర్శించారు. శనివారం గజ్వేల్ లో ప్రధాని నరేంద్ర మోడీ దిష్టిబొమ్మను దగ్ధం చేసిన సందర్భంగా వారు మాట్లాడారు. దేశంలో ఇంతకాలం ఓటు చోరీకి పాల్పడిన భాజపా ఇప్పుడు అధికారం కోసం సీటు చోరీకి కూడా వెనకాడడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశంలో కాంగ్రెస్ పార్టీని నిర్వీర్యం చేసే క్రమంలో ఆగ్రనేతలపై అక్రమ కేసులు నమోదు చేయిస్తుండగా, చివరకు గాంధేయవాది మీనాక్షి నటరాజన్ కు రాజ్యసభ సభ్యత్వశీ దక్కకుండా కుట్రలు చేసినట్లు ఎద్దేవా చేశారు. ఎలాంటి కేసులు లేనప్పటికీ బిజెపి నేతల ఫిర్యాదుతో నామినేషన్ పత్రాలను తిరస్కరించడం సిగ్గుచేటని నిలదీశారు. అవినీతి, అక్రమాలకు పాల్పడుతూ దేశాన్ని అప్పులపాలు చేసిన ప్రధాని నరేంద్ర మోడీకి ప్రజలు తగిన బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నట్లు స్పష్టం చేశారు. బిజెపి మినహా ఇతర పార్టీల ఉనికి లేకుండా చేస్తున్న ప్రధాని నరేంద్ర మోడీకి భవిష్యత్తులో అదే గతి తప్పదని హెచ్చరించారు. ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ కుల మతాలు, ప్రాంతాల మధ్య చిచ్చు పెడుతున్న బిజెపి అసలు నైజాన్ని గమనించాలని సూచించారు. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో అభివృద్ధికి అడ్డు తగులుతున్న బిజెపి నేతలను ప్రజలు నిలదీయాలని కోరారు. రాష్ట్రంలో ధాన్యం కొనుగోలు చేయకపోవడం, సాగుకు సరిపడా ఎరువులు సరఫరా చేయకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతుండగా, సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక కృషితో రైతులను ఆదుకుంటున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్లు నరేందర్ రెడ్డి, విజయ మోహన్, వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, పిసిసి కార్యదర్శి నాయిని యాదగిరి, జిల్లా మైనార్టీ సెల్ మాజీ అధ్యక్షులు సమీర్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్ష, కార్యదర్శులు మొనగారి రాజు, రాములు గౌడ్, మాజీ డిసిసి ఉపాధ్యక్షులు గుంటూకు శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షులు సుఖేందర్ రెడ్డి, కనకయ్య, నేతలు రమేష్ గౌడ్, గాడిపల్లి శ్రీనివాస్, డాక్టర్ వహీద్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు అజర్ తదితరులు పాల్గొన్నారు.

# మేడ్చల్ బస్ డిపోలో ఎంప్లాయిస్

# యూనియన్ నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకున్న కమిటీ

### స్టేట్ సెక్రటరీ సికింద్రాబాద్ రీజన్ ఇంచార్జ్ నగేష్ పటేల్ ఆధ్వర్యంలో

మేడ్చల్ ప్రతినిధి, ఎర్ర శ్రీహరి, జూన్ 13 (ప్రజా ప్రతిభ)

మేడ్చల్ డిపో లో ఎంప్లాయిస్ యూనియన్ ఎన్నిక లు నిర్వహించారు ,స్టేట్ సెక్రటరీ సికింద్రాబాద్ రీజియన్ ఇంచార్జ్ నగేష్ పటేల్, బి ఎల్ రావు ఆధ్వర్యంలో కార్మికులు అందరూ కొత్త కమిటీని ఏకగ్రీవంగా తీర్మానం చేసినారు, దానికి స్టేట్ కమిటీ సానుకూలంగా స్పందించి తీర్మానాన్ని ఆమోదించారు, ఆ తర్వాత నూతన కమిటీని ఎన్నుకున్నారు, డిపో ప్రెసిడెంట్: జి, రాజయ్య (డ్రైవర్): వైస్ ప్రెసిడెంట్ కె, ముకుందం: వర్కింగ్ వర్కింగ్ ప్రెసిడెంట్ లు, ఏవి ,రావు, డిఎస్ ,రెడ్డి: డిపో సెక్రటరీ వి, ప్రభాకర్ రెడ్డి:: జైన్ సెక్రటరీ: జి రాజు, ఆర్గనైజ్ సెక్రెటరీ:: బాలచందర్:: ట్రెజరర్ (కోశాధికారి) పి, శ్రీనివాస్: డెలిగేట్స్, యు ఎల్, నారాయణ, బీ బీ ,దుర్గయ్య డి ఎల్లయ్య, కే శ్రీనివాస్, ఎస్ ఎన్ నారాయణ, జి ,సరూప రాణి హైమావతి:: గ్యారేజ్ కమిటీ:: గ్యారేజ్ ప్రెసిడెంట్: పి గోవర్ధన్ రెడ్డి: గ్యారేజ్ సెక్రెటరీ, రఘువీర్ పటేల్, డెలిగేట్, రాజేష్, ఎన్నికయ్యారు, ఏకగ్రీవంగా ఎన్నుకున్న కమిటీ సభ్యులకు ఎంప్లాయిస్ యూనియన్ కుటుంబ సభ్యులకు స్టేట్ సెక్రటరీ, సికింద్రాబాద్ రీజినల్ ఇంచార్జ్ నగేష్ పటేల్, బి ఎల్ రావు వారిని అభినందించి వారికి శుభాకాంక్షలు తెలిపినారు, డిపో సెక్రటరీ వి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ డిపోను అన్ని విధాలుగా డిపో మేనేజర్ కు సహకరిస్తామని అసిస్టెంట్ మేనేజర్ మెకానికల్ కు ఎంప్లాయిస్ యూనియన్ తరపున సహకరిస్తామని తెలిపారు.

# ప్రత్యేక ఆర్డినేన్స్ ద్వారా ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ నుండి మినహాయింపు ఇవ్వాలి

## తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్ ) రాజేంద్రనగర్ మండల అధ్యక్షులు మదగని బాలకృష్ణ ప్రధాన కార్యదర్శి గుంజరి బాలకృష్ణ డిమాండ్

రాజేంద్రనగర్ ప్రతినిధి: జూన్ 13,(ప్రజా ప్రతిభ)



ప్రత్యేక ఆర్డినేన్స్ ద్వారా ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ నుండి మినహాయింపు ఇవ్వాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్ ) రాజేంద్రనగర్ మండల అధ్యక్షులు మదగని బాలకృష్ణ,ప్రధాన కార్యదర్శి గుంజరి బాలకృష్ణ డిమాండ్ చేశారు.ఇన్సర్వీస్ ఉపాధ్యాయులకు ఎన్ సీటీఈ నిబంధనలకు అనుగుణంగా 2025 1,సెప్టెంబర్ లో సుప్రీం కోర్ట్ తీర్పు వెలువడిందని తెలిపారు.దీనితో ఆందోళన చెందిన సర్వీస్ ఉపాధ్యాయులు 65 రివ్యూ పిటిషన్ వేశారు. నిబంధనల ఆధారంగానే సుప్రీం కోర్ట్ ఆ రివ్యూలను కొట్టివేస్తూ 2028 ఆగష్టు 31 లోపు ఇన్ సర్వీస్ టీచర్స్ కు చివరి అవకాశంగా తీర్పు ఇచ్చిందని వారు తెలిపారు.దీని ప్రకారం సర్వీస్ రిమూవ్ చేసే అవకాశం ఉందని పెర్కొన్నారు.తెలంగాణ లో 30000 మంది ఉపాధ్యాయులకు టెట్ పాస్ కావాల్సిన అవసరం ఉంది. ఇటీవల ప్రత్యేకంగా 2సార్లు టెట్ నిర్వహణ చేస్తామనే రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం కాస్త ఊరట మాత్రమే.విద్యా హక్కు చట్టం అమలు ద్వారా టెట్ అంశం ప్రస్తావన జరిగిందని వారు తెలిపారు.01 ఏప్రిల్,2010 పూర్వం న్యాయ బద్దంగా నోటిఫికేషన్ వచ్చి నియామకం అయిన ఉపాధ్యాయులకు ఆనాడు టెట్ అవసరం లేదని స్పష్టంగా పేర్కొనడం జరిగిందని తెలిపారు.తర్వాత డీఎస్సీ నోటిఫికేషన్ లో టెట్ అర్హత ఆధారంగానే నియామకాలు జరుగుతున్నాయి.01,ఏప్రిల్ 2010 ఆర్ఈటీ రూల్స్ అనుగుణంగా ఎస్సీటీఈ టెట్ నిబంధనలు చేర్చింది. ఈ నిబంధనల ఆధారంగానే సుప్రీం కోర్ట్ తీర్పు ఇచ్చిందని పెర్కొన్నారు.ఇది ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు అన్యాయం కల్గిస్తుందని తెలిపారు.గత 30 సంవత్సరాల నుండి ఉపాధ్యాయులు ఎంపిక చేసుకున్న విషయం లో భోదిస్తున్నారు. టెట్ లో మాత్రం అన్ని విషయాలు కలిపి పరీక్షలు పెట్టడం జరుగుతుంది.భాషా ఉపాధ్యాయులకు, ఇతర సబ్జెక్టు ఉపాధ్యాయులు కూడా తమ బోధనకు సంబంధం లేని సబ్జెక్టు చదవి పరీక్షలు రాయాల్సిన పరిస్థితి ఉంది. అలాంటిప్పుడు ప్రత్యేకంగా టెట్ఎన్ని సార్లు పెట్టిన ప్రయోజనం లేదనే భావన ఉపాధ్యాయుల్లో ఉంది.పైగా ఎన్ సీఈఆర్టీ,ఎస్ సీఈఆర్టీ ఆధ్వర్యంలో, దీక్ష నిష్ఠ,లాంటి అనేక ఆన్లైన్ వృత్యంతర శిక్షణ ఇస్తూనే ఉన్నారని పెర్కొన్నారు.తద్వారా సమకాలిన పరిస్థితులకు అనుగుణంగా ఉపాధ్యాయులు నేర్చుకుంటున్నారు.ఇది అసంబద్ధ నిర్ణయంగా తపస్ అనేక మార్లు ప్రభుత్వాలకు నివేదించింది . తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం - (తపస్) ద్వారా కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ఆర్డినేన్స్ తెచ్చి 01ఏప్రిల్ 2010 కన్న ముందు వేసిన నోటిఫికేషన్ ద్వారా నియమాలు అయిన ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ నుండి మినహాయింపు ను కోరుకుంటున్నాము.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా కేంద్రంప్రభుత్వంను ఒప్పించేలా తగు చర్యలు తీసుకోవాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.

# శామీర్‌పేట్ నూతన ఇన్స్పెక్టర్ నరసింహారెడ్డిని సన్మానించిన

## మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఆర్టీఏ మెంబర్.భీమిడి జైపాల్‌రెడ్డి




మేడ్చల్ ప్రతినిధి, ఎర్ర శ్రీహరి, జూన్ 13 (ప్రజా ప్రతిభ):

శామీర్‌పేట్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన నరసింహారెడ్డి ని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఆర్టీఏ నెంబర్ భీమిడి.జైపాల్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా మాజీ జెడ్పీటీసీ పి. బాలేష్,కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు వై.శంకర్ గౌడ్, మాజీ సర్పంచ్ యాదగిరి,మాజీ వార్డ్ సభ్యుడు యస్.ఆనంద్,ఇందిరమ్మ కమిటీ సభ్యుడు ఆర్.శ్రీనివాస్ యాదవ్,మేడ్చల్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కె.రమేష్ తదితరులు కూడా పాల్గొన్నారు.వీరంతా నరసింహారెడ్డి ని శాలువాతో సత్కరించి,మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. శామీర్‌పేట్ ప్రాంత ప్రజలకు మెరుగైన పోలీసు సేవలు అందిస్తూ,ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలనిఆకాంక్షించారునూతన బాధ్యతల్లో విజయవంతంగా ముందుకు సాగాలని కోరుతూ తమ అభినందనలు తెలియజేశారు.

# అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

రాజేంద్రనగర్ ప్రతినిధి: జూన్ 13,(ప్రజా ప్రతిభ)



రాజేంద్రనగర్ నియోజకవర్గ పరిధిలో మౌలిక వసతుల కల్పన, అభివృద్ధి ధ్యేయంగా శాసనసభ్యులు ప్రకాష్ గౌడ్ పలు కాలనీలలో విస్తృతంగా పర్యటించి రూ. 2.43 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు శంకుస్థాపనలు శ్రీకారం చుట్టారు.ఈ సందర్భంగా ఆయన డివిజన్ల వారీగా క్రింది ప్రాంతాలలో పనులను ప్రారంభించారు.డివిజన్ 121 పరిధిలోని తిరుమల గార్డెన్లో రూ. 44.00 లక్షల వ్యయంతో విడిసిసి రోడ్డు పనులు,పద్మశ్రీ హిల్స్ లో రూ. 36.00 లక్షల వ్యయంతో యుజిడి ఉ విడిసిసి రోడ్డు పనులు ప్రారంభించారు.నర్సారెడ్డి కాలనీలో రూ. 49.00 లక్షల వ్యయంతో విడిసిసి రోడ్డు పనులు ప్రారంబించారు.డాక్టర్స్ కాలనీలో రూ. 30.00 లక్షల వ్యయంతో యుజిడి పనులు ప్రారంభించారు.పి ఉ టి కాలనీ బి బ్లాక్లో రూ. 46.00 లక్షల వ్యయంతో విడిసిసి రోడ్డు పనులు ప్రారంభించారు.డివిజన్ 123 పరిధిలోశివగంగ కాలనీలో రూ. 38.00 లక్షల వ్యయంతో విడిసిసి రోడ్డు పనులను ప్రారంబించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ....కాలనీలలో అంతర్గత రోడ్లు (విడిసిసి), భూగర్భ డ్రైనేజీ (యుజిడి) వ్యవస్థలను బలోపేతం చేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తామని హామీ ఇచ్చారు. నిర్దేశిత గడువులోగా, నాణ్యతా ప్రమాణాలతో ఈ పనులను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా తమ ప్రభుత్వం ముందుకు సాగుతోందని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సాగర్ గౌడ్, సురేష్ గౌడ్ , పాపయ్య యాదవ్,సుమన్,నదీమ్, రాజు యాదవ్,హాఫీజ్ ఖాన్, అర్థం కాలేదు రా మరిఆయా కాలనీ ప్రెసిడెంట్లు , అసోసియేషన్ సభ్యులు మరియు కాలనీ వాసులు పాల్గొన్నారు.

# వర్షాకాలంలో జుట్టు ఎక్కువగా రాలిపోతోందా?

## - డా. సాయి సింధు సూచనలు

శంకర్‌పల్లి, జూన్ 13 (ప్రజా ప్రతిభ/సురేష్):



వర్షాకాలంలో గాలిలో అధికంగా ఉండే తేమ కారణంగా తల వెంట్రుకల కుదుళ్లు బలహీనపడతాయని, దీంతో జుట్టు రాలే సమస్య ఎక్కువగా కనిపిస్తుందని ప్రముఖ చర్మ, జుట్టు నిపుణురాలు డా.సాయి సింధు తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, జుట్టు రాలడాన్ని నియంత్రించేందుకు వారానికి రెండు నుంచి మూడు సార్లు తలకు నూనెతో మసాజ్ చేయాలని సూచించారు.అలాగే తేలికపాటి షాంపూలు, కండిషనర్లను ఉపయోగించి తలస్నానం చేయడం మంచిదన్నారు.హీట్ స్టైలింగ్ పరికరాల వినియోగాన్ని తగ్గించాలని, తడి జుట్టును బిగుతుగా కట్టకూడదని, వెడల్పు పళ్లు ఉన్న దువ్వెనను ఉపయోగించాలని సూచించారు.అదనంగా, ఆకుకూరలు, గుడ్లు, పాలు, డ్రై ఫ్రూట్స్ వంటి పోషకాహారం తీసుకోవడం ద్వారా జుట్టు ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవచ్చని తెలిపారు.జుట్టు రాలడం అధికంగా ఉన్నా లేదా ఇతర జుట్టు, చర్మ సమస్యలు ఎదురైనా వెంటనే శంకర్‌పల్లి మున్సిపల్ పరిధి 7వ వార్డు రామంతపురం శివారులో ఉన్న ఝుఅం స్కిన్ అండ్ హెయిర్ ట్రాన్స్‌ప్లాంటేషన్ హాస్పిటల్ నిపుణులను సంప్రదించాలని డా. సాయి సింధు సూచించారు.

# ఈదురుగాలులకు విద్యుత్ స్తంభాలు నేలకొరిగి బైక్ ధ్వంసం శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలో వర్షం బీభత్సం

## .గాలి-వాన ధాటికి చెట్లు, విద్యుత్ స్తంభాలు కూలివేత సింగపూర్ ఆదర్శ్ నగర్‌లో విద్యుత్ సరఫరాకు అంతరాయం

## .శంకర్‌పల్లిలో కుండపోత వర్షం.. ప్రజల్లో ఆందోళన అదృష్టవశాత్తూ తప్పిన ప్రాణనష్టం

శంకర్‌పల్లి, జూన్ 13 (ప్రజా ప్రతిభ/సురేష్):



శంకర్‌పల్లి మండలంలోని పలు గ్రామాలు, మున్సిపల్ పరిధిలోని అనేక ప్రాంతాల్లో శనివారం సాయంత్రం కురిసిన వర్షం ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేసింది. ఈదురుగాలులతో కూడిన వర్షం కారణంగా పలు చోట్ల చెట్లు విరిగి పడగా, విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి.దీంతో కొన్ని ప్రాంతాల్లో సాధారణ జనజీవనం తాత్కాలికంగా అస్తవ్యస్తమైంది.శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలోని సింగపూర్ ఆదర్శ్ నగర్‌లో గాలి వేగానికి విద్యుత్ స్తంభాలు కూలిపోయాయి.మోయిన్ ప్లంబర్ ఇంటి ముందు, సింగాపురం రామచందర్ నివాసం ఎదుట ఉన్న స్తంభాలు నేలకొరిగి స్థానికులను భయాందోళనకు గురిచేశాయి.భారీ గాలుల కారణంగా చెట్లు కూడా ఒరిగిపడి రాకపోకలకు అంతరాయం కలిగించాయి.ఈ ఘటనలో ఒక విద్యుత్ స్తంభం సమీపంలో నిలిపి ఉంచిన ద్విచక్ర వాహనంపై పడటంతో బైక్ పూర్తిగా ధ్వంసమైంది.వాహనం నుజ్జునుజ్జు అయినప్పటికీ, సమీపంలో ఎవరూ లేకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది.సంఘటన జరిగిన వెంటనే స్థానికులు అప్రమత్తమై అధికారులకు సమాచారం అందించారు.సాయంత్రం ప్రారంభమైన వర్షం రాత్రి వరకు కొనసాగడంతో మండలంలోని పలు గ్రామాలు తడిసిముద్దయ్యాయి.విద్యుత్ స్తంభాలు కూలిపోవడంతో కొన్ని ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది.విద్యుత్ శాఖ సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది పరిస్థితిని సమీక్షించి పునరుద్ధరణ చర్యలు చేపట్టారు.అదృష్టవశాత్తూ ఎలాంటి ప్రాణనష్టం జరగకపోవడంతో స్థానికులు ఊపిరిపీల్చుకున్నారు.

# ముగిసిన వేసవి సెలవులు

## - జూన్ 15 నుంచి పాఠశాలల పునఃప్రారంభం

## - పాఠశాలలో అన్ని ఏర్పాట్లు పూర్తి

## - తల్లిదండ్రులు సహకరించాలి: మండల విద్యాధికారిని పొదేం మేనక

ములుగు జిల్లా ప్రతినిధి / జూన్ 13( ప్రజా ప్రతిభ )

తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకు వేసవి సెలవులు జూన్ 14తో ముగియనున్న నేపథ్యంలో, అన్ని విద్యాసంస్థలు సోమవారం జూన్ 15, 2026 నుంచి పునఃప్రారంభం కానున్నట్లు మంగపేట మండల విద్యాధికారిని పొదేం మేనక తెలిపారు. ఈ మేరకు ఆమె మాట్లాడుతూ, కొత్త విద్యా సంవత్సరాన్ని విద్యార్థులు ఉత్సాహంగా ప్రారంభించాలని, తల్లిదండ్రులు తమ పిల్లలను నిర్ణీత సమయానికి పాఠశాలకు పంపించాలని సూచించారు. విద్యార్థులు అవసరమైన పుస్తకాలు, నోట్‌బుక్స్, ఇతర విద్యా సామగ్రితో పాఠశాలకు హాజరుకావాలని కోరారు.

### పాఠశాలలో అవసరమైన ఏర్పాట్లు పూర్తి:

విద్యార్థుల రాకకు అనుగుణంగా మండలంలోని పాఠశాలల్లో అన్ని అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేసినట్లు మండల విద్యాధికారిని తెలిపారు. విద్యార్థుల భద్రత, క్రమశిక్షణ, పరిశుభ్రమైన వాతావరణం, విద్యా ప్రమాణాల మెరుగుదలతో పాటు సమగ్ర అభివృద్ధికి ఉపాధ్యాయ బృందాలు తగిన చర్యలు చేపడుతున్నాయని పేర్కొన్నారు. తల్లిదండ్రుల సహకారం ఎంతో అవసరం విద్యార్థుల విద్యాభివృద్ధిలో తల్లిదండ్రుల పాత్ర కీలకమని పేర్కొంటూ, పిల్లలు పాఠశాలకు క్రమం తప్పకుండా హాజరయ్యేలా చూడాలని, ఉపాధ్యాయులతో సమన్వయం కలిగి విద్యాభివృద్ధికి సహకరించాలని మండల విద్యాధికారిని పొదేం మేనక కోరారు.

### ప్రీ-ప్రైమరీ తరగతుల ప్రారంభం:

మండలంలోని చిన్నారుల విద్యాభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని కొన్ని ప్రభుత్వ పాఠశాలలో నూతనంగా ప్రీ-ప్రైమరీ తరగతులు ప్రారంభం కానున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగారాజపేట ఎంపీపీఎస్,కొత్త బెస్తగూడెం ఎంపీయూపీఎస్,మల్లూరు జడ్పీహెచ్ఎస్,కమలాపురం ఎంపీపీఎస్,పాఠశాలల్లో ప్రీ-ప్రైమరీ తరగతులు ప్రారంభించనున్నట్లు వెల్లడించారు.కొత్త విద్యా సంవత్సరాన్ని ప్రతి విద్యార్థి ఉత్తేజంగా ప్రారంభించి విద్యతో పాటు క్రమశిక్షణ, విలువలు అలవరచుకోవాలని విద్యాశాఖ అధికారులు ఆకాంక్షించారు.




# నిరుడు సర్వేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో తెలంగాణ రక్షణ సేన పార్టీలో భారీ చేరికలు

## .మిస్ ఇండియా 2026 ఫస్ట్ రన్నర్-అప్ సాయి ప్రియ రెడ్డికి ఘన సన్మానం

## .కల్వకుంట్ల కవితను మర్యాదపూర్వకంగా కలిసిన సాయి ప్రియ రెడ్డి

## .రాజేంద్రనగర్ నియోజకవర్గం నుంచి పార్టీలో చేరికలు జోరందుకున్నాయి

## .నిరుడు సర్వేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో తెలంగాణ రక్షణ సేన పార్టీలో చేరికలు

శంకర్ పల్లి జూన్ 13 (ప్రజా ప్రతిభ/సురేష్ ):

తెలంగాణ రక్షణ సేన పార్టీ బలోపేతం దిశగా రాజేంద్రనగర్ నియోజకవర్గంలో చేరికలు ఊపందుకున్నాయి.నిరుడు సర్వేష్ ముదిరాజ్, శ్రీనాథ్ ప్రతికంఠం ఆధ్వర్యంలో పలువురు యువ నాయకులు, సామాజిక కార్యకర్తలు శనివారం తెలంగాణ రక్షణ సేన పార్టీలో చేరారు.ఈ సందర్భంగా పార్టీ కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించబడింది.ఇటీవల నిర్వహించిన మిస్ ఇండియా--2026 పోటీల్లో ఫస్ట్ రన్నర్-అప్‌గా నిలిచి రాష్ట్రానికి గుర్తింపు తీసుకొచ్చిన సాయి ప్రియ రెడ్డి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.ఆమె సాధించిన విజయాన్ని అభినందిస్తూ పార్టీ నాయకులు ఘనంగా సన్మానించారు.యువతకు ఆదర్శంగా నిలిచిన సాయి ప్రియ రెడ్డి సేవలను నాయకులు కొనియాడారు.ఈ సందర్భంగా సాయి ప్రియ రెడ్డి తెలంగాణ రాష్ట్ర సేన పార్టీ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితను మర్యాదపూర్వకంగా కలిశారు.ఆమెతో రాష్ట్ర అభివృద్ధి, యువత పాత్ర, మహిళా సాధికారత వంటి అంశాలపై చర్చించినట్లు నాయకులు తెలిపారు.సాయి ప్రియ రెడ్డికి కవిత శుభాకాంక్షలు తెలియజేసి భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించినట్లు పేర్కొన్నారు.రాజేంద్రనగర్ నియోజకవర్గంలో పార్టీ విస్తరణకు కృషి చేస్తున్న నిరుడు సర్వేష్ ముదిరాజ్ మాట్లాడుతూ, యువత, మహిళలు, సామాజిక సేవా కార్యక్రమాల్లో ముందుండే వ్యక్తులు పార్టీ సిద్ధాంతాలకు ఆకర్షితులై చేరుతున్నారని తెలిపారు.ప్రజా సమస్యల పరిష్కారం, స్థానిక అభివృద్ధి, సామాజిక న్యాయం లక్ష్యంగా పార్టీ ముందుకు సాగుతుందని ఆయన పేర్కొన్నారు.శనివారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో పార్టీలో చేరిన వారందరికీ నాయకులు కండువాలు కప్పి ఆహ్వానం పలికారు.రానున్న రోజుల్లో సంగారెడ్డి, రంగారెడ్డి జిల్లాల్లో మరిన్ని చేరికలు జరిగే అవకాశాలు ఉన్నాయని పార్టీ వర్గాలు వెల్లడించాయి.నిరుడు సర్వేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో రాజేంద్రనగర్ నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి చేపడుతున్న కార్యక్రమాలు కార్యకర్తల్లో కొత్త ఉత్సాహాన్ని నింపుతున్నాయని నాయకులు అభిప్రాయపడ్డారు.



- పవర్‌ఫుల్ పాత్రల కోసం కీర్తి సురేష్ వెయిటింగ్
- మరోసారి అలాంటి అవకాశం వస్తుందా..?



## మరో 'మహానటి' కోసం ఎదురుచూపులు..!?

**టాకీస్:** బాలనటిగా సినీ ప్రయాణం ప్రారంభించి, హీరోయిన్‌గా తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నటి కీర్తి సురేష్ కెరీర్‌లో 'మహానటి' సినిమా ఓ మైలురాయిగా నిలిచింది. మహానటి సావిత్రి జీవిత కథ ఆధారంగా రూపొందిన ఆ చిత్రంలో కీర్తి చూపించిన అద్భుత నటన ఆమెను జాతీయ అవార్డు విజేతగా నిలబెట్టడమే కాకుండా పాన్ ఇండియా స్థాయిలో గుర్తింపు తెచ్చిపెట్టింది.

అయితే 2018లో వచ్చిన 'మహానటి' తర్వాత అదే స్థాయి ప్రభావం చూపే పాత్రలు కీర్తి సురేష్‌కు దక్కలేదనే అభిప్రాయం సినీ వర్గాల్లో వ్యక్తమవుతోంది. ఆ సినిమా విజయోత్సాహంలో ఆమె 'పెంగ్విన్', 'మిస్ ఇండియా' వంటి లేడీ ఓరియెంటెడ్ చిత్రాలు చేసినప్పటికీ అవి ఆశించిన స్థాయిలో విజయాన్ని అందుకోలేకపోయాయి.

### 'మహానటి'లాంటి పాత్ర కోసం ఎదురు చూస్తున్నా..

ఇటీవల ఓ ఇంటర్వ్యూలో మాట్లాడిన కీర్తి సురేష్, 'మహానటి' తన జీవితాన్నే మార్చేసిన సినిమా అని పేర్కొంది. ఆ చిత్రం ద్వారా అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు లభించిందని, మళ్లీ అలాంటి బలమైన పాత్రలో నటించాలని ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నానని తెలిపింది. అయితే ఇప్పటివరకు అలాంటి కథ లేదా పాత్రతో ఎవరూ తనను సంప్రదించలేదని వెల్లడించింది.

### సోషల్ మీడియాలో భిన్నాభిప్రాయాలు..

కీర్తి వ్యాఖ్యలపై సోషల్ మీడియాలో విభిన్న స్పందనలు వ్యక్తమవుతున్నాయి. కొందరు అభిమానులు ఆమెకు మరోసారి అలాంటి గొప్ప పాత్ర రావాలని కోరుకుంటుండగా, మరికొందరు మాత్రం 'మహానటి'లాంటి అవకాశం జీవితంలో ఒక్కసారే వస్తుందని అభిప్రాయపడుతున్నారు. సావిత్రి వంటి దిగ్గజ వ్యక్తిత్వాన్ని తెరపై ఆవిష్కరించే అవకాశం అరుదుగా లభిస్తుందని వ్యాఖ్యానిస్తున్నారు.


### కమర్షియల్ సినిమాల మధ్య కొత్త సవాళ్లు

పెళ్లి తర్వాత కూడా వరుస సినిమాలతో బిజీగా ఉన్న కీర్తి సురేష్ ప్రస్తుతం తెలుగు, తమిళ భాషల్లో పలు ప్రాజెక్టులతో ముందుకు సాగుతోంది. అయితే గతంతో పోలిస్తే పాత్రల ఎంపికలో మార్పు కనిపిస్తోందన్న చర్చ కూడా సాగుతోంది. ఇదే సమయంలో బలమైన మహిళా ప్రధాన కథల్లో ఆమెను చూడాలని అభిమానులు కోరుకుంటున్నారు.

### 'రౌడీ జనార్ధన'పై ఆశలు

ప్రస్తుతం విజయ్ దేవరకొండ సరసన 'రౌడీ జనార్ధన' చిత్రంలో నటిస్తున్న కీర్తి సురేష్, మరోసారి తన నటనతో ప్రేక్షకులను ఆకట్టుకునేందుకు సిద్ధమవుతోంది. సరైన కథ, బలమైన పాత్ర లభిస్తే కీర్తి సురేష్‌తో వంద కోట్ల క్లబ్‌లో చేరే లేడీ ఓరియెంటెడ్ సినిమా రావడం ఖాయమనే అభిప్రాయం సినీ విశ్లేషకుల్లో వ్యక్తమవుతోంది.

మరి 'మహానటి' తర్వాత మరో మహత్తర పాత్ర కీర్తి సురేష్ తలుపు తట్టే రోజు ఎప్పుడో చూడాలి..!



## థై స్లిట్ దుస్తుల్లో 'దిశా పటానీ' ధగధగలు

- 'వెల్‌కమ్ టు ది జంగిల్' ట్రైలర్ లాంచ్‌లో స్పెషల్ అట్రాక్షన్‌గా బాలీవుడ్ బ్యూటీ

**టాకీస్:** బాలీవుడ్ హాట్ బ్యూటీ, 'కల్కి' ఫేమ్ దిశా పటానీ మరోసారి తన గ్లామర్‌తో సోషల్ మీడియాను షేక్ చేసింది. ఎక్కడ కనిపించినా తన స్టన్నింగ్ లుక్స్‌తో అందరి చూపులను తనవైపు తిప్పుకునే ఈ అందాల భామ, తాజాగా 'వెల్‌కమ్ టు ది జంగిల్' (వెల్‌కమ్-3) ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో మెరిసిపోయింది. లైమ్ గ్రీన్ కలర్ థై-హై స్లిట్ డ్రెస్‌లో దిశా ఇచ్చిన పోజులు ప్రస్తుతం నెట్టింట వైరల్‌గా మారాయి.

### థై స్లిట్ డ్రెస్‌లో గ్లామర్ ట్రీట్..

అంతర్జాతీయ ఫ్యాషన్ బ్రాండ్‌కు చెందిన స్టైలిష్ అవుట్‌ఫిట్‌లో దిశా పటానీ హాట్ హాట్‌గా దర్శనమిచ్చింది. బాడీ హగ్గింగ్ ఫిట్, నడుము భాగంలో కట్‌అవుట్స్, థై వరకు ఉన్న స్లిట్ డిజైన్ ఆమె లుక్‌ను మరింత ఆకర్షణీయంగా మార్చాయి. మెరిసే ఫ్యాబ్రిక్, సొగసైన డిజైన్‌తో ఈ డ్రెస్ ఈవెంట్‌లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

### సింపుల్ స్టైలింగ్.. సూపర్ గ్లామర్

దుస్తులే హైలైట్ అయ్యేలా దిశా తన స్టైలింగ్‌ను చాలా సింపుల్‌గా ఉంచింది. తక్కువ యాక్సెసరీస్, నేచురల్ మేకప్, లూజ్ హెయిర్ స్టైల్‌తో క్లాసీ లుక్‌లో మెప్పించింది. భారీ నగలకు దూరంగా ఉంటూ కేవలం కొన్ని బ్రేస్‌లెట్స్‌తోనే తన అందాన్ని మరింత ఎలివేట్ చేసింది.

**నెటిజన్ల ఫిదా:** ఈ ఈవెంట్‌కు సంబంధించిన ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతుండగా, అభిమానులు "గ్లామర్ క్వీన్", "స్టన్నింగ్ బ్యూటీ", "ఫ్యాషన్ ఐకాన్" అంటూ కామెంట్ల వర్షం కురిపిస్తున్నారు. బ్రైట్ కలర్స్‌లోనూ ఎంత అందంగా కనిపించవచ్చో దిశా మరోసారి నిరూపించిందంటూ ఫ్యాషన్ ప్రియులు ప్రశంసిస్తున్నారు.

**ట్రైలర్‌లోనూ దిశాదే హవా :** అక్షయ్ కుమార్, సునీల్ శెట్టి, జాకీ ష్రాఫ్, లారా దత్తా తదితర స్టార్ నటీనటులతో తెరకెక్కుతున్న 'వెల్‌కమ్ టు ది జంగిల్' చిత్ర ట్రైలర్‌కు ఇప్పటికే మంచి స్పందన లభిస్తోంది. ఈ భారీ తారాగణం మధ్య దిశా పటానీ తన గ్లామర్, స్క్రీన్ ప్రెజెన్స్‌తో ప్రత్యేక గుర్తింపు సంపాదించింది. ట్రైలర్‌లోనే ఆకట్టుకున్న ఈ భామ, సినిమాలో ఇంకెంత సందడి చేయనుందో చూడాలి.

## 'ఇకాయ్' నా కెరీర్‌లోనే అతిపెద్ద సవాల్


- కంఫర్ట్ జోన్ దాటి నటించాల్సి వచ్చింది: సయీ మంజ్రేకర్
- రాఘవ్ జుయల్‌తో జోడీ కట్టిన 'మేజర్' బ్యూటీ

**టాకీస్:** 'మేజర్', 'స్కంద' చిత్రాలతో తెలుగు ప్రేక్షకులకు దగ్గరైన బాలీవుడ్ నటి సయీ మంజ్రేకర్ తన తాజా చిత్రం 'ఇకాయ్'పై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. రొమాంటిక్ హారర్ నేపథ్యంలో తెరకెక్కుతున్న ఈ చిత్రం తన సినీ కెరీర్‌లోనే అత్యంత సవాలుతో కూడుకున్న ప్రాజెక్ట్ అని ఆమె పేర్కొన్నారు.

ఇటీవల మీడియాతో మాట్లాడిన సయీ, ఈ సినిమాలో కొన్ని సన్నివేశాల కోసం తన కంఫర్ట్ జోన్‌ను దాటి నటించాల్సి వచ్చిందని వెల్లడించారు. భావోద్వేగాలను సహజంగా పలికించే క్రమంలో మానసికంగా ఎన్నో సవాళ్లు ఎదుర్కొన్నానని, అయితే ఒక నటిగా తనను తాను మరింత మెరుగుపరుచుకునేందుకు ఈ అనుభవం ఎంతో ఉపయోగపడిందని తెలిపారు. "ఇప్పటివరకు నేను చేసిన పాత్రలన్నింటికంటే 'ఇకాయ్' పూర్తిగా భిన్నమైన చిత్రం. ఇందులో ప్రేక్షకులు నా నటనలో కొత్త కోణాన్ని చూస్తారు" అని సయీ చెప్పారు. ప్రతిభావంతుడైన దర్శకుడు రాజ్ సింగ్ చౌదరి తెరకెక్కిస్తున్న ఈ చిత్రంలో రాఘవ్ జుయల్ హీరోగా నటిస్తున్నారు. ఇటీవల ముంబైలోని కొలాబా ప్రాంతంలో కీలక షెడ్యూల్‌ను విజయవంతంగా పూర్తి చేసిన చిత్రబృందం ప్రస్తుతం తదుపరి షెడ్యూల్‌కు సిద్ధమవుతోంది. సాధారణ కమర్షియల్ కథలకు భిన్నంగా రొమాన్స్, హారర్, భావోద్వేగాల సమ్మేళనంగా రూపొందుతున్న ఈ చిత్రం ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని అందించనుందని చిత్ర యూనిట్ విశ్వాసం వ్యక్తం చేస్తోంది.

ప్రస్తుతం నిర్మాణ దశలో ఉన్న 'ఇకాయ్' చిత్రాన్ని 2027 తొలి అర్ధభాగంలో విడుదల చేయాలని నిర్మాతలు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. ఈ సినిమాతో సయీ మంజ్రేకర్ నటిగా మరో మెట్టు ఎక్కడం ఖాయమనే అభిప్రా యాలు సినీ వర్గాల్లో వ్యక్తమవుతున్నాయి.






## మ్యాగీలో పురుగులా..?

### సోషల్ మీడియా ప్రచారాన్ని ఖండించిన నెస్లే ఇండియా

**న్యూఢిల్లీ:** మ్యాగీ నూడుల్స్‌లో పురుగులు ఉన్నాయంటూ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న వార్తలను నెస్లే ఇండియా తీవ్రంగా ఖండించింది. అవన్నీ పూర్తిగా నిరాధార ఆరోపణలేనని, తమ ఉత్పత్తులు అన్ని నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగానే తయారవుతున్నాయని కంపెనీ స్పష్టం చేసింది.



సోషల్ మీడియాలో ఓ వినియోగదారు చేసిన ఫిర్యాదును భారత ఆహార భద్రత మరియు ప్రమాణాల సంస్థ (ఎఫ్ఎస్ఎస్ఏఐ) తమ దృష్టికి తీసుకొచ్చిందని నెస్లే ఇండియా తెలిపింది. అయితే, ఇప్పటివరకు ఆ ఫిర్యాదుదారు నుంచి ఎలాంటి నమూనాలు అందలేదని, అతడిని సంప్రదించేందుకు చేసిన ప్రయత్నాలు కూడా ఫలించలేదని పేర్కొంది.

ఈ నేపథ్యంలో మ్యాగీ నూడుల్స్ నమూనాలను నేషనల్ అక్రిడిటేషన్ బోర్డ్ ఫర్ టెస్టింగ్ అండ్ కాలిబ్రేషన్ ల్యాబొరేటరీస్ (ఎన్ఏబీఎల్) గుర్తింపు పొందిన ప్రయోగశాలల్లో పరీక్షించగా, ఉత్పత్తుల్లో ఎలాంటి పురుగులు లేవని నిర్ధారణ అయిందని కంపెనీ వెల్లడించింది. అలాగే, మ్యాగీ ఉత్పత్తులు ఎఫ్ఎస్ఎస్ఏఐ నిబంధనలకు పూర్తిగా అనుగుణంగా ఉన్నట్లు పరీక్షల్లో తేలిందని తెలిపింది.

వినియోగదారుల ఆరోగ్యం, భద్రత విషయంలో ఎలాంటి రాజీ ఉండదని, అత్యున్నత నాణ్యతా ప్రమాణాలను పాటిస్తూ ఉత్పత్తులను తయారు చేస్తున్నామని నెస్లే ఇండియా స్పష్టం చేసింది. సోషల్ మీడియాలో వస్తున్న తప్పుడు ప్రచారాలను నమ్మవద్దని వినియోగదారులకు సూచించింది.

# గిల్ కెప్టెన్ ఇన్నింగ్స్..

# రాహుల్ ఫినిషింగ్ టచ్

- ఆఫ్ఘనిస్థాన్‌పై టీమిండియా ఘన విజయం.. సిరీస్‌లో 1-0 ఆధిక్యం

**లక్నో (ప్రజా ప్రతిభ):** కెప్టెన్ శుభ్‌మన్ గిల్ అద్భుత అర్ధశతకం, కేఎల్ రాహుల్ మెరుపు ఇన్నింగ్స్‌తో ఆఫ్ఘనిస్థాన్‌పై భారత్ 7 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. వర్షం కారణంగా 25 ఓవర్లకు కుదించిన తొలి వన్డేలో 195 పరుగుల లక్ష్యాన్ని టీమిండియా కేవలం 22.5 ఓవర్లలోనే ఛేదించి మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో 1-0 ఆధిక్యంలోకి దూసుకెళ్లింది.

### అజేయంగా నిలిచిన గిల్

195 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన భారత్‌కు





రోహిత్ శర్మ (16) శుభారంభం అందించినా రనౌట్‌గా వెనుదిరిగాడు. ఇషాన్ కిషన్ (34) దూకుడుగా ఆడుతూ స్కోరును వేగంగా ముందుకు నడిపించాడు. అనంతరం కెప్టెన్ శుభ్‌మన్ గిల్ బాధ్యతాయుతంగా ఇన్నింగ్స్‌ను నిర్మించాడు. 66 బంతుల్లో 11 ఫోర్లు, 2 సిక్సర్లతో 84 పరుగులు చేసి అజేయంగా నిలిచి జట్టును విజయతీరాలకు చేర్చాడు.

### రాహుల్ మెరుపులు..

చివరి దశలో కేఎల్ రాహుల్ తనదైన శైలిలో చెలరేగాడు. కేవలం 19 బంతుల్లో 39 పరుగులు చేసి మ్యాచ్‌ను ఏకపక్షంగా మార్చేశాడు. అతని ఇన్నింగ్స్‌లో 4 ఫోర్లు, 3 భారీ సిక్సర్లు ఉండటం విశేషం. మరో 13 బంతులు మిగిలి ఉండగానే భారత్ విజయాన్ని ఖాయం చేసింది.

### గుర్బాజ్ విధ్వంసకర శతకం

అంతకుముందు టాస్ గెలిచిన భారత్ బౌలింగ్ ఎంచుకుంది. ఆఫ్ఘనిస్థాన్ తరఫున ఓపెనర్ రహ్మానుల్లా గుర్బాజ్ ఒంటరి పోరాటం చేశాడు. భారత బౌలర్లపై ఎదురుదాడికి దిగిన గుర్బాజ్ కేవలం 51 బంతుల్లోనే శతకం బాది సంచలనం సృష్టించాడు. 8 ఫోర్లు, 8 సిక్సర్లతో 102 పరుగులు చేసి అఫ్గాన్ ఇన్నింగ్స్‌కు వెన్నెముకగా నిలిచాడు.

### యువ బౌలర్ల ధాటికి కుప్పకూలిన అఫ్గాన్

గుర్బాజ్‌కు మినహా మిగతా బ్యాటర్లు విఫలమవడంతో ఆఫ్ఘనిస్థాన్ 24.5 ఓవర్లలో 194 పరుగులకే ఆలౌట్ అయింది.

భారత బౌలర్లలో గుర్నూర్ బ్రార్, హర్ష్ దూబే చెరో మూడు వికెట్లతో చెలరేగారు. అర్ష్‌దీప్ సింగ్, నితీశ్ కుమార్ రెడ్డి చెరో రెండు వికెట్లు తీసి ప్రత్యర్థి బ్యాటింగ్‌ను కట్టడి చేశారు. ముఖ్యంగా గుర్బాజ్ వికెట్ తీసిన నితీశ్ రెడ్డి మ్యాచ్‌కు కీలక మలుపు తిప్పాడు.

### జూన్ 17న రెండో వన్డే

ఈ విజయంతో మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌లో భారత్ 1-0 ఆధిక్యంలో నిలిచింది. ఇరు జట్ల మధ్య రెండో వన్డే జూన్ 17న లక్నో వేదికగా జరగనుంది. టీమిండియా అదే జోరు కొనసాగించాలని భావిస్తుండగా, సిరీస్‌ను సమం చేయాలని ఆఫ్ఘనిస్థాన్ పట్టుదలగా ఉంది.



Printed published and own by him Dr. kongarapu Ganapathi, D.No 1/164 Balanki street, paalakonda-532440.
Officeaddress D-NO: 8-33-13, Near Kalabarathi opp com office, pithapuram colony, Maddilapalem visakhapatnam-530003. RNI:APTEL 2013/54721.
Editor in Chief: Danuri Srinivas - 9441500341